సూర్య
జాతీయ తెలుగు దినపత్రిక
తెలుగు
CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI, | ఎడిటర్ : యన్.మహేశ్వరరెడ్డి | మంగళవారం 25 ఫిబ్రవరి, 2025 | సంపుటి : 04 / సంచిక : 24/ పేజీలు : 8 / వెల : రూ.5/-



ఆఖరి పోరాటం..

# క్షమించండి.. అందుకే...
# లేటుగా వచ్చా..

## భారత్ మాటలకే పరిమితం కావడం లేదని, చేతల్లోను చూపిస్తోంది

- భారత్ ఆర్థికరంగంలో వేగవంతంగా అభివృద్ధి చెందుతున్న దేశంగా
- కొనసాగుతోందని ప్రపంచ బ్యాంకు చెప్పిందని గుర్తు చేసిన మోదీ
- తాను ఆలస్యంగా రావడానికి గల కారణాన్ని చెప్పారు ప్రధాని మోదీ
- "10, 12 తరగతి విద్యార్థులకు పరీక్షలు జరుగుతున్నాయి..
- ఈ పరీక్ష ప్రారంభమయ్యే సమయం..
- నేను రాజ్‌భవన్ నుంచి బయల్దేరే సమయం ఒకటే...
- అప్పుడు నేను వస్తే భద్రతా కారణాల దృష్ట్యా ట్రాఫిక్ జామ్ కావొచ్చు...
- ఇక్కడ మీకు అసౌకర్యం కలిగించినందుకు క్షమాపణలు కోరుతున్నాను
- భారత ఆర్థిక వ్యవస్థపై ప్రపంచం ఆశాభావంతో ఉందని మోదీ అన్నారు
- జనాభాపరంగా మధ్యప్రదేశ్ ఐదో అతిపెద్ద రాష్ట్రం
- వ్యవసాయం, ఖనిజాల పరంగా ముందువరుసలో ఉంది
- రెండు దశాబ్దాలుగా ఈ రాష్ట్రంలో ఎన్నో మార్పులు సంభవించాయి
- ఇక్కడ భాజపా నేతృత్వంలోని ప్రభుత్వం సుపరిపాలనపై దృష్టిసారించింది.
- 20 సంవత్సరాలకు ముందు ఇక్కడికి రావాలంటే పెట్టుబడిదారులు ఆలోచించేవారు
- సౌరశక్తిలో భారత్ సూపర్ పవర్‌గా మారిందని ఐక్యరాజ్యసమితికి చెందిన
- ఓ విభాగం కీర్తించింది : ప్రధాని మోదీ

2లో



గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్‌లో మాట్లాడిన ప్రధాని మోదీ.. అక్కడున్నవారందరికీ క్షమాపణ లు చెప్పారు. దానికి కారణం ఏంటంటే..?

భారత్ మాటలకే పరిమితం కావడం లేదని, చేతల్లోను చూపిస్తోందని ప్రధాని మోదీ అన్నారు. భారత్ ఆర్థికరంగంలో వేగవంతంగా అభివృద్ధి చెందుతున్న దేశంగా కొనసాగుతోందని ప్రపంచ బ్యాంకు చెప్పిందని గుర్తుచేశారు. మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్‌లో జరుగుతోన్న గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్‌లో సోమవారం మాట్లాడిన ఆయన.. సదస్సులో పాల్గొన్న వారికి క్షమాపణలు తెలియజేశారు. తాను ఆలస్యంగా రావడానికి గల కారణాన్ని చెప్పారు. "10, 12 తరగతి విద్యార్థులకు పరీక్షలు జరుగుతున్నాయి. ఈ పరీక్ష ప్రారంభమయ్యే సమయం.. నేను రాజ్‌భవన్ నుంచి బయల్దేరే సమయం ఒకటే. అప్పుడు నేను వస్తే భద్రతా కారణాల దృష్ట్యా ట్రాఫిక్ జామ్ కావొచ్చు. దాంతో విద్యార్థులు ఇబ్బందిపడే అవకాశం ఉంది. అందుకే వారంతా పరీక్షా కేంద్రాలకు వెళ్లిన తర్వాత రాజ్‌భవన్ నుంచి బయల్దేరాలనుకున్నాను. దాంతో 15-20 నిమిషాలు



## 11 మందితో వెళ్లింది..
# 11 నిమిషాలు ఉండేందుకా?

### జగన్‌పై షర్మిల ఫైర్

- జనాలు ఛీకొడుతున్నా వైకాపా అధ్యక్షుడు
- జగన్ తీరు మారడం లేదు
- నేడు అసెంబ్లీకి వచ్చింది 11 మంది ఎమ్మెల్యేలతో
- కలిసి 11 నిమిషాలు ఉండేందుకా?
- 'ప్రజా సమస్యల కన్నా మీకు ప్రతిపక్ష హోదానే ముఖ్యమా?
- సభ్యత్వాలు రద్దవుతాయనే భయంతో
- అటెండెన్స్ కోసం వచ్చారా?
- కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించడానికి మీకు
- ప్రతిపక్ష హోదానే కావాలా?
- ప్రజల శ్రేయస్సు కంటే.. మీకు పదవులే
- ముఖ్యమని అసెంబ్లీ సాక్షిగా నిరూపించుకున్నారు
- సభకు వెళ్లే దమ్ము లేకపోతే తక్షణం పదవులకు
- రాజీనామాలు చేయాలని మరోసారి డిమాండ్ చేస్తున్నాం
- సూపర్ సిక్స్ హామీల అమలుపై
- స్పష్టమైన ప్రకటన లేదని ఆక్షేపించారు
- హామీల అమలు కోసం ఎదురుచూస్తున్న ప్రజలకు గవర్నర్
- ప్రసంగం నిరాశను మిగిల్చింది

..2వ పేజీలో



# జగన్ సంతకం పెట్టారు.. కానీ

- ఆ హాజరు సాంకేతికంగా పరిగణనలోకి రాదు
- సోమవారం జరిగింది గవర్నర్ ప్రసంగం మాత్రమే
- కాబట్టి సిటింగ్‌గా రికార్డుల్లోకి తీసుకోరంటున్న అసెంబ్లీ వర్గాలు

2లో

శాసనసభ్యుడిగా గతేడాది ప్రమాణ స్వీకారం చేశాక రెండోసారి సోమవారం జగన్ అసెంబ్లీకి వచ్చారు. వైకాపా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను వెంటబెట్టుకుని అసెంబ్లీ ఆవరణలోకి ప్రవేశించారు.

**అమరావతి:** శాసనసభ్యుడిగా గతేడాది ప్రమాణ స్వీకారం చేశాక రెండోసారి సోమవారం జగన్ అసెంబ్లీకి వచ్చారు. వైకాపా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను వెంటబెట్టుకుని అసెంబ్లీ ఆవరణలోకి ప్రవేశించారు. పోర్టికో నుంచి ప్రవేశించగానే ఎదురుగా ఎమ్మెల్యేలు సంతకాలు పెట్టేందుకు ఏర్పాటు చేసిన రిజిస్టర్‌లో ఆయన సంతకం చేశారు. తర్వాత సభలోకి వెళ్లి, కాసేపటికే బాయ్‌కాట్ చేసి ఇంటికి వెళ్లిపోయారు. '60 రోజులపాటు వరుసగా సభకు హాజరవకపోతే ఆటోమెటిక్‌గా అనర్హత వేటు పడుతుంది' అని సభాపతి, ఉప సభాపతి ఇప్పటికే అధికారికంగా ప్రకటించారు. ఈ నేపథ్యంలో జగన్ హాజరు కోసమే సోమవారం సభకు వచ్చారని అసెంబ్లీ ఆవరణలో విస్తృతచర్చ జరిగింది. జగన్ సభకు వచ్చి సంతకమైతే పెట్టి వెళ్లిపోయారు కానీ, దాన్ని హాజరుగా పరిగణించే అవకాశం లేదని అసెంబ్లీ వర్గాలు స్పష్టం చేస్తున్నాయి. సభలో స్పీకర్ అధ్యక్షతన జరిగే

## ఫిక్స్ అయిపోండి.. వైకాపాకు ఈ ఐదేళ్లూ...
# ప్రతిపక్ష హోదా రాదు

### ప్రతిపక్ష హోదా అడిగితే ఇచ్చేది కాదు.. ప్రజలు ఇస్తేనే వస్తుంది...

- అత్యధిక మెజార్టీలో రెండో స్థానంలో ఉన్న పార్టీకి ప్రతిపక్ష హోదా ఇస్తారు
- ఈ విషయంలో వైకాపా సభ్యులు హుందాగా ప్రవర్తించాలి
- అతిపెద్ద పార్టీ జనసేన..మాకంటే ఒక్క సీటు ఎక్కువ వచ్చినా వాళ్లకి ఆ హోదా దక్కేది
- ప్రతిపక్ష హోదా ఇవ్వకపోతే సభను అడ్డుకుంటామని చెప్పడం సరికాదు
- ప్రజలు ఇచ్చిన 11 సీట్లను గౌరవించి అసెంబ్లీకి రండి..
- సమస్యలు, ప్రభుత్వ లోటుపాట్లు తెలియజేయండి...
- సంఖ్యకు అనుగుణంగా స్పీకర్ సమయం కేటాయిస్తారు..
- సభకు రాగానే ఆందోళన చేయడం ఆ పార్టీ దిగజారుడుతనానికి నిదర్శనం
- ఫిక్స్ అయిపోండి.. 11 సీట్లతో ఈ ఐదేళ్లూ వైకాపాకు ప్రతిపక్ష హోదా రాదు
- వాళ్లని అవమాన పరచాలనో.. తగ్గించాలనో కాదు.
- ఆ హోదా ఇవ్వడానికి నిబంధనలు ఉన్నాయి
- ఓట్ల శాతాన్ని దృష్టిలో పెట్టుకుంటే వారు జర్మనీ వెళ్లిపోవాలి : పవన్ కల్యాణ్

2లో



**అమరావతి:** ప్రతిపక్ష హోదా అడిగితే ఇచ్చేది కాదని.. ప్రజలు ఇస్తేనే వస్తుందని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. అత్యధిక మెజార్టీలో రెండో స్థానంలో ఉన్న పార్టీకి ప్రతిపక్ష హోదా ఇస్తారన్నారు. ఈ విషయంలో వైకాపా సభ్యులు హుందాగా ప్రవర్తించాలని హితవు పలికారు. అసెంబ్లీ సమావేశాల సందర్భంగా మీడియా పాయింట్ వద్ద పవన్ మాట్లాడారు. "వైకాపా సభ్యులు ప్రతిపక్ష హోదా కోరుతున్నారు. సభలో రెండో అతిపెద్ద పార్టీ జనసేన. మాకంటే ఒక్క సీటు ఎక్కువ వచ్చినా వాళ్లకి ఆ హోదా దక్కేది. ప్రతిపక్ష హోదా

## అదే మా ప్రభుత్వ
# ఆకాంక్ష..!!



### ఎన్నికల్లో ప్రజలు మా ప్రభుత్వానికి తిరుగులేని మెజారిటీ ఇచ్చారు

- ప్రజల కోరిక మేరకు కూటమి ప్రభుత్వం ఏర్పాటైంది
- గత ఐదేళ్లలో రాష్ట్రం అనేక ఇబ్బందులకు గురైంది
- గత ప్రభుత్వ పాలనతో రాష్ట్రం ఎంతో నష్టపోయింది
- సూపర్ సిక్స్ పథకాల ద్వారా ప్రజలకు మేలు చేస్తున్నాం
- అధికారంలోకి వచ్చిన వెంటనే ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌ను రద్దు చేశాం
- మెగా డీఎస్సీ దస్త్రంపై సంతకం చేశాం
- అన్న క్యాంటీన్‌లు తెచ్చి పేదవాళ్ల ఆకలి తీరుస్తున్నాం
- కూటమి వచ్చాక రాష్ట్రాన్ని గాడిలో పెడుతున్నాం
- మా ప్రభుత్వం వచ్చాక తలసరి ఆదాయం పెరిగింది
- అవకాశాలిస్తే ప్రతి ఒక్కరూ
- మెరుగైన సేవలు అందిస్తారని నమ్ముతున్నాం
- ప్రతి నెలా ఒకటో తేదీనే ఇంటికి వెళ్లి పింఛన్లు అందిస్తున్నాం
- పేద విద్యార్థులకు ఉపకార వేతనాలు అందిస్తున్నాం
- విద్య, వైద్యం, మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి సారించాం
- 2047 నాటికి స్వర్ణాంధ్ర కలను సాకారం చేస్తాం
- బీసీ వర్గాలు సమాజానికి వెన్నెముక....
- అర్హులైన అందరికీ సొంతిల్లు ఉండాలనేదే మా ఆకాంక్ష..
- ఆంధ్రప్రదేశ్ గవర్నర్ నజీర్

2లో

సూర్య



# అదే మా ప్రభుత్వ ఆకాంక్ష..!!

## ఆంధ్రప్రదేశ్ గవర్నర్ నజీర్

**ఆంధ్రప్రదేశ్ బడ్జెట్ సమావేశాలు ప్రారంభమయ్యాయి. ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ నజీర్ ప్రసంగిస్తున్నారు.** ఆంధ్రప్రదేశ్ బడ్జెట్ సమావేశాలు ప్రారంభమయ్యాయి. ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ నజీర్ ప్రసంగిస్తున్నారు. "ఎన్నికల్లో ప్రజలు మా ప్రభుత్వానికి తిరుగులేని మెజారిటీ ఇచ్చారు. ప్రజల కోరిక మేరకు కూటమి ప్రభుత్వం ఏర్పాటైంది. గత ఐదేళ్లలో రాష్ట్రం అనేక ఇబ్బందులకు గురైంది. గత ప్రభుత్వ పాలనతో రాష్ట్రం ఎంతో నష్టపోయింది. సూపర్ సిక్స్ పథకాల ద్వారా ప్రజలకు మేలు చేస్తున్నాం. అధికారంలోకి వచ్చిన వెంటనే ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌ను రద్దు చేశాం. మెగా డీఎస్సీ దస్త్రంపై సంతకం చేశాం. అన్న క్యాంటీన్‌లు తెచ్చి పేదవాళ్ల ఆకలి తీరుస్తున్నాం. కూటమి వచ్చాక రాష్ట్రాన్ని గాడిలో పెడుతున్నాం. మా ప్రభుత్వం వచ్చాక తలసరి ఆదాయం పెరిగింది. అవకాశాలిస్తే ప్రతి ఒక్కరూ మెరుగైన సేవలు అందిస్తారని నమ్ముతున్నాం. ప్రతి నెలా ఒకటో తేదీనే ఇంటికి వెళ్లి పింఛన్లు అందిస్తున్నాం. పేద విద్యార్థులకు ఉపకార వేతనాలు అందిస్తున్నాం. విద్య, వైద్యం, మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి సారించాం. 2047 నాటికి స్వర్ణాంధ్ర కలను సాకారం చేస్తాం. బీసీ వర్గాలు సమాజానికి వెన్నెముక. వారికోసం ప్రత్యేక కార్యక్రమాలు. స్థానిక సంస్థలు, నామినేటెడ్ పోస్టుల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు, ప్రజల జీవన ప్రమాణాలు పెంచేందుకు అనేక పథకాలు ప్రవేశపెట్టాం. అర్హులైన అందరికీ సొంతిల్లు ఉండాలనేదే మా ఆకాంక్ష" అని తెలిపారు.

**కందుకూరి వ్యాఖ్యలను ప్రస్తావించిన గవర్నర్..** బడ్జెట్ సమావేశాల సందర్భంగా గవర్నర్ ప్రసంగిస్తూ కందుకూరి



వ్యాఖ్యలను ప్రస్తావించారు. "ప్రతి వ్యక్తిలో ప్రతిభ ఉంటుంది. అవకాశమిస్తే బయటకు వస్తుంది. సమాజ అభివృద్ధికి సంక్షేమం, అభివృద్ధి కలిసి కట్టుగా వెళ్లాలి. మా ప్రభుత్వం గత ఎనిమిది నెలల్లోనే గణనీయమైన పురోగతి సాధించింది. 22 కొత్త విధానాల ద్వారా సుస్థిర వృద్ధికి బాటలు వేశాం. పోలవరం, అమరావతి మళ్లీ పట్టాలెక్కించాం. విశాఖ ఉక్కు పరిరక్షణ, రైల్వే జోన్ ఏర్పాటు హామీలు నెరవేర్చాం. గూగుల్, ఆర్సెలర్ మిట్టల్, టాటా పవర్, గ్రీన్ కో గ్రూప్, బీపీసీఎల్, టీసీఎస్ కంపెనీలకు ఆకర్షించాం. ఇన్వెస్టర్లు ఇప్పటి వరకు రూ. 6.5 లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టారు. ఆయా పెట్టుబడుల ద్వారా 4 లక్షల మందికి ఉపాధి అవకాశాలు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ రూ. 16 లక్షల కోట్లకు విస్తరించింది. తలసరి ఆదాయం కూడా రూ. 2.68 లక్షలకు పెరిగింది. రాష్ట్రంలో ఐటీ విప్లవానికి సీఎం శ్రీకారం చుట్టాం. అమెరికాలోని ప్రవాస తెలుగువాళ్ల తలసరి ఆదాయం ఎక్కువ. ప్రస్తుతం ఏపీ మరో విప్లవానికి నాయకత్వం వహిస్తోంది. పరిపాలన, పరిశ్రమలు, ఆర్థిక వృద్ధిలో ఏఐను వినియోగిస్తున్నాం. పీపుల్ ఫస్ట్ విధానంతో స్వర్ణాంధ్ర సాధనకు సమగ్ర రోడ్ మ్యాప్‌ను సిద్ధం చేశాం. దేశంలోనే తొలిసారిగా మెగా పేరెంట్ – టీచర్ మీటింగ్ నిర్వహించాం. తల్లులకు చేయూతనిస్తూ 'తల్లికి వందనం' అమలు చేయబోతున్నాం" అని గవర్నర్ వెల్లడించారు.

**11 నిమిషాల్లోనే వెళ్లిపోయిన జగన్!** అనర్హత వేటు తప్పించుకునేందుకు అసెంబ్లీకి వచ్చారనే విమర్శల మధ్య.. బడ్జెట్ సమావేశాలు ప్రారంభమైన 11 నిమిషాలకే ఇక చాల్లే పోదం పదండి అన్నట్లు వైకాపా సభ్యులతో కలిసి జగన్ బయటకు వచ్చేశారు. గవర్నర్ ప్రసంగం సాగుతుండగా సభలో గందరగోళం సృష్టించేందుకు వైసీపీ సభ్యులు యత్నించారు. ప్రతిపక్షంగా గుర్తించాలని ఆ పార్టీ సభ్యులు నినాదాలు చేశారు.

# క్షమించండి.. అందుకే లేటుగా వచ్చా

**(మొదటిపేజి తరువాయి)** ఆలస్యమైంది. ఇక్కడ మీకు అసౌకర్యం కలిగించినందుకు క్షమాపణలు కోరుతున్నాను" అని మోదీ మాట్లాడారు. భారత ఆర్థిక వ్యవస్థపై ప్రపంచం ఆశాభావంతో ఉందని మోదీ అన్నారు. "జనాభాపరంగా మధ్యప్రదేశ్ ఐదో అతిపెద్ద రాష్ట్రం. వ్యవసాయం, ఖనిజాల పరంగా ముందువరుసలో ఉంది. రెండు దశాబ్దాలుగా ఈ రాష్ట్రంలో ఎన్నో మార్పులు సంభవించాయి. ఇక్కడ భాజపా నేతృత్వంలోని ప్రభుత్వం సుపరిపాలనపై దృష్టిసారించింది. 20 సంవత్సరాలకు ముందు ఇక్కడికి రావాలంటే పెట్టుబడిదారులు ఆలోచించేవారు. కానీ ఇప్పుడు పెట్టుబడుల పరంగా ముందువరుసలో ఉంది. అలాగే సౌరశక్తిలో భారత్ సూపర్ పవర్‌గా మారిందని ఐక్యరాజ్యసమితికి చెందిన ఓ విభాగం కీర్తించింది. ఇతర దేశాలు మాటలతో ఆగిపోతుంటే.. భారత్ చెప్పింది చేసి చూపించిందని ఆ సంస్థే పేర్కొంది. ఈ వ్యాఖ్యలు పెట్టుబడిదారుల్లో ఉత్సాహాన్ని రెట్టింపు చేస్తున్నాయి" అని ప్రధాని పేర్కొన్నారు. మంగళవారం కూడా ఈ సమ్మిట్ జరగనుంది. దీనికి 60 దేశాలకు చెందిన పారిశ్రామికవేత్తలు, ఆయా దేశాల దౌత్యవేత్తలు పాల్గొన్నారు. భారత వ్యాపార రంగ ప్రముఖులు కుమార్ మంగళంబిర్లా, గౌతమ్ అదానీ, నాదిర్ గోద్రెజ్ తదితరులు హాజరయ్యారు.

# ఫిక్స్ అయిపోండి..

### వైకాపాకు ఈ ఐదేళ్లూ ప్రతిపక్ష హోదా రాదు

**(మొదటిపేజి తరువాయి)** ఇవ్వకపోతే సభను అడ్డుకుంటామని చెప్పడం సరికాదు. ప్రజలు ఇచ్చిన 11 సీట్లను గౌరవించి అసెంబ్లీకి రండి.. సమస్యలు, ప్రభుత్వ లోటుపాట్లు తెలియజేయండి. సంఖ్యకు అనుగుణంగా స్పీకర్ సమయం కేటాయిస్తారు. వైకాపా




సభ్యులు హుందాగా ప్రవర్తించాలి. సభకు రాగానే ఆందోళన చేయడం ఆ పార్టీ దిగ జారుడు తనానికి నిదర్శనం. ఫిక్స్ అయిపోండి.. 11 సీట్లతో ఈ ఐదేళ్లూ వైకాపాకు ప్రతిపక్ష హోదా రాదు. వాళ్లని అవమాన పరచాలనో.. తగ్గించాలనో కాదు. ఆ హోదా ఇవ్వడానికి నిబంధనలు ఉన్నాయి. దాన్ని దృష్టిలో పెట్టుకుని వైకాపా సభ్యులు ప్రవర్తించాలి. ఓట్ల శాతాన్ని దృష్టిలో పెట్టుకుంటే వారు జర్మనీ వెళ్లిపోవాలి" అని పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు.

# 11 మందితో వెళ్లింది.. 11 నిమిషాలు ఉండేందుకా?

## జగన్‌పై షర్మిల ఫైర్

- **జనాలు ఛీకొడుతున్నా వైకాపా అధ్యక్షుడు జగన్ తీరు మారడం లేదు**
- **నేడు అసెంబ్లీకి వచ్చింది 11 మంది ఎమ్మెల్యేలతో కలిసి 11 నిమిషాలు ఉండేందుకా?**
- **'ప్రజా సమస్యల కన్నా మీకు ప్రతిపక్ష హోదానే ముఖ్యమా?**
- **సభ్యత్వాలు రద్దవుతాయనే భయంతో అటెండెన్స్ కోసం వచ్చారా?**
- **కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించడానికి మీకు ప్రతిపక్ష హోదానే కావాలా?**
- **ప్రజల శ్రేయస్సు కంటే.. మీకు పదవులే ముఖ్యమని అసెంబ్లీ సాక్షిగా నిరూపించుకున్నారు**
- **సభకు వెళ్లే దమ్ము లేకపోతే తక్షణం పదవులకు రాజీనామాలు చేయాలని మరోసారి డిమాండ్ చేస్తున్నాం**
- **సూపర్ సిక్స్ హామీల అమలుపై స్పష్టమైన ప్రకటన లేదని ఆక్షేపించారు**
- **హామీల అమలు కోసం ఎదురుచూస్తున్న ప్రజలకు గవర్నర్ ప్రసంగం నిరాశను మిగిల్చింది**

**విజయవాడ:** జనాలు ఛీకొడుతున్నా వైకాపా అధ్యక్షుడు జగన్ తీరు మారడం లేదని ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల విమర్శించారు. నేడు అసెంబ్లీకి వచ్చింది 11 మంది ఎమ్మెల్యేలతో కలిసి 11 నిమిషాలు ఉండేందుకా? అని నిలదీశారు. ఈ మేరకు 'ఎక్స్'లో ఆమె



పోస్ట్ చేశారు. 'ప్రజా సమస్యల కన్నా మీకు ప్రతిపక్ష హోదానే ముఖ్యమా? సభ్యత్వాలు రద్దవుతాయనే భయంతో అటెండెన్స్ కోసం వచ్చారా? కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించడానికి మీకు ప్రతిపక్ష హోదానే కావాలా? ప్రజల శ్రేయస్సు కంటే.. మీకు పదవులే ముఖ్యమని అసెంబ్లీ సాక్షిగా నిరూపించుకున్నారు. వైకాపా సభ్యులకు పదవులు ముఖ్యం కాదు అనుకుంటే.. ప్రజాసమస్యల మీద చిత్తశుద్ధి ఉంటే మంగళవారం నుంచి అసెంబ్లీకి వెళ్లాలి. సభకు వెళ్లే దమ్ము లేకపోతే తక్షణం పదవులకు రాజీనామాలు చేయాలని మరోసారి డిమాండ్ చేస్తున్నాం" అని షర్మిల పేర్కొన్నారు. మరోవైపు గవర్నర్ ప్రసంగంపై షర్మిల విమర్శలు గుప్పించారు. ఆ ప్రసంగంలో పసలేదన్నారు. సూపర్ సిక్స్ హామీల అమలుపై స్పష్టమైన ప్రకటన లేదని ఆక్షేపించారు. హామీల అమలు కోసం ఎదురుచూస్తున్న ప్రజలకు గవర్నర్ ప్రసంగం నిరాశను మిగిల్చిందన్నారు.

# జగన్ సంతకం పెట్టారు.. కానీ

**(మొదటిపేజి తరువాయి)** సమావేశాలనే పనిదినాలు, సిటింగ్‌గా పరిగణిస్తారు. సోమవారం శాసనసభలో సమావేశమైన ఉభయ సభల (శాసనసభ, శాసనమండలి) సభ్యులను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగించారు. వేదికపై శాసనమండలి ఛైర్మన్, శాసనసభాపతి కూడా ఉన్నారు. సభకు ముగ్గురు అధ్యక్షత వహించే పరిస్థితి ఉండదు కాబట్టి, ఈ ప్రసంగాన్ని సిటింగ్ కిందకు తీసుకోరని అంటున్నారు. గవర్నర్ ప్రసంగం ముగియగానే సభ వాయిదా పడింది. గవర్నర్ ప్రసంగంపై మంగళవారం ధన్యవాద తీర్మానం చేయాల్సి ఉన్నందున, దానికి ముందుగా ఆ ప్రసంగాన్ని శాసనసభ, మండలిలో టేబుల్ చేస్తారు. అప్పుడే అది రికార్డుల్లోకి వస్తుందని అసెంబ్లీ వర్గాలు చెబుతున్నాయి. కాబట్టి సాంకేతికంగా సోమవారాన్ని సిటింగ్‌గా పరిగణించరు. ఆ రోజు సభ్యులు సంతకాలు పెట్టినా వాటిని హాజరుగా లెక్కలోకి తీసుకోరని చెబుతున్నారు. ఈ లెక్కన చూస్తే గతేడాది జూన్‌లో ప్రమాణ స్వీకారం చేశాక.. జులైలో జరిగిన సమావేశాల్లో కూడా గవర్నర్ ప్రసంగం రోజు మాత్రమే జగన్ సభకు వచ్చి ఇప్పటిలాగే సంతకం పెట్టి వెళ్లిపోయారు. ఆ సంతకం కూడా హాజరుగా పరిగణించే పరిస్థితి ఉండదనేది అసెంబ్లీ వర్గాల కథనం.



**పార్లమెంటులో మాత్రమే ఆ విధానం...** పార్లమెంటులో రాష్ట్రపతి ఉభయసభలను ఉద్దేశించి చేసే ప్రసంగం కూడా ఇక్కడ అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగంలాగే వెంటనే రికార్డుల్లోకి రాదంటున్నారు. అయితే రాష్ట్రపతి ప్రసంగం ముగిశాక కాసేపు వాయిదా వేసి.. తర్వాత రాజ్యసభ, లోక్‌సభ వేర్వేరుగా అదే రోజు సమావేశమవుతాయి. అప్పుడు రాష్ట్రపతి ప్రసంగాన్ని ఆయా సభల్లో ప్రవేశపెడతారు, కాబట్టి అది అధికారికంగా పనిదినమవుతుంది. జాయింట్ సెషన్ అనే ప్రొవిజన్ రాజ్యాంగం ప్రకారం పార్లమెంటుకే ఉందని చెబుతున్నారు. ఏదైనా బిల్లు విషయంలో లోక్‌సభ, రాజ్యసభ మధ్య విభేదం వచ్చినప్పుడు.. లోక్‌సభ స్పీకర్ అధ్యక్షతన రెండు సభలనూ కలిపి జాయింట్ సెషన్ నిర్వహించే వీలుంటుంది. అలాంటి వెసులుబాటు అసెంబ్లీకి లేదని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. కాబట్టి సోమవారం అసెంబ్లీలో జరిగినదాన్ని జాయింట్ సెషన్ (ఉభయ సభలు కలిపి) అని కాకుండా, శాసనసభలో ఉభయ సభల సభ్యుల సమావేశంగా పరిగణిస్తారని చెబుతున్నారు.

# ఆఖరి పోరాటం..

### సిల్‌క్యారా టు శ్రీశైలం.. సొరంగాలు.. విషాదాలు..

2023 నవంబర్ ఆఖరివారం.. దేశం గర్వించిన ఒక సాహసోపేత గెలుపు కథ అది.. గుర్తుందా..? 400 గంటల పాటు శ్రమించి.. 57 మీటర్ల లోపల రెస్క్యూ ఆపరేషన్‌తో 41 మంది జీవితాల్లో ఆఖరిశ్వాసల్ని ఊదిన వీరోచిత పోరాటం గాథ అది. ఉత్తర కాశీలోని సిల్‌క్యారా బెండ్–బార్‌కోట్ టన్నెల్ కుప్పకూలి.. అందులో చిక్కుకున్న 41 మంది కార్మికుల ప్రాణాలు గాల్లో దీపాలయ్యాయి. వాళ్లను క్షేమంగా ప్రాణాలతో బైటికి తీసుకురావడానికి 17 రోజుల పాటు జరిగిన 'ఆపరేషన్ జిందగీ' సుఖాంతమైంది. నేషనల్, స్టేట్ డిజాస్టర్ రెస్పాన్స్ టీమ్స్. ఉత్తరాఖండ్ పోలీసులు, ఇండియన్ ఆర్మీ కోర్ ఆఫ్ ఇంజనీర్స్.. వీళ్లంతా సరిపోక.. ఆస్ట్రేలియా నుంచి ఆర్నాల్డ్ డిక్స్, క్రిస్ కూపర్ లాంటి టన్నెలింగ్ ఎక్స్‌పర్ట్స్‌ను రంగంలో దింపారు. ప్రధాన సొరంగానికి సమాంతరంగా మూడు ప్రత్యామ్నాయ సొరంగాల్ని తవ్వి.. అందులోంచి మూడు పైపులు వేసి ఆహారం, ఆక్సిజన్, ఎండోస్కోపిక్ కెమెరా పంపి.. తాత్కాలికంగా కార్మికుల ప్రాణాల్ని నిలిపారు. ఎమర్జెన్సీ టైమ్‌లో ఉపయోగపడే ఎస్కేప్ పైప్ వర్కవుట్ కాకపోవడం.. ఢిల్లీ నుంచి 25 టన్నుల బరువైన హారిజాంటల్ అగర్ డ్రిల్లింగ్ మెషీన్‌ను రప్పించడం.. అదీ రెండుసార్లు చెడిపోవడం.. ఇవన్నీ చూసి యంత్రాలతో పని కాదనుకుని.. నిఖార్సయిన మానవ ప్రయత్నాన్నే నమ్ముకున్నారు. దాని పేరే ర్యాట్ హోల్ మైనింగ్. సుత్తి, ఉలి సాయంతో తవ్వుకుంటూ వెళ్లి, ఒక్క మనిషి మాత్రమే వెళ్లగలిగే గుంతలు తవ్వి.. వాటినుంచి లోపలికి ఒక పైపును చొప్పించి.. దాన్ని ద్వారా ఒక్కో బాధితుడ్నీ బైటికి తీసుకు రాగలిగారు. అలా 41 మందికీ కొనఊపిర్లూది ప్రధాని మోదీ సమక్షంలో జయజయ ధ్వానాలు చేసింది రెస్క్యూ టీమ్. అంతకుమూడేళ్ల ముందు.. అదే ఉత్తరాఖండ్‌లో మరో సొరంగ కథ. మెరుపు వరదలొచ్చి తపోవన్–విష్ణుగడ్ హైడల్ ప్రాజెక్టుకు చెందిన టన్నెల్ ఒక్కసారిగా మూసుకుపోయింది. 300 మంది ఐటీబీపీ, 200 మంది ఆర్మీ సిబ్బంది కలిసి పోరాడినా 16 మందిని మాత్రమే కాపాడగలిగారు. 35 మృతదేహాలు బైటికొచ్చాయి. 126 మంది కార్మికుల ఆచూకీ ఇప్పటికీ తెలీలేదు. అదొక పెనువిషాదం. సరే.. అది ప్రకృతి విపత్తు మిగిల్చిన సొరంగ విషాదం. మరి.. మ్యాన్‌మేడ్ ట్రాజెడీల మాటేంటి? సిల్‌క్యారా టు శ్రీశైలం.. మనం నేర్చుకున్న పాఠాలేమో గాని.. సొరంగాలు కుప్పకూలి కార్మికుల బతుకులు చితికిపోవడం మాత్రం కామనైపోయింది. అప్పట్లో ఐతే ఆల్‌ఈజ్‌వెల్.. 41 మందీ సేఫ్..! ఇప్పుడు %యాదీజ% ఘటనకి శుభం కార్డ్ పడుతుందని, ఆ ఎనిమిదిమందీ క్షేమంగా తిరిగొస్తారని దేశమంతా ఉత్కంఠతో ఎదురుచూసింది.. ఆశలు చావక ఇప్పటికీ ఎదురుచూస్తోంది. శనివారం ఉదయం నుంచి సోమవారం రాత్రి దాకా.. ఎనిమిది ప్రాణాల కోసం 72 గంటలకు పైగా ఎదురుచూపులతో జరిగింది ఆపరేషన్ జిందగీ–2.. ప్రతీ క్షణమూ విలువైనదే. అందుకే క్షణక్షణం హైటెన్షన్! శ్రీశైలం డ్యామ్ దగ్గర ఎస్ఎల్‌బీసీ టన్నెల్.. అప్పటిదాకా ఆగిన నిర్మాణ పనులు మొదలై నాలుగైదు రోజులే ఐంది. ఇన్‌లెట్ 13 కిలోమీటర్ల మార్క్ దగ్గర 22వ తేదీ శనివారం ఉదయం సొరంగం పైనుంచి కుంగుబాటుకు గురైంది. ఒక్కసారిగా నీళ్లు బురద చిమ్మడం మొదలవడంతో లోపలున్న 60 మందిలో 52 మంది ప్రాణాలు అరచేత బట్టుకుని పరుగెత్తుకుంటూ బైటికొచ్చారు. ఎనిమిది మంది మాత్రం బైటపడే మార్గం లేక లోపలుండిపోయారు. ఇదీ జరిగింది. సొరంగంలోకి రక్షణ బృందాలు చేరుకున్నా.. ప్రమాదస్థలానికి కిలోమీటర్ ఇవతలే ఆగిపోక తప్పలేదు. ఎందుకంటే.. లోపలంతా దారుణమైన పరిస్థితి. 4 మీటర్ల మేర పేరుకుపోయిన బురద–మట్టి–నీళ్లు.. హైకెపాసిటీ మెషిన్‌తో తొలగించడానికి ప్రయత్నించినా కుదరలేదు. మెషినరీని లోపలికి తీసుకెళ్లే మార్గం కూడా లేదు. మంత్రి జూపల్లి సహా రెస్క్యూటీమ్ మొత్తం మధ్యలోనే ఆగిపోయి.. కన్వేయర్ బెల్టు మీదుగా ముందుకెళ్లాల్సి వచ్చింది. ఐనా బాధితుల ఆచూకీ తెలీలేదు. బిగ్గరగా పిలిచినా ఉలుకూ పలుకూ లేని కార్మికులు బతికున్నట్టా.. లేనట్టా..? జరిగిన ఘటన సరే.. దీనికి దారితీసిన పరిస్థితులేంటి.. ఎవ్వరినీ బ్లేమ్ యాలి..? జెపీ ఇంజనీరింగ్ లాంటి ప్రతిష్టాత్మక సంస్థ చేపట్టిన ప్రాజెక్టు ఇది. పైగా.. అత్యంత క్లిష్టమైన సొరంగ నిర్మాణం. మరి.. సరైన జాగ్రత్తలు తీసుకోలేదా.. ప్రమాదాన్ని పసిగట్టడంలో విఫలమయ్యారా.. అనే సందేహాలు సహజం. ఎస్–ఎల్‌బీసీ సొరంగం మొత్తం పొడవు.. 43.9 కిలోమీటర్లు. ఈ ప్రాజెక్టులో రెండు టన్నెల్స్%ౌ% శ్రీశైలం రిజర్వాయర్ నుంచి దిండి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ దాకా మొదటి టన్నెల్. దిండి దగ్గర మొదలయ్యే ఔట్‌లెట్ నుంచి రెండో టన్నెల్. దీన్ని 20 కిలోమీటర్ల మేర టర్బో డ్రిల్లింగ్ మెషిన్‌తో ఇప్పటికే లోపలి వైపునకు తవ్వేశారు. అదే టీబీఎమ్‌తో తొలి టన్నెల్ నిర్మాణాన్ని మొదలుపెట్టారు. సహజంగానే కొండరాళ్ల మధ్యలో నీళ్లుంటాయి. ఎక్కడ గ్యాప్ దొరికితే అక్కడికి జొరబడ్డం ఆ నీళ్ల తత్వం. అలా ఉబికివచ్చే నీళ్లను, బురదను వీలైనంతగా నియంత్రిస్తూ.. ఐదు మీటర్లు డ్రిల్లింగ్ ముగించారు. సీపేజ్ పెరిగి కంట్రోల్‌లోకి రాకపోవడంతో నాలుగేళ్ల కిందట సొరంగం పని ఆగిపోయింది. అప్పుడు ఎక్కడైతే ఆపేశారో.. అక్కడినుంచి ఇటీవలే మళ్లీ పని మొదలుపెట్టారు. ప్రమాదకరమైన ఆ షీర్‌జోన్‌లోని మిగిలిన మూడు మీటర్ల పరిధిలోనే ఇప్పుడీ ప్రమాదం జరిగింది. గ్రనైట్ రాళ్లను పగలకొట్టుకుంటూ రంధ్రం చేసుకుంటూ దూసుకెళ్లే టర్బో డ్రిల్లింగ్ మెషిన్%ౌ% గులకరాళ్లను, నీళ్లను నియంత్రించే సామర్థ్యం లేకపోయిందని, అందువల్లే పైభాగం కుప్పకూలి.. సొరంగాన్ని ముంచెత్తి.. కార్మికులకు బైటికొచ్చే దారి లేకుండా పోయిందా? 20 కోట్ల బడ్జెట్‌తో తీసి 200 కోట్లు కలెక్ట్ చేసిన సినిమా మంజుమల్ బాయ్స్.. పాతికేళ్ల కిందట జరిగిన రియల్ స్టోరీ. సూపర్ సర్వైవల్ థియరీ. లైన్ ఏంటంటే.. కేరళ నుంచి కొందరు ఫ్రెండ్స్ కలిసి కొడైకెనాల్ ట్రిప్‌కు వెళతారు. వాళ్లలో ఒకతను అనుకోకుండా ప్రమాదకరమైన గుహల్లో చిక్కుకుని.. ప్రాణాల మీదికి తెచ్చుకుంటాడు. బైటినుంచి అన్ని శక్తులూ ప్రయత్నించినా ఫలితం లేదు. కేంద్రప్రభుత్వం కూడా చేతులెత్తేస్తుంది. ఐనాసరే.. ఏదో ఒక రూపంలో దేవుడొస్తాడు ఆదుకుంటాడు. బైటికి తీసుకొస్తాడు.. అని చివరిదాకా నమ్మకంతో ఉంటారు. ఇప్పుడు ఎస్ఎల్‌బీసీ సొరంగంలో చిక్కుకున్న వాళ్లూ అటువంటి ఆశతోనే ఊపిరి బిగపట్టి ప్రాణాల్ని అరచేతబట్టి బతికుంటారేమో..? వాళ్ల నమ్మకాన్ని వమ్ము చేయకూడదనే ప్రయత్నాల మీద ప్రయత్నాలు చేస్తోంది మన ప్రభుత్వ యంత్రాంగం. నెత్తిమీద పిడుగుపడ్డట్టు ఒక్కసారిగా సొరంగం కుప్పకూలడంతో.. రాళ్లు–నీళ్లు–బురద మధ్య ఇరుక్కుని.. మిణుకుమిణుకుమంటున్న ఆ ఎనిమిదిమంది ప్రాణాలనూ కాపాడ్డం కోసం నిరాటంకంగా కగొనసాగుతోంది.. ఆపరేషన్ జిందగీ–2. రెండోరోజు టన్నెల్‌లోకి 12 కిలోమీటర్ల వరకు వెళ్లిన లోకో ట్రైన్ ఇవ్వాళ వరద నీటి కారణంగా 10 కిలోమీటర్ల దగ్గరే మొరాయించింది. టన్నెల్‌లో రెండు పంపింగ్ స్టేషన్ల మధ్య భారీగా నీరు నిలిచిపోవడంతో సహాయ చర్యలకు ఆటంకం కలుగుతోంది. ఐనాసరే.. వంద మీటర్ల బురదను దాటి టన్నెల్ బోరింగ్ మెషిన్‌లోకి దూసుకెళ్లాయి ఎన్డీఆర్ఎఫ్ బృందాలు. అడుగడుగునా అవరోధాలు ఎదురౌతున్నా.. ప్లాన్– బీ, సీ, డీ అంటూ మార్గాంతరాలను వెదుక్కుంటూ ముందుకు సాగుతోంది రెస్క్యూ ఆపరేషన్. NDRF, ఆర్మీ, నేవీ, SDRF, సింగరేణితోపాటు.. ఐఐటీ మద్రాస్, %ాడు% టీమ్, జార?ండ్ మైనింగ్ టీమ్.. ఇలా మొత్తం 9 రకాల బృందాలు SLBC టన్నెల్ దగ్గర మోహరించాయి. అవరోధాలు దాటుకుంటూ.. బురదను చీల్చుకుంటూ, ఇరుగ్గా ఉన్న ప్రాంతాల్లోకి సైతం వెళ్లగలిగే ఎక్విప్‌మెంట్‌తో సొరంగంలో చిక్కుకున్నవారి ఆచూకీ గుర్తించే ప్రయత్నం చేస్తోంది మద్రాస్ ఐఐటీ టీమ్. ఆక్వా ఐ.. అనే అధునాతన పరికరాన్ని నీళ్లలోకి పంపిస్తున్నారు. 50 మీటర్ల పరిధిలో గల్లంతైనవారిని ఈజీగా గుర్తిస్తుంది ఆక్వా ఐ. దీంతో పాటు.. %ాడు% వారి ఫ్లెక్సీ ప్రోబ్ అనేది మరో అడ్వాన్స్‌డ్ ఎక్విప్‌మెంట్. నీళ్లలో, బురదలో కూరుకుపోయినవారిని ఇది పసిగడుతుంది. అధునాతన సపరికరాలతో పాటు ప్రత్యేక జాగిలాలను కూడా తెప్పించింది రెస్క్యూ టీమ్. అటు.. టన్నెల్‌లో రెండు పంపింగ్ మెషిన్ల సాయంతో డీవాటరింగ్ ప్రక్రియను కూడా వేగవంతం చేశారు. నీళ్లను బయటకు పంపితేనే రాళ్లను, మట్టిని తొలగించడానికి వీలు కలిగేది. అటు.. నావికాదళం కూడా %యాదీజ% రెస్క్యూ ఆపరేషన్ టీమ్‌లో చేరింది. ఆగని నీటిప్రవాహం కారణంగా టన్నెల్‌లో ప్రమాదస్థలానికి చేరుకునే పరిస్థితి లేకపోవడంతో.. నేవీ సాయం తప్పనిసరిగా మారింది. ఇటీవలే అసోం కోల్‌మైన్స్‌లో విజయవంతంగా రెస్క్యూ చేసిన అనుభవం ఉన్న నేవీ టీమ్.. అండర్ వాటర్ డైవింగ్ పరికరాలతో రంగంలో దిగింది. ఉత్తరకాశీలోని సిఖ్యారా సొరంగం కూలినప్పుడు.. ర్యాట్‌మైనింగ్‌తో సక్సెస్ కొట్టిన టీమ్ సిఖ్యారా కూడా శ్రీశైలం చేరుకుంది. ఎటువంటి ప్రతికూల పరిస్థితుల్లోనైనా అత్యంత వేగంగా చిన్నసైజు గొయ్యి తవ్వుకుంటూ ముందుకు దూసుకెళ్లడం ర్యాట్‌మైనర్ల స్పెషాలిటీ. ప్రమాదస్థలానికి కిలోమీటర్ దూరంలోనే రెస్క్యూ టీమ్ ఆగిపోయిన నేపథ్యంలో.. ర్యాట్ మైనర్ల సాయం తీసుకోవాలన్నది మరో ప్లాన్. ఇలా.. ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో చిక్కుకున్న 8 మంది బాధితుల్ని ఆదుకోవడం కోసం ఏ ఒక్క చిన్న అవకాశాన్నీ వదులుకోలేదు. మూడు లక్షల ఎకరాలకు సాగునీరివ్వాలి.. నల్గొండ జిల్లాలో కరవు పీడిత ప్రాంతాల్ని సస్యశ్యామలం చేయాలి.. వందలాది ఫ్లోరోసిస్ పీడిత గ్రామాలకు మంచినీళ్లివ్వాలి.. ఇంతటి సదుద్దేశంతో ప్రతిపాదించిందే శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్. నిజానికి.. ఈ సొరంగం నిర్మాణం 2012కే పూర్తికావాలి. దాదాపుగా పుష్కరకాలం లేటైంది. దీనికి సవాలక్ష కారణాలు. అసలీ ఎస్ఎల్‌బీసీ జర్నీనే ఒక మిస్టరీ. ఎన్టీయార్ నుంచి రేవంత్‌రెడ్డి దాకా... శ్రీశైలం రిజర్వాయర్ సమీపంలో నాగర్‌కర్నూల్ జిల్లా దోమలపెంట నుంచి నల్గొండ జిల్లా చందంపేట మండలం నక్కలగండి వరకు 43.930 కిలోమీటర్ల సొరంగం తవ్వడం SLBC ప్రాజెక్టు. శ్రీశైలం ప్రాజెక్టు నుంచి 30 టీఎంసీల నీటిని దిండి సమీపంలో నిర్మిస్తున్న రిజర్వాయర్లోకి మళ్లించి.. అక్కడి నుంచి నల్గొండ జిల్లాకు తరలించాలనేది SLBC మెయిన్ స్కెచ్.

**ఈ సొరంగ నిర్మాణం పూర్తయితే అదొక ఇంజనీరింగ్ అద్భుతమే..** నిజానికి.. SLBC నిర్మాణానికి 1983లో ఎన్టీఆర్ హయాంలోనే బీజం పడింది. కానీ.. అటవీశాఖ అనుమతినివ్వక, సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులో లేక వర్కవుట్ కాదని పక్కకుబెట్టేశారు. ఉమ్మడి రాష్ట్రంలో వైఎస్ ముఖ్యమంత్రిగా ఉన్నపుడు 2007లో ఈ సొరంగమార్గం మళ్లీ మొదలైంది. నల్లమల అడవి దిగువన భూగర్భంలో 500 మీటర్ల లోతున తవ్వాల్సిన ఈ టన్నెల్ నిధుల కష్టాలతో ఆరుసార్లు వాయిదాపడింది. చివరాఖరికి రేవంత్ సర్కార్ సీరియస్‌గా తీసుకుని 2026 నాటికి పూర్తి చేయాలని కమిటైంది. ఈ ఏడాది బడ్జెట్‌లో 800కోట్ల నిధులు కూడా కేటాయించారు. మంత్రుల బృందం ప్రాజెక్టును పరిశీలించి పనులు షురూ చేయడానికి రంగం సిద్ధం చేసి.. కాంట్రాక్ట్ సంస్థలకు గో ఎహెడ్ చెప్పేశారు. ఇంతలోనే ప్రమాదం ముంచుకొచ్చింది.

# అందరినీ ఒకేలా....!?

### ఖజానాకు గండి..ఇదేం చోద్యం...?

**పినపాక ఫిబ్రవరి 24 సూర్య న్యూస్ :** మూడు జట్లు కలిసినా ఆరు సైగలు కలిసి ఉండవనే సామెత చందంగా ఉద్యోగి, ప్రభుత్వేతర ఉద్యోగులను ఒకేలా చూస్తే ఎలా అని




సామాన్య మహిళలు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వ ఖజానాకు గండిపడుతుంటే సర్కార్ చోద్యం చూస్తోందని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఉచితం అంటే అందరికీ వర్తిస్తోంది. వేలల్లో జీత భత్యాలు తీసుకుంటూ దర్జాగా ప్రయాణాలు చేస్తున్న ఉద్యోగులతో సాధారణ మహిళలను సమానంగా చూడటం దారుణమైన విషయమని పలువురు మహిళలు ఆవేదన చెందుతున్నారు. ఈ లెక్కన రోజూ ఎంతో మంది మహిళా ఉద్యోగులు ఆధార్ కార్డులు చూబెట్టి ఉచితంగా బస్సు ప్రయాణాలు చేస్తున్నారు. అంతేకాదు కొన్ని సందర్భాల్లో కండక్టర్లతో గొడవలు పడ్డ సంఘటనలున్నట్లు పలువురు మహిళలు ఆరోపిస్తున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేయడం అభినందనీయమే. అయితే దీని వెనకాల ప్రభుత్వానికి జరుగుతున్న నష్టాన్ని కూడా గుర్తించాల్సిన అవసరం ఉందని అంటున్నారు.

**ఆధార్ తోనే మార్పు:-** ఆర్థిక పరిస్థితులకు దిగువన(బీపీఎల్) ఉన్న సామాన్య మధ్య తరగతి ప్రజలకు తెలుపు రేషన్ కార్డు ఈ విషయంలో అనర్హులుగా గుర్తించిన వారికి పింక్ రేషన్ కార్డులు జారీ చేసినట్లుగానే ఉచిత బస్సు ప్రయాణం చేస్తున్న మహిళలకు కూడా ఆధార్ కార్డుల విషయంలో మార్పులు చేస్తే ఆర్టీసీ ఆదాయానికి కొంత మేలు జరుగుతుందని పలువురు మహిళలు అభిప్రాయ పడుతున్నారు. ఇలా చేస్తే అన్ని వర్గాలు ఆమోదిస్తాయని, అంతేగాకుండా అందరికీ న్యాయం జరుగుతుందన్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఏ విధంగా స్పందిస్తుందో చూడాలి.

## హెచ్ ఐ వి బాధితులకు

# పౌష్టిక ఆహారం అందజేత

**హిందూపురం ఫిబ్రవరి 24సూర్య న్యూస్** స్థానిక పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని పరిగి మండల కేంద్రం లో సోమవారం హెచ్ ఐ వి భాదితులకు పౌష్టిక ఆహారం



అందచేశారు. ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ప్రాజెక్ట్ డైరెక్టర్ , జిల్లా వైద్య ఆరోగ్య శాఖ వారి ఆదేశాల మేరకు, చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీమ్ వారు పరిగి హాస్పిటల్ నందు పి ఎల్ హెచ్ ఐ నెట్వర్క్ కోఆర్డినేషన్ మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా లోకల్ డోనర్ బంగారు చంద్రశేఖర్ సహకారంతో పౌస్టికాహార పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. సమావేశానికి విచ్చేసిన మెడికల్ ఆఫీసర్స్ స్వరూపరెడ్డి , నవీన మాట్లాడుతూ విధిగా మందులు మింగడం తో పాటు తగిన పౌష్ఠికాహారం తీసుకోవడం ద్వారా జీవన ప్రమాణాలను మెరుగు పరుచుకోవచ్చని తెలిపారు. నెట్ వర్క్ పి.డి. రామాంజనేయులు హెచ్.ఐ.వి.తో జీవిస్తున్న వారిని చిన్న చూపు, వివక్షతకు గురి చేయకూడదని వారిని ప్రేమతో ఆదరించాలని తెలిపారు.అలాగే డి.ఆర్.పి. రమేష్ యాదవ్ మాట్లాడుతూ హెచ్.ఐ.వి తో జీవిస్తున్న వారికి పౌష్ఠికాహారం వివిధ డోనర్స్ నుండి కలెక్ట్ చేశామని అలాగే డోనర్స్ సహాయంతో 25 మంది హెచ్.ఐ.వి తో జీవిస్తున్న వారికి పౌష్ఠికాహారాన్ని పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.వేణుగోపాల్ సహకారం తో 30 మందికి బోజనాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్స్ స్వరూపరెడ్డి , నవీన, జుబ్బిర్ , డోనర్ బంగారు చంద్ర శేఖర్, నెట్ వర్క్ పి.డి.రామాంజనేయులు, విహన్ పి.సి. రామ్ బాబు, సి.హెచ్.ఓ. వన్నప్ప, ఐ.సి.టి..సి. కౌన్సిలర్ బాబు, ఎల్ టి నాగభూషణ్, పి.హెచ్.ఎన్. వెంకమ్మ,హెల్త్ సూపర్వైజర్ పార్వతి, చైల్డ్ ఫండ్ ఇండియా జిల్లా రిసోర్స్ పర్సన్ రమేష్ యాదవ్,జోనల్ సూపర్వైజర్ వెంకట్,లింక్ వర్కర్స్, శ్రీలేఖ,బషీరున్,శిల్ప, సరితమ్మ, గౌరమ్మ, బాలు, రాజశేఖర్, యువరాజ్, తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై అవగాహన

**రాయదుర్గం ఫిబ్రవరి 24 సూర్య న్యూస్** స్థానిక కేటీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈరోజు జిల్లా ఎస్పీ జగదీష్ సందేశాత్మక, సైబర్ నేరాలపై అవగాహన వీడియోలను సి.




ఐ జయ నాయక్ ఆధ్వర్యంలో ప్రదర్శించడం జరిగింది.ఈ సందర్భంగా వీడియో ప్రదర్శనకు ముందు సి. ఐ జయ నాయక్ సైబర్ నేరాలు జరుగుతున్న తీరు




ఉదాహరణలు చెబుతూ విద్యార్థిని విద్యార్థులకు చక్కని అవగాహన కల్పించారు. సైబర్ నేరగాళ్ల బెదిరింపులు, డిజిటల్ అరెస్టులు, మోసపూరిత ప్రలోభాలు లకు గురి కాకుండా ఏ విధంగా తెలివిగా వ్యవహరించాలో అవగాహన కల్పించారు. వీడియో ప్రదర్శన అనంతరం వీడియోలో ఉన్న ప్రధానవిషయాలు తెలియని లింకుల పైన క్లిక్ చేయడం, పరిచయం లేని వారికి ఓటీపీలు చెప్పడం వంటివి చేయకుండా తగు జాగ్రత్త వహించాలన్నారు. ఈ సందర్భంగా తమ బందోబస్తు కార్యక్రమాల్లో పాల్గొంటున్న కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, మరియు ఎన్సిసి క్యాడెట్లు లను విద్యార్థిని విద్యార్థుల కరతాళధ్వనులమధ్య అభినందించారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీనివాసులు, అధ్యాపకులు సునీల్ కన్నా, ఫరీసా ఫిర్దోస్ , జి.సి వి ప్రసాద్, పాల రాజు,ప్రశాంత్, పాండురంగ, మల్లికార్జున, చంద్రశేఖర్ ఎన్ఎస్ ఎస్ ప్రోగ్రామ్ఆఫీసర్లు డి నారాయణ,కోదండరాములు దొడ్డ నాగప్ప అధ్యాపకులు జి సి వి ప్రసాద్,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నాడు ఓ ఉపాధ్యాయుడి కొడుకు....నేడు డైరెక్టర్ గా...హసన్ భాష

### సినిమాలో ఒక్క ఛాన్స్ కోసం అందరూ ఎదురుచుస్తే...తానే ఇతరులకు ఛాన్స్ ఇచ్చే స్థాయికి ఎదుగుతానన్న హసన్ భాష

### కట్...రీల్..యాక్షన్...కు ధీటుగా హసన్ భాష రి..యాక్షన్

### యువత ఆశ, ఆసక్తి, పట్టుదల, కొత్త ఆలోచనలతో తనకు ఇష్టం వచ్చిన రంగంలో ముందుకు సాగాలంటున్న గ్రామీణ యువ

### డైరెక్టర్ హసన్ భాష... పై సూర్య వెలుగు ప్రత్యేక సినిమా ఫోకస్ న్యూస్

**హొళగుంద ఫిబ్రవరి 24 సూర్య న్యూస్:** నేటి సాంకేతిక యుగంతో ప్రతి ఒక్కరూ ఏదో విధంగా పోటీపడి సాంకేతికతకు ధీటుగా పోటీపడి మరి తమ తమ టాలెంట్ తో యువత తమకు అంది వచ్చిన అవకాశాలను









జారవిడవకుండా వచ్చిన అవకాశాన్ని వదలరాదని పోటీపడి మరి ఆ అవకాశాన్ని తమకు అనుకూలంగా మలుచుకుంటారు. అలాంటి అవకాశాన్ని తనకు అనుకూలంగా మలుచుకున్న ఓ గ్రామీణ నూతన యువ డైరెక్టరే మన హసన్ భాష. నాడు ఓ సామాన్య బడిపంతులు కుమారుడు... అయితే అదే నేడు ఓ నూతన సినిమా డైరెక్టర్ గా ప్రజల ముందుకు వస్తున్న హసన్ భాష. తాను తీసిన మరియు త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రాబోయే తన సినిమాను అందరూ ఆదరించాలని ఆయన ఆకాంక్షించారు. అలాగే గ్రామీణ యువత కూడా తమకున్న ఆశ ఆసక్తి పట్టుదల తో తాను అనుకున్న దానిని సాధించాలంటే తమకు ఇష్టం ఉన్న రంగంలో ముందుకు వెళ్లాలని యువతకు సందేశాన్ని ఇచ్చారు. అలాంటి ఓ గ్రామీణ యువర్ డైరెక్టర్ హసన్ భాష.. పై సూర్య వెలుగు సినిమా ఫోకస్...హసన్ భాష నిన్నటిదాకా ఓ సామాన్య ప్రభుత్వ బడిపంతులు కుమారుడు... అయితే నేడు అదే హసన్ భాష తన ఆసక్తి ఆశ పట్టుదలతో దేన్నైనా సాధించవచ్చునని నిరూపించిన యువ డైరెక్టర్. తాను కర్నూలు జిల్లాలో మారుమూల గ్రామమైన హొలగుందలో తన విద్యాభ్యాసం ఓ ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 6 నుండి 10వ తరగతి వరకు జరిగిందని, ఇంటర్మీడియట్ ఆదోనిలోని అక్షర శ్రీ ఇంగ్లీష్ మీడియం జూనియర్ కళాశాలలో మరియు డిగ్రీ ఎంపీసీఎస్ (గ్రూపు సాయి జూనియర్ కాలేజీ ఆదోనిలో చదివానని సూర్య (వెలుగు)తో చెప్పుకొచ్చారు. అయితే తనకు చిన్ననాటి నుండి సినిమాలపై ఆసక్తి ఉండటంతో తాను ఏ సినిమా రిలీజ్ అయిన బెనిఫిట్ షో తోనే సినిమా చూసేవాడినని అన్నారు. అదే ఆసక్తితో ఇతరులు చేసే సినిమాలు చూసి ఆనందించే కన్నా తాను సొంతంగా కథలు రాసి సినిమా చేయాలనే తపన తనలో మొదలైందని అన్నారు. దీంతో హైదరాబాదులోని సాఫ్ట్ మీడియా అకాడమీలో శిక్షణ పొంది, అక్కడే చిన్న చిన్న కథలు రాయటం నేర్చుకున్నానని, దీంతోనే సాఫ్ట్ మీడియా అకాడమీ లోని హెడ్. పుష్పవతి మరియు రైటర్ నటరాజన్ సహకారంతో కొన్ని పెద్ద సినిమా కథలను సొంతంగా రాసుకోవడం నేర్చుకున్నానని అన్నారు. అలానే తెలుగు సినీ రైటర్ అసోసియేషన్ ముఖ్యులు పరుచూరి గోపాలకృష్ణ చేతుల మీదుగా రైటర్ సర్టిఫికెట్ను కూడా తీసుకోవటం తనకెంతో ఆనందాన్ని కలిగించే విషయంగా చెప్పుకొచ్చారు. దీంతో తాను రాసిన కథలు కొంతమంది ప్రొడ్యూసర్లకు నచ్చటం, అలానే తన డైరెక్షన్ ఏ విధంగా ఉందో ఇండిపెండెంట్ ఫిల్మ్ ద్వారా తమకు చూపాలని కొంతమంది ప్రొడ్యూసర్స్ చెప్పటంతో, అదే విషయాన్ని ఛాలెంజ్గా తీసుకొని ఎస్.కె ఎంటర్టైన్మెంట్ బ్యానర్లో "షి" – ది గార్డియస్ అనే ఇండిపెండెంట్ ఫిల్మ్ కి దర్శకత్వం వహించి అందులో నటించిన హీరో తిరు, మరియు హీరోయిన్ ఐశ్వర్య, కెమెరామెన్ ధర్మవరపు రవి బ్రహ్మ తేజ ,అసిస్టెంట్ కెమెరామెన్ షామిని వాళ్ళందరి సహకారంతో తనకు మరిన్ని మెలకువలతో తన గురువుగారైన నటరాజన్ అన్ని విధాలుగా తమను ప్రోత్సహించి పగలు రాత్రి అనే తేడాలు లేకుండా సినిమా ప్రమోషన్ కోసం ఎంతో కష్టపడి సినిమాను దిగ్విజయంగా ముగించుకున్నట్లు, అలాగే ఆ సినిమా ప్రమోషన్ తో పాటు సినిమా షూటింగ్ పూర్తిచేసుకుని మార్చి 2025 ఆఖరి వారంలో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నదని, ఇందుకు అన్ని ఏర్పాటు కూడా పూర్తి చేస్తున్నామన్నారు. అంతేకాకుండా సినిమా ప్రమోషన్ కోసం ఇప్పటికే బ్యానర్లు స్క్రీన్లు ఏర్పాటు చేసి అందరి మన్ననలు కూడా పొందుతున్నామన్నారు. అంతేకాకుండా తనకు ఇంత మంచి అవకాశాన్ని అందించటంలో ప్రోత్సహించిన వారందరికీ తాను రుణపడి ఉంటానని అన్నారు.


**తల్లిదండ్రుల ప్రోత్సాహంతోనే...నా సినిమా రంగ ప్రవేశం**

తాను ఓ సామాన్య కుటుంబంలో జన్మించి తనకు ఆసక్తి ఉన్న రంగంలో తనకు ఇష్టం వచ్చిన విధంగా ముందుకు పోయేందుకు తన తల్లిదండ్రుల ప్రోత్సాహం సహకారమే తనకు అండ అని... తల్లిదండ్రుల సహకారం ఉంటే ఎవరైనా దేన్నైనా సాధించవచ్చునని యువ నూతన డైరెక్టర్ పి.హసన్ భాష అన్నారు. తనను తన తల్లిదండ్రులు ఎంతగానో ప్రోత్సహించారని వారి ప్రోత్సాహంతోనే తాను గతంలో స్పోర్ట్స్ లోనూ, ప్రస్తుతం సినిమా రంగంలోనూ ఆసక్తి పెంచుకున్నానని అన్నారు. అంతేకాకుండా ప్రస్తుతం ఉన్న సమాజంలో నేటి యువత కూడా తన తల్లిదండ్రులు చెప్పే విషయాలను పాటిస్తూ తమ ఆసక్తి ఉన్న రంగంలో ముందుకు వెళ్లాలని యువతకు స్ఫూర్తినిచ్చారు.

## పింగలి శ్రీపాల్ రెడ్డి గెలుపుతోనే సమస్యల పరిష్కారం

**-మండల అధ్యక్షుడు మోహన్ నాయక్**

**మహబూబాబాద్ ఫిబ్రవరి 24 సూర్య న్యూస్:** ఈ నెల 27 తేదీన జరిగే నల్గొండ,ఖమ్మం, వరంగల్ నియోజకవర్గ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పిఆర్ టియు టిఎస్ అభ్యర్థి



శ్రీపాల్ రెడ్డి ని అత్యధిక మెజార్టీ తో గెలిపించాలని పిఆర్ టియు మండల అధ్యక్షుడు మోహన్ నాయక్ అన్నారు.మీ అమూల్యమైన ఓటును సీరియల్ నెంబర్ 16 లో పింగలి శ్రీపాల్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఓటర్ల ను అభ్యర్థించారు.పాల్ రెడ్డి ని గెలిపిస్తే ఈ ఆరు హామీలను నెరవేరుస్తారని ఆ హామీలు సీపీఎస్ రద్దు,2003 ఉపాధ్యాయులకు ఒపీఎస్ వర్తింపు,మంచి ఫిట్మెంట్ తో కూడిన పీఆర్సీ,క్వార్టర్లీ ప్రమోషన్లు,ఏకీకృత సర్వీస్ నిబంధనలు,ఉపాధ్యాయ అధ్యాపకులు, కాంట్రాక్టు టీచర్లకు నూతన హెల్త్ కార్డులు, కేజీబీవీ,ఆశ్రమ,ట్రైబల్,సింగరేణి పాఠశాలల,కాంట్రాక్టు ఉపాధ్యాయులకు పే స్కేల్స్,మోడల్, గురుకుల, ఎయిడెడ్ ఉపాధ్యాయులకు 010 పద్దు ద్వారా వేతనాలు, టైం టేబుల్ మార్పు వంటి హామీల అమలుకై కృషి చేస్తారని వారు అన్నారు.

## ఈఎంసీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో

# బైబిల్స్ పంపిణీ

**ఉదయగిరి ఫిబ్రవరి 24 సూర్య న్యూస్** మండల పరిధిలోని ఎడ్నమ్మ మెమోరియల్ క్రిస్టియన్ ఫౌండేషన్ వారు ఆదివారం ఉదయగిరి మండలం మాసాయిపేట గ్రామంలో ఉన్న తెలుగు బాప్టిస్ట్ చర్చి లో బైబిల్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఈఎంసీ ఫౌండేషన్ కార్యనిర్వాహకులు పి ఎడ్వర్డ్ మాట్లాడుతూ, స్థానిక సంఘ కాపరి అబ్రహం లింకన్ మాసాయిపేట సంఘస్తులకు బైబిల్స్ కావాలని తెలిపారని, ఆయన అందించిన సమాచారం మేరకు ఈరోజు బైబిల్స్ పంపిణీ చేశామని అన్నారు. కాబట్టి అనుదినం ప్రతి ఒక్కరు చక్కగా బైబిలు చదవాలని, దేవుని ఆశీర్వాదాలు పొందుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాస్టర్ అబ్రహం లింకన్, పి ఎడ్వర్డ్, సంఘస్తులు, మరియు తదితరులు పాల్గొన్నారు.



# కల్తీమయం.. తింటే రోగాలు ఖాయం..!

### రోడ్ల పక్కన ఇష్టారాజ్యంగా వ్యాపారాలు ... కుళ్ళిన మాంసం, నిల్వ ఉంచిన ఆహార పదార్థాలు

### కల్తీ నూనెలను వినియోగిస్తున్న డాబాలు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు, హోటల్... అధికారుల పర్యవేక్షణ కరువు..!

**మణుగూరు ఫిబ్రవరి 19 సూర్య న్యూస్:**

రోడ్డు పక్కన వేడివేడిగా వేస్తున్న చికెన్ పకోడీ నోరూరిస్తుంటే.. మరోపక్క ఘుమఘుమలాడే బిర్యానీ తినాలని జిహ్వ



లాగేస్తుంది. రోడ్డు పక్కన వేస్తున్న పకోడీ, బజ్జీలు, న్యూడిల్స్, పానీపూరీ తదితర ఫాస్ట్ ఫుడ్ సెంటర్లతో పాటు డాబాలు, హోటళ్ళు, తినుబండారాల దుకాణాల్లో నిబంధనలు పాటించకపోవడంతో పాటు కుళ్ళిన మాంసం నిల్వ ఉంచిన పదార్థాలు వినియోగించిన వంట నూనెలను మార్చి మార్చి వినియోగిస్తుండడం వలన ప్రజలు అనారోగ్యాల బారిన పడుతున్నారు. ఆ ఘుమఘుమల వెనుక నాసిరకం మసాలాలు, కలర్ ఫుల్ రసాయనాలు, రంగులతో ఆకట్టుకునేలా కనిపించే తినిబండారాలు విక్రయించే వారి సంఖ్య పట్టణంలో పెరుగుతోంది. వాడిన వంట నూనెలను మళ్ళీ మళ్ళీ వాడటం, అపరిశుభ్రత నిల్వ ఉంచిన మాంసం వినియోగంతో క్యాన్సర్ బారిన పడుతున్న వారి సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది.

**పుట్టగొడుగుల్లా బిర్యానీ పాయింట్లు:-** దినదినాభివృద్ధి చెందుతున్న మణుగూరు పట్టణంలో ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు, డాబాలు, హోటళ్లు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నా.. వాటి ఆహార ప్రమాణాలు, ఇతర పర్యవేక్షణలో మాత్రం అధికారులు



శ్రద్ధచూపి తనిఖీలు నిర్వహించిన దాఖలాలు లేవు. పౌష్టికరమైన నాణ్యత ప్రమాణాలను పరిగణలోకి తీసుకొని హోటళ్లను, డాబాలు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లను నడిపేందుకు అనుమతులు తీసుకోవాల్సిన నిర్వాహకులు నాణ్యత ప్రమాణాలను గాలికి వదిలేసి ఇష్టానుసారంగా రోజుల తరబడి నిల్వ ఉంచిన పదార్థాలు, కుళ్ళిన మాంసం, ఆహార పదార్థాలతో హోటళ్లను, డాబాలు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లను నడుపుతూ ప్రజల ఆరోగ్యాలతో చెలగాటం ఆడుతున్నారు. ముఖ్యంగా వాడిన నూనెను మరలా వాడుతుండడంతో వాటిని తిన్న వారు ప్రాణాంతకమైన వ్యాధులతో పాటు క్యాన్సర్ రోగాల భారీనపడుతున్నారు. దీనికి తోడు రోడ్డు పక్కనే దుమ్మూ, ధూళి వ్యాపిస్తున్న తినుబండారాలను విక్రయిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు.

**అధికారుల పర్యవేక్షణ ఎక్కడ..?...** పట్టణంలో కొకొల్లులుగా వెలుస్తున్న ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు, డాబాలు, హోటళ్లు, రోడ్డు పక్కన దుకాణాలతో ప్రజల ఆరోగ్యానికి ముప్పు ఏర్పడుతుంది. పట్టణంలో అధికశాతం రోడ్ల ప్రక్కన,




మురుగునీటి కాలువ సమీపాల్లో హోటళ్లు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు నిర్వహిస్తున్నారు. హోటళ్లు, డాబాలు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లను తనిఖీలు చేసి ఆహార పదార్థాల నాణ్యత,మాంసం నిల్వలు, వంటనూనెలతో పాటు ఇతర వాటిని పరిశీలించాల్సిన అధికారులు పట్టించు కోకపోతుండడంతో నిర్వాహుకులు ఇష్టారాజ్యంగా రెచ్చిపోతున్నారు. నిబంధనలు పాటించని వారిపై చర్యలుతీసుకోవాల్సిన ఫుడ్ ఇన్స్పెక్టర్లు ఆ దిశగా చర్యలు తీసుకోవడంలేదు. నామమాత్రపు తనిఖీలు నిర్వహించి మాముళ్లు తీసుకుని వదిలేస్తున్నారన్న విమర్శలుసైతం ఉన్నాయి. ఇకనైనా అధికారులు స్పందించి వ్యాపారులపై చర్యలు తీసుకోవడంతో పాటు డాబాలు, హోటళ్లు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లపై ముమ్మరంగాతనిఖీలు చేయాలని భోజన ప్రియులు, పట్టణ ప్రజలు కోరుతున్నారు.

# శీనన్న ఆశీస్సులతో ఎస్ సి సెల్

**వైయస్ఆర్‌సిపి పశ్చిమ ఎస్ సి సెల్ అధ్యక్షుడిగా నియమితులైన గంపల నవీన్**

**విజయవాడ ఫిబ్రవరి 24 సూర్య న్యూస్** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పశ్చిమ నియోజకవర్గ ఎస్ సి సెల్ అధ్యక్షుడిగా గంపల నవీన్, ఇటీవల నియమించిన సంగతి తెలిసిందే. ఈ మేరకు ఎస్ సి సెల్ నాయకులతో కలిసి నేడు వన్ టౌన్ బ్రాహ్మణ వీధిలోని మాజీమంత్రి కార్యాలయం లో పశ్చిమ నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ అయిన వెలంపల్లి శ్రీనివాసరావు ని మర్యాద పూర్వకంగా కలిసి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా వెల్లంపల్లి శ్రీనివాసరావు, పశ్చిమ ఎస్ సి సెల్ అధ్యక్షులు గంపల నవీన్ ని శాలువాతో సత్కరించి అభినందనలు తెలియచేసారు .పార్టీ బలోపేతానికి కృషి చేయాలని నేటి యువత పార్టీకి ఎంతో బలమని రానున్న రోజుల్లో వైఎస్ఆర్సిపి అధికారంలోకి వస్తుందని యువతకే పెద్దపేట వేసేందుకు జగనన్న ఆసక్తిగా ఉన్నాడని ఈ సందర్భంగా ఆయన యువతకి పిలుపునిచ్చారు.. ఈ కార్యక్రమంలో వై ఎస్ ఆర్ సి పి కార్పొరేటర్ సీరం సెట్టి పూర్ణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దాసి జయప్రకాష్ కెనడి, ఎన్టీఆర్ జిల్లా వైకాపా అధికార ప్రతినిధి పొదిలి చంటి బాబు,నగర ఎస్ సి సెల్ అధ్యక్షుడు బూదాల శ్రీనివాసరావు, గోమతోటి వినోద్ పాల్,రేవుల గడ్డ విజయ్ కుమార్, కరీం తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## పిల్లలు ఆరోగ్యంగా ఉండే
# అలవాట్లను నేర్పాలి

**మండల విద్యాధికారి సావిత్రి, సూపర్వైజర్ ప్రసున**

**రాయలసీమ కోఆర్డినేటర్ ఫిబ్రవరి 24 సూర్య న్యూస్** పిల్లలు చిన్నతనం నుండే ఆరోగ్యంగా ఉండే అలవాట్లను నేర్పించాలని మండల విద్యాధికారి సావిత్రి, ఐసిడిఎస్ సూపర్వైజర్ ప్రసూన పేర్కొన్నారు. సోమవారం చిప్పగిరి జడ్పీహెచ్ హైస్కూల్లో ఎఫ్ ఎల్ ఎన్ జ్ఞాన జ్యోతి శిక్షణ కార్యక్రమంలో భాగంగా ఐదవరోజు మండలంలోని అంగన్వాడి టీచర్లకు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన గర్భవతి వేడుక, అన్నప్రాసన, పోషణ వేడుక, ప్రీ స్కూల్ యాక్టివిటీస్, ప్రజా ఆరోగ్య కార్యక్రమం అనే ఐదు అంశాలపై తరగతులను నిర్వహించారు. గర్భవతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వారి కుటుంబ సభ్యులు ముందుగానే జాగ్రత్తపడి ఆసుపత్రిలో కాన్పులు అయ్యే విధంగా చర్యలు, గర్భవతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఆహారం అలవాట్లు, పోషణ పెంపకంలో తీసుకోవాల్సిన అంశాలు, ప్రీస్కూల్ యాక్టివిటీస్ లో పిల్లలు ఉత్సాహంతో చదువుపట్ల శ్రద్ధతో నిర్వహించే అంశాలపై వివరించారు. అలాగే ఐసిడిఎస్ సూపర్వైజర్ ప్రసూన ను మండలంలోని అంగన్వాడీ టీచర్లు గర్భవతి వేడుక ను నిర్వహించారు. అలాగే ఆటలు పాటలు, సాంస్కృతిక కార్యక్రమాలు, యోగ కార్యక్రమాలు టీచర్ల ద్వారా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు భారతి, నాగమణి, జ్ఞానేశ్వరి, తో పాటు మండలంలోనిఅంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.





# దిగువపల్లిలో దారుణ హత్య




**లింగాల ఫిబ్రవరి 24 సూర్య న్యూస్** నియోజకవర్గంలోని లింగాల మండలం పరిధిలోని దిగువపల్లి గ్రామంలో సోమవారం మధ్యాహ్నం కొప్పూరు గంగిరెడ్డి(73) పని నిమిత్తం పొలానికి వెళ్లిన గంగిరెడ్డి నీ అరటి తోటలో గుర్తు తెలియని వ్యక్తులు వేట కొడవళ్లతో అతి కిరాతకంగా నరికిచంపారు, విషయం తెలిసిన వెంటనే లింగాల మండలం ఎస్సై మధుసూదన్ రావు ఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది ఎస్సై తెలిపారు.

## సులేకేరి నుంచి హాల్వి వరకు పాడైపోయిన రోడ్డును
# కొత్త రోడ్డు వేయాలి

**వాహనాలు నడపాలంటే ఇబ్బంది**

**ఆటోలోనే మహిళలు ప్రసవించవలసిన పరిస్థితులు ఉన్నాయి**

**కౌతాళం ఫిబ్రవరి 24 సూర్య న్యూస్:** మండలంలో మారుమూల ప్రాంతాలకు వెళ్లే రహదారులన్నీ అధ్వానంగా మారాయి. సులేకేరి నుంచి హాల్వి ఈ రోడ్లలో ప్రయాణించాలంటే భయపడే పరిస్థితి నెలకొంది, ఆ రహదారిలో ప్రయాణం అంత ఈజీ కాదు అంటూ సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు కే మల్లయ్య అన్నారు. కూటమి ప్రభుత్వం పదేపదే రోడ్లన్నీ సంక్రాంతి పండుగలోపు ఏ రోడ్డు కూడా గుంతలు లేకుండా చూసుకుంటామని ప్రగల్బాలు పలికినారు.మండలంలో రోడ్లన్నీ అధ్వానంగా తయారైనాయని ఆయన అన్నారు. సులేకేరి నుంచి హాల్వి కి 8 కిలోమీటర్లు ప్రయాణించాలంటే ప్రమాదాలను కొని తెచ్చుకోవడం అని ఆయన అన్నారు. ఈ రోడ్డు గుండా పెద్దపెద్ద ఇసుక టిప్పర్లు తిరగడం వల్ల మొత్తం రోడ్డంతా డ్యామేజ్ అయి పనికి రాకుండా పోయినది. గతంలో కౌతాళం నుంచి సులేకేరి వరకు తారు రోడ్డు వేసి వదిలినారు. ఇదే రోడ్డులో ప్యాచ్ వర్క్ గుంతలు పూడ్చినారు. కానీ సులేకేరి నుంచి హాల్వి వరకు రోడ్డు మొత్తం డ్యామేజ్ అయిపోయి నడవడానికి ఇబ్బందికరంగా మారినది అందుకు కొత్తగా రోడ్డు వేయాలని డిమాండ్ చేస్తున్నాం. సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు కే మల్లయ్య మండల నాయకులు ఉలిగయ్య, సోమేశ్ ,ఈరన్న తదితరులు సులేకేరి నుంచి హా ల్వివరకు రోడ్డును పరిశీలన చేయడం అయినది .అందుకు కూటమి నాయకులు అధికారులు వెంటనే స్పందించి రోడ్డు వేయాలని సిపిఎం పార్టీగా డిమాండ్ చేస్తున్నాం.



# అదనపు రుసుం వసూలు చేస్తే చర్యలు

**ఫిర్యాదులు రుజువైతే ఏజెన్సీ లైసెన్సులు రద్దు చేస్తాం...జిల్లా పౌరసరఫరాల అధికారి వి. పార్వతి**

**మచిలీపట్నం ఫిబ్రవరి 24 సూర్య న్యూస్ :** దీపం-2 పథకం ద్వారా లబ్ధిదారులకు అందిస్తున్న ఉచిత గ్యాస్ సిలిండర్లకు లబ్ధిదారుల నుండి అదనంగా నగదు వసూలు ఫిర్యాదులు రుజువైతే గ్యాస్ ఏజెన్సీల లైసెన్సులు రద్దు చేయటం జరుగుతుందని జిల్లా పౌరసరఫరాల అధికారి వి. పార్వతి అన్నారు. దీపం-2 పథకం అమలు, ఐవీఆర్ఎస్ సర్వే నివేదికలు, ప్రజల నుండి ఫిర్యాదులు తీసుకుంటున్న చర్యలపై సోమవారం కలెక్టరేట్ గ్రీవెన్స్ హాల్లో సమావేశం నిర్వహించారు. పౌర సరఫరాలు, లీగల్ మెట్రాలజీ శాఖల అధికారులతో పాటు గ్యాస్ కంపెనీ దారులు, ఎల్పిజి డీలర్లు ఈ సమావేశానికి హాజరయ్యారు. సమావేశంలో డి ఎస్ఓ మాట్లాడుతూప్రతిష్టాత్మకంగా ప్రారంభించబడి రాష్ట్రవ్యాప్తంగా విజయవంతంగా అమలవుతున్న దీపం-2 పథకము ద్వారా అర్హులైన ప్రతి వినియోగదారునికి సంవత్సరానికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లను పంపిణీ చేస్తున్న విషయం అందరికీ తెలిసిందే అన్నారు. ఈ పథకంలో భాగంగా ఇప్పటికే జిల్లాలో 3.42 లక్షల గ్యాస్ వినియోగదారులకు ఉచితముగా అందచేయడం జరుగుతుందన్నారు. ఎల్పిజి డెలివరీ బాయ్స్ వినియోగదారుల ఇంటి వద్ద సిలిండర్లను సరఫరా చేసే సమయంలో వినియోగదారుల నుండి నిర్ణీత మొత్తం కంటే అదనపు ఛార్జీలు వసూలు చేస్తున్నారని, ముఖ్యమంత్రి కార్యాలయానికి ఫిర్యాదులు అందుతున్నా యన్నారు. గ్యాస్ డెలివరీ బాయ్స్, గ్యాస్ సిలిండర్లను తూకం వేసి లబ్దిదారుల ఇంటి వద్ద అందచేయాలని, ఎట్టి పరిస్థితులలోనూ గ్యాస్ వినియోగదారుల రశీదులో ముద్రించిన ధరకన్నా అదనపు సొమ్ము వసూలు చేయరాదని, అలా అదనపు వసూలు చేసినట్లు ఫిర్యాదులు వస్తే సంబంధిత గ్యాస్ డెలివరీ బాయ్స్ , పంపిణీదారుల పై చట్ట ప్రకారం తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, అటువంటి గ్యాస్ పంపిణీ ఏజన్సీలను బ్లాక్ లిస్టులో పెట్టి వారి లైసెన్సులను రద్దు చెయ్యడం జరుగుతుందని హెచ్చరించారు. గ్యాస్ వినియోగదారులు, వారికిచ్చిన రశీదులో ముద్రించిన ధరకన్నా అదనంగా డబ్బు చెల్లించాల్సిన అవసరం లేదని, ఆ విధముగా కాకుండా లబ్దిదారుల నుండి గ్యాస్ ఏజన్సీలు అదనంగా డబ్బులు వసూలు చేసినట్లయితే, వినియోగదారుడు సంబంధిత ఆయిల్ మార్కెటింగ్ కంపెనీ సేల్స్ అధికారికి, మండల తహాశీల్దార్/ పౌర సరఫరాల ఉప తహాశీల్దార్ లేదా జిల్లా పౌర సరఫరాల అధికారి వారికి ఫిర్యాదు చేయ వచ్చునని, లేదా టోల్ ఫ్రీ నెం. 1967 ద్వారా ఇంటిగ్రేటెడ్ కాల్ సెంటర్ కు కాల్ చేసి ఫిర్యాదు చేయవలసినదిగా కోరడం జరిగిందన్నారు. వినియోగదారులకు, ఎల్పిజి సిలిండర్లను ఎటువంటి ఆటంకం లేకుండా పంపిణీ చేయాలని, ఈ పథకములో ఎటువంటి అవక తవకలు జరిగినా గ్యాస్ డిస్ట్రిబ్యూటర్స్ ,డెలివరీ బాయ్స్ ఇరువురు పైన కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి వి. పార్వతి హెచ్చరించారు.సమావేశంలో తూనికలు కొలతల శాఖ అసిస్టెంట్ కంట్రోలర్ టి. రాజేంద్రప్రసాద్, జిల్లాలోని వివిధ గ్యాస్ కంపెనీ దారులు ఎల్‌పీజీ డీలర్ల పాల్గొన్నారు.




## బహుజన్ సమాజ్ పార్టీ
# కార్యాకర్తల సమావేశం

**హిందూపురం ఫిబ్రవరి 24సూర్య న్యూస్:** నియోజకవర్గ శాఖ ఆధ్వర్యంలో బీఎస్పీ ముఖ్య కార్యకర్తలు సమావేశం సోమవారం ఏర్పాటు చేసినారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా బిఎస్పి రాష్ట్ర కోఆర్డినేటర్ ఆర్జే మల్లికల్ , బిఎస్పి రాష్ట్ర కార్యదర్శులు శ్రీరాములు, కదిరి ఇర్ఫాన్ పాల్గొని మాట్లాడుతూ బీఎస్పీని బలోపేతం చేయడానికి కమిటీలు ఏర్పాటు చేసుకొని బూతు స్థాయి వరకు కమిటీలు ఏర్పాటు చేసుకుని పార్టీ పని వేగవంతం చేయాలని,ప్రజాసమస్యలపై పోరాడుతూ అను నిత్యం ప్రజలుతో సంబంధాలు కలిగి వుండి పార్టీ ని బలోపేతం చేయాలని కోరడమైనది. అలాగే మార్చి 10వ తేదీన విజయవాడ కేంద్రంలో నూతనంగా బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టిన బందెల గౌతమ్ కుమార్ నాయకత్వంలో జరిగే బిఎస్పీ సభను విజయవంతం చేయడానికి అందరూ కృషి చేయాలని కోరడమైనది. బిఎస్పి పని విధానం ద్వారా ప్రజలకు నమ్మకం కలిగించి ఇప్పుడున్న తెలుగుదేశం, వైఎస్ఆర్, జనసేన, బిజెపి పార్టీల మోసాలను ప్రజలకు తెలియపరిచిబహుజనులలైన ఎస్సీ, ఎస్టీ, బి సి మైనార్టీలకు రాజ్యాధికారం అందించే ఏకైక పార్టీ బీఎస్పీ కనుక బీఎస్పీని రాజ్యాధికారంలోకి తీసుకోవడానికి అందరూ కృషి చేయాలని బిఎస్పి అంబేద్కర్ మిషనరీ వర్క్ ను ముందుకు తీసుకెళ్తుందని అందులో మనమందరం భాగస్వాములు కావడం ఎంతో గర్వకారణంగా ఉందని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి హరికుమార్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు సుబ్బరాయప్ప, బిఎస్పీ సీనియర్ నాయకులు న్యాయవాది సత్యానందమూర్తి, హిందూపురం పట్టణ కమిటీ ఉపాధ్యక్షులు మౌలాలి, బాబు,చాంద్ భాషా,ఖలందర్, నియోజకవర్గ కార్యదర్శి చిరంజీవి, నాయకులు శ్రీనివాసులు గంగప్ప, నరసింహప్ప, గంగాధరప్ప, స్టూడియో గంగాధర్, రవికుమార్, ఆది,అంజన మూర్తి,బాలం గంగాధర్,ప్రేమ్ నాథ్ తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధి హామీ కూలీలకు వేతన బకాయిలు చెల్లించాలి:ఏఐవైఎఫ్

**నందవరం ఫిబ్రవరి 24 సూర్య న్యూస్:** ఉపాధి హామీ కూలీలకు వేతన బకాయిలు చెల్లించాలి.ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి రాజీవ్,మండల కార్యదర్శి నరసింహులు అన్నారు. సోమవారం నందవరం లో స్థానిక ఉపాధి కార్యాలయం లో ఈసి నూర్జహాన్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ. నందవరం మండలం లోని ఉపాధి హామీ కూలీలకు బకాయిపడ్డ కూలి డబ్బులు తక్షణమే చెలించాలని డిమాండ్ చేశారు. కూలీలకు న్యాయమైన సమ్మర్ అలెవెన్స్, గునపాం, పారలకు రుసుం చెల్లించాలని కోరారు.15 రోజులకు ఒక సారి పేమెంట్ చేయాలని, 200 పని పనిదినాలు కల్పించి, రోజుకు రూ.600 వేతనం చెల్లించాలని, పని ప్రదేశంలో నీడ, మంచినీళ్లు, పనిముట్లు సౌకర్యాలు కల్పించాలని కోరారు.పని కోసం కిలో మీటర్ల దూరం పంపుతున్నారని వేసవికాలం కాబట్టి ఎండలు బలపడుతున్నాయని, ఉపాధి కూలీలకు తాగునీరు సౌకర్యం కల్పించాలన్నారు. అలాగే ఇప్పటికైనా అధికారులు ఉపాధి హామీ పనుల మీద దృష్టి పెట్టి పూర్తిస్థాయిలో వలసలు నివారించాలని వారు డిమాండ్ చేశారు.



# ఆలయంలో ప్రత్యేక పూజలు

**పామిడి ఫిబ్రవరి 25 సూర్య న్యూస్** పట్టణంలో ఉన్నటువంటి శ్రీ భోగేశ్వర స్వామి దేవాలయంలో మాఘమాసం సందర్భంగా ఈవో కిష్టప్ప ప్రధానార్చకుడు రాము స్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేసి స్వామి వారిని పలు రకాల అభిషేకాలు పూలతో అలంకరిం చారు అనంతరం ఆలయ అధికారి మరియు భక్తాదులు మాట్లాడుతూ ఇక్కడ ఉన్నటువంటి శ్రీ భోగేశ్వర స్వామి దేవాలయంలో మాఘ మాసం సందర్భంగా ప్రతిరోజు ఏదో ఒక అలంకరణ చేసి స్వామివారిని అలంకరించుట ఆలవాయితీగా వస్తుంది ఇక్కడ ఉన్నటువంటి విగ్రహం శ్రీకృష్ణదేవరాయల కాలం నుండి ప్రసిద్ధిగాంచినది గనుక ఇక్కడ స్వామివారిని దర్శించుకునేందుకు ఆంధ్ర కర్ణాటక మహారాష్ట్ర రాష్ట్రాల నుండి భారీ ఎత్తున భక్తాలను తరలి వస్తుంటారని ప్రధాన అర్చకుడు తెలియజేశారు.



# బిటి రోడ్డు పనులు పూర్తి చెయ్యాలని సిపిఐ ఎమ్ఎల్ న్యూడెమోక్రసి ఆందోళన

**రోడ్డు పనులకు నిధులు మంజూరు కాకుంటే రోడ్డు ఎందుకు తవ్వారు**

**రోడ్డు పనుల జాప్యం వల్ల జనం ఇబ్బందులు....కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్ల యాక్సిడెంట్స్**

**మహబూబాబాద్ ఫిబ్రవరి 24 సూర్య న్యూస్:** చోక్లా తండా నుండి వెంకట్రాంపురం మీదుగా బయ్యారం మండల కేంద్రానికి వెళ్లే బీటీ రోడ్డు నిర్మాణ పనులను తక్షణమే చేపట్టాలని డిమాండ్ చేస్తూ సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.ఈ ధర్నాను ఉద్దేశించి సిపిఎంఎల్ న్యూ డెమోక్రసీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య,అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర కోశాధికారి నందిగిరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ బిటి రోడ్డు మంజూరై పనులు ప్రారంభించి సుమారుగా ఐదు నెలలు కావస్తున్నా నేటి వరకు రోడ్డుకు ఇరువైపుల మట్టి పనులు చేసి గతంలో ఉన్న బీటి రోడ్డుకు తొలగించారని ఆరోపిస్తున్నారు. రోడ్డుపై ఉన్న బీటీని తొలగించినందున రోడ్డుపై దొడ్డు కంకర ఉండడం వలన ప్రజలు వాహనదారులు బయ్యారం మండల కేంద్రానికి, మహబూబాబాద్ జిల్లా కేంద్రానికి నిత్యం అనేక పనుల మీద వెళ్తున్న సందర్భంలో వాహనదారులకు బాట సారులకు రోడ్డు ప్రమాదాలను కొని తెచ్చుకోవడం అవుతుం దని మండి పడుతున్నారు.ప్రభుత్వ అధికారులు జోక్యం చేసుకొని వెంటనే బీటీ రోడ్డు పనులను ప్రారంభించి పనులను పూర్తి చేయవలసిందిగా వారు డిమాండ్ చేశారు.పనుల జాప్యం చేయడం వలన జరిగే ప్రమాదాలకు,యాక్సిడెంట్లకు ప్రభుత్వ అధికారులు కాంట్రాక్టర్లే బాధ్యత వహించాల్సిన అవసరం ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు ఎం,యాకన్న,తుడం వీరభద్రం, రాకేష్,డివిజన్ నాయకులు రామగిరి బిక్షం.రామచంద్ర మురళి ఏపూరి వీరభద్రం.బొల్లం సోమక్క. గుడిబోయిన రమేష్ గుగులోత్ భద్ర, టి.హుస్సేన్,చందు శోభన్,గోగుల సాయి అజ్మీర రాజు,రాము,ఎల్ హర్సింగ్, కొత్త సికేస్, గుగ్గులోతు రామారావు తదితరులు పాల్గొన్నారు.



**రోడ్డు పనులపై గుత్తేదారుడు రాజకీయ కక్షేనా..?** 2023 అక్టోబర్ నవంబర్ మాసంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం చోక్లా తండ నుంచి బయ్యారం బస్టాండ్ సెంటర్ వరకు బిటి రోడ్డు పనులకు నిధులు మంజూరు అయ్యాయని అప్పటి మంత్రి అనుకూల వర్గ కాంట్రాక్టర్ రోడ్డు పనులు దక్కించుకొని ఎన్నికల ముందు హడావుడిగా మాజి గిరిజన శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్,మాజీ ఎమ్మెల్యే హరిప్రియ శంకుస్థాపనలు చేశారు.రోడ్డు పనులు ప్రారంబించిన గుత్తే దారులు బిఆర్ ఎస్ పార్టీ కి అనుకూలంగా ఉండటంతో పనులు ప్రారంభించి నెలల తరబడి అవుతున్నా.. చేసిన పనులకు బిల్లులు రాక పోవడంతో పనులు నత్త నడకన పనులు చేస్తున్నట్లు సమాచారం. దీనితో మండలంలో బిల్లులు రాకుంటే మంచిగా ఉన్న బీటిని తొలగించి పనులు ఎందుకు చేయవలసి వచ్చిందని ఆ రోడ్డుపై ప్రయాణిస్తున్న వాహన దారులు కాంట్రాక్టర్ పై మండి పడుతున్నారు. రోడ్డు పనుల్లో కాంగ్రెస్ సర్కార్ పై రాజకీయ కక్షే నా అని , పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.దీనిపై ఆర్ అండ్ బి ఈఈ భీమా నాయక్ రోడ్డు పనులపై ఫోన్ లో వివరణ కోరగా సదరు కాంట్రాక్టర్ పనులు పూర్తి చేసిన తరువాత బిల్లు లు ఇస్తారని, గుత్తేదారుడు పనులకు క్రషర్ మిషన్ ల వారు స్ట్రైక్ లో ఉండటంతో పనుల జాప్యం అవుతుందని, ట్రాఫిక్ కు ఇబ్బంది లేకుండా వాటర్ క్యూ రింగ్ చేసి, కంకర లేవకుండా రోలింగ్ మిషన్ తో సరి చేస్తామని అన్నారు.



EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

## ఆపద సమయంలో మానవత్వంతో
# ఆదుకున్న మానవత

**దేవరపల్లి ఫిబ్రవరి 24 సూర్య న్యూస్** జంగారెడ్డి గూడెం మండలం నాగుల గూడెం గ్రామానికి చెందిన గుల్లా వరప్రసాద్ తండ్రి శీను అనారోగ్యంతో రాజమహేంద్రవరం



ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించినాడు వారి స్వగ్రామం నాగుల గూడెం మృతదేహాన్ని తీసుకుని వెళ్ళుటకు అంబులెన్స్ వారు 20 వేల రూపాయలు చార్జి అవుతాది అని తెలియజేసినారు వారు మాకు అంత ఆర్థిక సోమత లేదు అని తెలియజేసి వారి కుటుంబ సభ్యులు ద్వారా గోపాలపురం నియోజకవర్గ శాసనసభ్యులు మద్దిపాటి వెంకటరాజు క్యాంపు కార్యాలయం కార్యదర్శి తాడేపల్లి ప్రసాద్ కి తెలియజేయగా దేవరపల్లి మండలం మానవత కన్వీనర్ బలుసు సత్యనారాయణ కు తెలియజేసి నారు వెంటనే రాజమహేంద్రవరం మానవత స్వచ్ఛంద సేవ సంస్థ శాంతి రథం ద్వారా రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రి నుండి జంగారెడ్డిగూడెం మండలం నాగుల గూడెం నకు మృతదేహాన్ని తరలించినారు ఈ సందర్భంగా మృతుని కుటుంబ సభ్యులు దిక్కుతోచని స్థితిలో మరియు ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది మృతదేహాన్ని వెంటనే తీసుకుని వెళ్లాలి అని తెలియజేసిన సమయంలో మరియు ఆపదలో ఉన్న మాకు మానవతా సంస్థ ఆదుకుందని ధన్యవాదాలు తెలియజేసిన నారు మరియు స్థానిక గ్రామ పెద్దలు, నాయకులు మానవత బలుసు సత్యనారాయణకు ధన్యవాదాలు తెలియజేసినారు.

## అదానీ ఫౌండేషన్ మెగా ఆరోగ్య శిబిరానికి
# విశేష స్పందన

**కలెక్టరేట్‌లో ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ఆనంద్**

**నెల్లూరు ఫిబ్రవరి 24 సూర్య న్యూస్** నెల్లూరు కలెక్టర్ కార్యాలయంలో అదానీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా ఆరోగ్య శిబిరానికి విశేష స్పందన లభించింది.







సోమవారం ఉదయం కార్పొరేట్ సామాజిక బాధ్యత (సిఎస్ఆర్)లో భాగంగా అదానీ ఫౌండేషన్, అదానీ కృష్ణపట్నం పోర్ట్ లిమిటెడ్ వారు ఏర్పాటుచేసిన వైద్యశిబిరాన్ని జిల్లా కలెక్టర్ ఆనంద్ ప్రారంభించారు. ప్రతి సోమవారం నెల్లూరు కలెక్టర్ కార్యాలయాన్ని సందర్శిస్తున్న వందలాదిమంది ప్రజలు ఈ వైద్యశిబిరాన్ని సద్వినియోగం చేసుకున్నారు. మెగా ఆరోగ్య శిబిరంలో వైద్య పరీక్షలు చేయించుకుని ఉచితంగా మందులు పొందారు. సోమవారం ఉదయం నుండి సాయంత్రం వరకు నిర్వహించిన వైద్యశిబిరంలో ప్రజలు, కలెక్టరేట్ కార్యాలయ ఉద్యోగులు, జర్నలిస్టులకు అపోలో ఆసుపత్రి వైద్యుల బృందం వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా మంచి ఉద్దేశ్యంతో ప్రజల కోసం ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించిన అదానీ ఫౌండేషన్‌ను జిల్లా కలెక్టర్ ఆనంద్ అభినందించారు. అదానీ కృష్ణపట్నం పోర్టు సీఈఓ జగదీష్ పటేల్ నాయకత్వంలో, నెల్లూరు జిల్లాలో ప్రజలకు ఆరోగ్య సంరక్షణను అందించేందుకు తీసుకున్న చర్యలను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో విజయ్ కుమార్, కార్పొరేట్ వ్యవహారాల అధిపతి కె.ఎం. రామ్, హెచ్ ఆర్ అడ్మిన్ అధిపతి అనురాగ్ ద్వివేది, భద్రత పర్యావరణ విభాగ అధిపతి కౌశల్ సింగ్, డాక్టర్ సుహర్షన్ రెడ్డి, రవీంద్ర టి., అరుణ్ టి , షేక్ షాహుల్ హమీద్, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

## దళిత నాయకుల సంఘాల పేరుతో
# భూములు కబ్జాకు ప్రయత్నం

**దళిత నాయకులు సంఘాల పేరుతో భూముల ఆక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు**
**మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ జానకిరామ్**


**చిన్నగొట్టిగల్లు ఫిబ్రవరి 24 సూర్య న్యూస్** దళిత నాయకులు మని సంఘాల పేరుతో భూములు కబ్జాకు ప్రయత్నిస్తున్నట్లు కందుకూరి వాళ్ల పల్లె గ్రామస్తులు ఆరోపిస్తూ



మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ జానకి రామ్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ చిగరాల చెరువు హరిజనవాడ దళిత నాయకుల సంఘాల పేరుతో కందుకూరి వారి పల్లె చెందిన భూముల పక్కన ఉన్న పొలాలను అక్రమనకు పాల్పడుతున్నారని వారు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా దళిత సంఘాల నాయకుల పేరుతో కందుకూరి వారి పల్లె గ్రామస్తుల రైతుల నుంచి డబ్బులు పెద్ద మొత్తంలో డిమాండ్ చేయడంతో రైతులు ఏకమై మండల రెవెన్యూ అధికారులకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ జానకిరామ్ మాట్లాడుతూ దళిత సంఘాల నాయకులు మండల రెవెన్యూ సిబ్బందిపై అవినీతి ఆరోపణలు చేస్తున్నట్లు రెవెన్యూ అధికారుల దృష్టికి వచ్చిందని అలాంటి వారిపై విచారించి కఠిన చర్యలే కాకుండా పోలీసులు కేసులు కూడా నమోదు చేస్తామని మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ జానకిరామ్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కందుకూరు లక్ష్మీదేవి కె వెంకటరత్నం కృష్ణమూర్తి గురుస్వామి మండల మైనారిటీ నాయకుడు చోటా మస్తాన్ బెల్లంకొండ రమణ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ధృవీకరించని లోన్ యాప్స్ తో తస్మాత్ జాగ్రత్త: జిల్లాఎస్పీ

**మచిలీపట్నం ఫిబ్రవరి 24 సూర్య న్యూస్** బ్యాక్ గ్రౌండ్ వెరిఫికేషన్ లేకపోయినా, సిబిల్ స్కోర్ లేకపోయినా లోన్ ఇస్తామంటూ ఆకర్షిస్తారు. అలా వచ్చిన వాటిని నమ్మి




మోసగాళ్లు పంపి యాప్ ఇన్స్టాల్ చేస్తే మీకు ఇబ్బందులు తప్పవు వ్యక్తిగత సమాచారం దోచేస్తారు తిరిగి మిమ్మల్ని బెదిరించి మీ వద్ద నుండి భారీ మొత్తంలో డిమాండ్ చేస్తారు. వెరిఫై చేయని ఆన్లైన్ రుణ యాప్లను ప్లే స్టోర్ నుండి డౌన్లోడ్ చేయవద్దు. గుర్తుంచుకోండి మీ భద్రత శ్రేయస్సు చాలా ముఖ్యమైనది. సైబర్ నేరానికి గురైనప్పుడు సహాయం కోసం 1930 నెంబర్ ను సంప్రదించండి.

## మున్సిపల్ కౌన్సిల్ సమావేశానికి
# మీడియా అక్రిడేషన్ ఉంటే కూర్చోండి

**లేదంటే బయటికి వెళ్ళండి అంటూ హుకం జారీ చేసిన..మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ గౌడ్**

**డోన్ ఫిబ్రవరి 24 సూర్య న్యూస్ :** పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం నందు సోమవారం కమిషనర్ ప్రసాద్ గౌడ్,చైర్మన్ సప్తశైల రాజేష్ ల అధ్యక్షతన మున్సిపల్ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ మున్సిపల్ కౌన్సిల్ డోన్ మున్సిపాలిటీ కౌన్సిలర్లు, కో ఆప్షన్ నెంబర్లు హాజరయ్యారు. డోన్ మున్సిపాలిటీకి సంబంధించిన ప్రజల యొక్క సమస్యలను తీర్చుటకై ఏర్పాటు చేసే బడ్జెట్ ఎంత కౌన్సిలర్లు వారి వార్డుల యొక్క సమస్యలను తీర్చుటకు ఎంత బడ్జెట్ అడుగుతారు అని తెలుసుకొనుటకు కొందరు మీడియా సోదరులు హాజరయ్యారు. కానీ ఈ విషయాలు బయటికి వెళ్లకూడదని ఉద్దేశంతో మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ గౌడ్ ఈ సమావేశానికి అక్రిడేషన్ ఉన్న మీడియా సోదరులు మాత్రమే హాజరై లోపల ఉండాలని అక్రిడేషన్ లేని మీడియా మిత్రులు బయటకి వెళ్లాలని ఏమైనా సమాచారం ఉంటే మేము బయటకు వచ్చి చెబుతామని తెలియజేయడం ప్రభుత్వ



కార్యాలయాలలో మీడియా అక్రిడేషన్లకు ఎంత ప్రాముఖ్యత ఉందో అర్థమవుతుంది అక్రిడేషన్ లేని విలేకరులకు మీడియా వృత్తిలో కొనసాగకూడదు అనేలా ప్రభుత్వ అధికారులు వ్యవహరిస్తుండడం గమనార్హం. నిరంతరం ప్రజలకు



అధికారులకు వారిదుల పనిచేసే విలేకరులకు కనీస గౌరవమైన ఇవ్వాలని కొందరు మేధావులు వాపోతున్నారు.

## మంత్రాలయం లో డ్రైనేజీ అపరిశుభ్రత నిర్మూలన కొరకు
# శ్రీ మఠం మేనేజర్ వ్యాసరాజు ఆచారి గారికి వినతి పత్రం

**అఖిల భారత యువజన సమైఖ్యా మండల కార్యదర్శి ఎం. రాజు డిమాండ్**

**మంత్రాలయం ఫిబ్రవరి 24 సూర్య న్యూస్** మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర సర్కిల్ కు అతి సమీపాన ఉన్నటువంటి పాత ఆర్ అండ్ బి (%= ఖఅం దీ%)(రహదారులు మరియు



భవనాల శాఖ ) గెస్ట్ హౌస్ ఖాళీ మైదానంలో శ్రీ మఠానికి చెందినటు వంటి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉంది. భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ పైకి ఉప్పొంగే నదిలాగా ప్రవహిస్తుంది. ఈ డ్రైనేజీ మురుగునీరు విపరీతంగా పెరగడం వలన అనునిత్యం ప్రజలు సంచారం అధికంగా ఉండడం మూలాన అపరిశుభ్ర నీటి వలన దుర్వాసన వెదజల్లడం వలన ముక్కున వేలు వేసుకొని తిరిగే పరిస్థితి, ప్రధాన రహదారికి ఎడమవైపున టిఫిన్ సెంటర్లు ఉండి అల్పాహార ప్రియులకు ఇబ్బందికరంగాను, అదేవిధంగా ఆటో కార్మికులు ఆటోలు నిలుపుకునే స్థలం కావడం వలన ప్రజలు, మరియు ప్రయాణికులు, భక్తులకు తీవ్రమైన ఇబ్బంది నకు గురిచేస్తుంది అని ఆవేదన వ్యక్తం చేశారు . ఆ నీరు పై దోమలు విపరీతంగా పెరిగి మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్ వంటి విష జ్వరాలు బారిన పడే అవకాశం ఎక్కువగా ఉంది. కావున శ్రీ మఠం మేనేజర్ వారు, స్కావెంజర్ విభాగం వారు, ప్రజలు మరియు ప్రయాణికులు, భక్తులు, ఆరోగ్య ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని తక్షణమే పరిశుభ్రత చర్య లు తీసుకోవాలని అఖిల భారత యువజన సమైఖ్యా (ఏ ఐ వై ఎఫ్) మండల కార్యదర్శి ఎం. రాజు, పట్టణ నాయకులు ఎం .మనోజ్, మురళి ల ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగినది.

## ఆర్యవైశ్య సేవా ట్రస్ట్ నిర్వహించిన హోమియో వైద్య శిబిరంలో
# 200 మందికి పైగా వైద్య పరీక్షలు

**గన్నవరం ఫిబ్రవరి 24 సూర్య న్యూస్ :** హనుమాన్ జంక్షన్ లో సోమవారం ఆర్యవైశ్య సేవా ట్రస్ట్ అధ్వర్యంలో ఏలూరు రోడ్ లోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరీ ఆర్యవైశ్య



కళ్యాణ మంటపం లో ఉచిత మేఘా హోమియో వైద్య శిబిరం నిర్వహించారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు జరిగిన ఈ శిభిరం 200 మందికి పైగా రోగులు వైద్య పరీక్షలు చేయించుకున్నారు. వీరందరికీ మందులు ఉచితంగా అందించారు. ఈ వైద్య శిబిరం లో డాక్టర్ ధుబాషి రమేష్, డాక్టర్ దుబాషి సుభాషిణి, డాక్టర్ విష్ణువర్ధన్ పాల్గొని పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సేవా ట్రస్ట్ ప్రెసిడెంట్ వెత్సా వేంకటేశ్వరరావు, సెక్రెటరీ నారికమిల్లి ప్రసాద్, ట్రజరర్ గార్లపాటి రామకృష్ణ, ఆర్యవైశ్య ప్రముఖులు పైడి సుధాకర్, కొనకళ్ళ రాజశేఖర్, బొమ్మిశెట్టి రామారావు, కంభంపాటి శ్రీనివాసరావు, చామర్తి రాంబాబు, అయితా శ్రీనివాసరావు, మిట్టపల్లి తేజ, కొంజేటి వేంకటేశ్వరరావు, చామర్తి లోకనాథ్ ఆర్యవైశ్య మహిళలు పాల్గొన్నారు.

## ప్రజాసమస్యల పరిష్కార వేదికకు
# మొత్తం 456 అర్జీలు

**నెల్లూరు ఫిబ్రవరి 24 సూర్య న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వచ్చే అర్జీలను నిర్దిష్ట గడువులోగా సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆనంద్ అధికారులకు సూచించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో కలెక్టర్ ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. కలెక్టర్ ఆనంద్ తో పాటు జాయింట్ కలెక్టర్ కార్తీక్ ,జడ్పీ సిఇవో విద్యారమ, డ్వామా పీడీ గంగాభవాని, డిపిఒ శ్రీధర్ రెడ్డి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ సమస్యలపై ప్రజలు అందించిన అర్జీలను నిర్దిష్ట గడువులోగా పరిశీలించి పరిష్కరించేందుకు ఆయా శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.





ఆయా అర్జీల పరిష్కారం లో అలసత్వానికి తావులేకుండా ,సమస్యలకు నాణ్యమైన పరిష్కారం చూపి రీ ఓపెన్ కాకుండా పరిష్క రించాలన్నారు. వచ్చిన అర్జీలలో రెవెన్యూ పరమైన అంశాలు అర్జీలు ఎక్కువగా ఉంటున్నాయని, వాటిని పరిష్కరించే దిశగా అధికారులు వ్యక్తిగత శ్రద్ధ పెట్టాలన్నారు. పి జి ఆర్ ఎస్ అర్జీలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టినందున అధికారులు సత్వర పరిష్కారానికి కృషి చేయాలన్నారు.

**ప్రజాసమస్యల పరిష్కార వేదికకు మొత్తం 456 అర్జీలు..** ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి అర్జీలను ప్రజలు అందజేశారు. వీటిలో ఎక్కువగా రెవెన్యూ శాఖకు సంబంధించి 202, పోలీసు శాఖకు. 51,మున్సిపల్ శాఖకు సంబంధించి 33, సర్వే 31, పంచాయతీరాజ్‌శాఖ 35 కాగా మిగిలినవి ఇతర విభాగాలకు సంబంధించిన అర్జీలు ఉన్నాయి. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ నిధిని పునః ప్రారంభించాలి గత ఐదేళ్లుగా చట్టబద్ధమైన భవన కార్మిక సంక్షేమ నిధి క్లెయిములు పెండింగ్ లో ఉన్నాయని, నీతో భవన నిర్మాణ కార్మికులు అనారోగ్యము, అంగవైకల్యము, మరణములకు సంబంధించిన సంక్షేమ నిధి డబ్బులు అందక చాలా ఇబ్బందులు పడుతున్నామని, నెల్లూరు జిల్లాలో ఐదు కోట్ల మేర క్లెయిములు చెల్లించాల్సి వుందని, వెంటనే కార్మికుల సంక్షేమ నిధిని పునరుద్ధరించి తమవు ఆదుకోవాలని కార్మికులు కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. .ఈ కార్యక్రమంలో పలు శాఖల జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రి సందర్భంగా శివలింగానికి క్షీరాభిషేకం

**యాడికి ఫిబ్రవరి 24 సూర్య న్యూస్** మండల కేంద్రంలోని బుగ్గ రోడ్డుని ఆనుకొని ఉన్న బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వవిద్యాలయం ( ఓం శాంతి ) కేంద్రంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని బుధవారం సాయంత్రం 6 గంటల నుండి గురువారం ఉదయం 7 గంటల వరకు శివలింగానికి క్షీరాభిషేక కార్యక్రమం ఏర్పాటు చేశామని ఓంశాంతి నిర్వాహకులు



తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొనవచ్చని ఈశ్వరునికి క్షీరాభిషేకం చేసి ఆ దేవుడి కృపకు పాత్రలు కాగలరని బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వవిద్యాలయం (ఓంశాంతి) కేంద్రం నిర్వాహకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొనడానికి ఎటువంటి రిజిస్ట్రేషన్లు లేవని ఎవరైనా భక్తులు నేరుగా వచ్చి శివునికి క్షీరాభిషేకం చేసుకోవచ్చని తెలియజేశారు. కావున ఈ అవకాశాన్ని మండలంలోని ప్రజలు వినియోగించుకోవాలని కోరుతున్నామని ఒక ప్రకటనలో ఓంశాంతి నిర్వహకులు తెలియజేశారు.

# ఎస్‌సి ఎస్‌టి కార్పొరేషన్ రుణాలు గిరిజనులకు ఇవ్వకపోవడం అన్యాయం

**దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్ మల్లి**

**అల్లూరు ఫిబ్రవరి 24 సూర్య న్యూస్** ఎస్‌సి ఎస్‌టి కార్పొరేషన్ రుణాలు గిరిజనులకు ఇవ్వకపోవడం అన్యాయమని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్ మల్లి పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలోని అల్లూరు తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి గిరిజనులు అల్లూరు తహశీల్దార్ లక్ష్మి నారాయణకు వినతి పత్రం సమర్పించారు. కలెక్టర్ దృష్టికి తీసుకొనిపోయి న్యాయం జరిగేవిధంగా చేస్తామని తహశీల్దార్ తెలిపారు. ఈసందర్భంగా దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్ మల్లి మాట్లాడుతూ జిల్లాలో యానాదుల పరిస్థితి ఆర్థికంగా ఎంతో దిగజారినప్పటికి ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. వారు ఫంక్షన్ జరిగే ప్రాంతంలో ఇస్తరాకులు ఏరుకొని ఆ అన్నం తింటున్నారని తెలిపారు. ప్రతి ఇంట్లో పాచిపనులు చేసుకొని బ్రతుకుతున్నారని తెలిపారు. ఫంక్షన్‌లలో షామియానాలు వేయడం ఇస్తరాకులు ఎత్తడం ఎంగిలిమెతుకులు ఏరుకొని తింటున్నారని పేర్కొన్నారు. సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ ద్వారా 90శాతం సబ్సిడీతోటి యానాదులకు రుణాలు ఇవ్వాల్సి ఉండగా అడిగే నాధుడు లేడని ఎన్నికల్లో 500 ఇస్తే ఓట్లు వేస్తారని ఎస్‌టి కార్పొరేషన్ రుణాలను దారిమళ్ళించుకుంటున్నారని తెలిపారు. అవి కేంద్రం పంపించే కోట్ల రూపాయిలు అని తెలిపారు. ఈ విధంగా పాలకులు జగన్




మోహన్‌రెడ్డి పరిపాలన తలపించేలా చేస్తున్నారని తెలిపారు. అన్ని కార్పొరేషన్‌లకు రుణసౌకర్యం కల్పింస్తుంటే ఎస్‌సి ఎస్‌టి కార్పొరేషన్‌లకు రుణాలు ఇవ్వడం లేదన్నారు. ఈ విధానం చంద్రబాబునాయుడు ప్రభుత్వానికి తగదన్నారు. తప్పకుండా త్వరలో బ్యాంక్‌ల ద్వారా కాకుండా కార్పొరేషన్‌ల ద్వారా రుణాలు ఇవ్వాలని ఇవ్వకుంటే జిల్లా వ్యాప్తంగా ధర్నా చేస్తామని తెలిపారు. యానాది సంఘ జిల్లా అధ్యక్షులు బాపట్ల సత్యవతమ్మ మాట్లాడుతూ గ్రామాలలో వడ్డీ వ్యాపారస్తులు ప్రవేటు బ్యాంక్‌లు తండల వ్యాపారుల దగ్గర డబ్బులు తీసుకొని గిరిజనులు ఆర్థిక ఉచ్చులో బిగుసుకొనిపోయి అల్లాడిపోతుంటే ప్రభుత్వం చూస్తూ ఉండటం అన్యాయం అన్నారు. ఇప్పటికైనా చంద్రన్న ప్రభుత్వం ఇంటర్యూలు లేకుండా సబ్సిడీ రుణాలు ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేసారు. ఈకార్యక్రమంలో చౌటూరి శ్రీనివాసులు, ఎన్ ఏడుకొండలు, శ్రీనివాసులు, జెడ్డా వాసు, కత్తి విజయమ్మ, సౌభాగ్యమ్మ 150మంది పాల్గొన్నారు.

సూర్య
మంగళవారం 25 ఫిబ్రవరి, 2025

### లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన

## ఉచిత కంటి వైద్య శిబిరానికి భారీ స్పందన

**యాడికి ఫిబ్రవరి 24 సూర్య న్యూస్:** లయన్స్ మరియు లియో క్లబ్ వారి ఆధ్వర్యంలో శంకర కంటి ఆసుపత్రి బెంగళూరు వారి సహకారంతో యాడికి మండలం రాయలచెరువులోని లయన్స్ క్లబ్ ఆఫీస్ నందు ఉచిత కంటి ఆపరేషన్ల మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించడం జరిగింది. ఈ వైద్య శిబిరంలో 60 మంది పాల్గొనగా 25 సభ్యులు మాత్రమే ఆపరేషన్లకు పంపించడం జరిగింది. లయన్స్ క్లబ్ అధ్యక్షులు చల్లా సూర్యనారాయణ మాట్లాడుతూ ప్రతి నెల బెంగళూరు వారి సహకారంతో ఈ వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుందని , చాలామంది పేదవారు సంతోషాన్ని వ్యక్తం చేశారని తెలిపారు. అలాగే శిబిరంలో పాల్గొన్న వారికి హెూటల్ నాగేంద్ర భోజన వసతి కల్పించడం జరిగింది. అలాగే ఈ కార్యక్రమంలో చాటట్ ప్రెసిడెంట్ రవి ప్రసాద్, లయన్ ఇస్మాయిల్ , లయన్ అల్లా బకాష్ , లయన్ శేషానంద రెడ్డి , లయన్ మురళీకృష్ణ , లయన్ సత్యనారాయణ తదితరులు పాల్గొనడం జరిగింది.










### పెట్టుబడుల పేరుతో...

## రూ.91.6 లక్షలకు టోకరా

**విశ్రాంత విద్యుత్తు ఉన్నతాధికారి దంపతుల ఫిర్యాదు**

**ఎన్టీఆర్ బ్యూరో ఫిబ్రవరి 24 సూర్య న్యూస్** విజయవాడ వీఐపీ పేరుతో వాట్సాప్ గ్రూప్ క్రియేట్ చేసి దానిలో సభ్యులుగా చేర్చుకోని, పెట్టుబడులు పేరుతో నమ్మించి విశ్రాంత విద్యుత్తు ఉన్నతాధికారి దంపతుల నుంచి సైబర్ నేరగాళ్లు రూ.91.62 లక్షలు గుంజేశారు.నిన్నటి వరకు డిజిటల్ అరెస్టు పేరుతో ప్రజలను మోసం చేసిన సైబర్ నేరగాళ్లు.. తాజాగా తమ పంథా మార్చు కున్నారు. పెట్టుబడులు పేరుతో నిలువునా ముంచేస్తున్నారు. సైబర్ నేరగాళ్లే సభ్యులుగా ఉన్న ఈ గ్రూప్ .. అంతా బాగుందంటూ చెప్పించి భార్యాభర్తలను మోసం చేశారు. పూర్వాపరాలు ఇలా ఉన్నాయి.. పటమట పోలీస్ స్టేషన్ పరిధిలో ఉండే విద్యుత్తు ఉన్నతాధికారి రెండేళ్ల కిందట పదవీ విరమణ పొందారు. ఆయన భార్య సెల్ ఫోన్ నంబరును గత ఏడాది సెప్టెంబరు 27న గుర్తు తెలియని వ్యక్తులు 'వీఐపీ ఎఫ్1 హై ఫెర్ఫార్మెన్స్ స్టాక్ సర్కిల్' అనే వాట్సాప్ గ్రూప్లో చేర్చారు. షేర్ల కొనుగోలు, అమ్మకం చేసే ఈ గ్రూప్లో.. వాట్సాప్ ఎడ్మిన్ల మాటలకు ఆమె ఆకర్షితులయ్యారు. వారి సలహా మేరకు 'ఫైయర్స్ ఐటీ' అనే గ్రూప్లో ఖాతా తెరిచారు. పెట్టుబడులు పెడితే.. ఆకర్షణీ యమైన ఆదాయం వస్తుందని మేనేజర్ ఆర్యన్ చెప్ప దంతో.. రూ.26.99 లక్షలు పెట్టుబడులు పెట్టారు. తర్వాత అనుమానంతో అదే గ్రూప్లో ఉన్న కొందరు సభ్యులను సంప్రదించి.. పెట్టుబడులపై వచ్చే ఆదాయం గురించి ఆరా తీశారు. అంతా బాగుంటుందని చెప్పడంతో వారి మాటలు నమ్మారు.పెట్టిన పెట్టుబడులకు ఆమె ఖాతాలో భారీగా ఆదాయం కనిపిస్తుండడంతో సంతోషించారు. గ్రూప్ సభ్యులు చెప్పిన మాటలు నమ్మి ఆమె భర్త కూడా రూ.64.63 లక్షలు పెట్టుబడులు పెట్టారు. వారి వారి ఖాతాల్లో పెద్ద మొత్తంలో డబ్బులు కనిపించగా.. విత్ డ్రా చేసేందుకు ప్రయత్నిస్తే కుదరలేదు. మోసపోయి నట్లుగా గుర్తించారు. సైబర్ క్రైం పోర్టల్ లో ఫిర్యాదు చేశారు. విజయవాడ సైబర్ క్రైం పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.ఉత్తరాది ఖాతాలకు బదిలీ దంపతుల డబ్బులు బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర (బల్లార్షా శాఖ), ఎస్ బ్యాంక్ (అహ్మదాబాద్), ఫెడరల్ బ్యాంక్ (నాసిక్), ఉజ్జీవన్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ (గుజరాత్, భుజ్), ఇండస్ ఇండ్ బ్యాంక్ (గుర్గావ్, హరియాణా), యాక్సిస్ బ్యాంక్ (అహ్మదాబాద్) శాఖలకు బదిలీ అయినట్లు గుర్తించారు.



### ఏపీయూడబ్ల్యూజే డైరీని ఆవిష్కరించిన

## జిల్లా కలెక్టర్ -డీకే బాలాజీ

**యూనియన్ నేతలకు కలెక్టర్ అభినందనలు**

**జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానంటూ హామీ**

**మచిలీపట్నం ఫిబ్రవరి 24 సూర్య న్యూస్ :** జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ఏపీయూడబ్ల్యూజే చేస్తున్న కృషి అభినందనీయమని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ కొనియాడారు. ఏపీయూడబ్ల్యూజే 2025 రాష్ట్ర డైరీని శనివారం ఆయన తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి వారధిలా పనిచేసే జర్నలిస్టులందరికీ తన అభినందనలు అన్నారు. ప్రజా సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చి వాటి పరిష్కారానికి కృషి చేస్తున్న జర్నలిస్టుల సేవలు ప్రశంసనీయమన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంతో పాటు జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం ఏపీయూడబ్ల్యూజే చేస్తున్న కృషి వెలకట్ట లేనిదన్నారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. జిల్లా కన్వీనర్ చలమలశెట్టి రమేష్ బాబు జిల్లాలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్లగా వాటి పరిష్కారానికి వీలైనంత త్వరగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చారు. జిల్లా ఉపాధ్యక్షుడు పైడిపాముల అశోక్ కుమార్ జర్నలిస్టుల అక్రిడేషన్ లకు సంబంధించిన విషయమై కలెక్టర్ తో మాట్లాడగా అర్హులైన ప్రతి ఒక్కరికి అక్రిడేషన్లు అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ చలమలశెట్టి రమేష్ బాబు, జిల్లా ఉపాధ్యక్షుడు పైడిపాముల అశోక్ కుమార్, మచిలీపట్నం నియోజకవర్గం యూనిట్ ప్రధాన కార్యదర్శి ఎం వి వి శ్రీరామ్, సీనియర్ నాయకుడు నాగేశ్వరరావు, వి రమణ, సునీల్, కౌసర్, ప్రకాష్ రావు, షరీఫ్, సాయి, చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.



### ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశంలో పాల్గొన్నకొవ్వూరు ఎమ్మెల్యే

**కొవ్వూరు ఫిబ్రవరి 24 సూర్య న్యూస్ :** ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు సోమవారం ప్రారంభమైనవి ఈ సందర్భంగా బడ్జెట్ సమావేశంలో కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు ఈ అసెంబ్లీ సమావేశానికి హాజరై, రాష్ట్ర అభివృద్ధి కోసం చర్చల్లో పాల్గొనడం గౌరవంగా భావిస్తున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కలిసి రాష్ట్ర పురోగతికి సంబంధించిన కీలక అంశాలపై చర్చించినట్లు చెప్పారు .



## మున్సిపల్ సమ్మె ఒప్పందాలను అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం విఫలం

**అప్కస్ రద్దునిర్ణయాన్నిఉపసంహరించుకోవాలని మున్సిపల్ కార్యాలయం ధర్నా, మున్సిపల్ కమిషనర్ కి వినతి...మున్సిపల్ వర్కర్స్ యూనియన్**

**ఎమ్మిగనూరు టౌన్ ఫిబ్రవరి 24 సూర్య న్యూస్** గత ప్రభుత్వం లో మున్సిపల్ కార్మికులు 17 రోజులపాటు సమ్మెను కొనసాగించడం జరిగిందని, ఆ సమ్మె సందర్భంగా అప్పటి ప్రభుత్వం కార్మికులకు ప్రయోజనం చేకూర్చే ఒప్పందాలు చేయడం జరిగిందని, ఆ ఒప్పందాలను కూటమి ప్రభుత్వం అమలు చేయడంలో విఫలం చెందిందని సోమవారం రోజున మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగిందని మున్సిపల్ నాయకులు ఎల్లప్ప,శివ, ఏఐటీయూసీ తాలూకా కార్యదర్శి తిమ్మ గురుడు, పట్టణ కార్యదర్శి విజయేంద్ర తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వ హయాంలో సమాన పనికి సమాన జీతం, కాంట్రాక్ట్ హౌసోర్సింగ్ ఉద్యోగులు పర్మినెంట్ హామీల అమలు కోసం మున్సిపల్ కార్మికులు దీర్ఘకాలిక పోరాటాలు నిర్వహించారు. నిర్బంధాలు, అరెస్టులు, అక్రమ కేసులు ఎదుర్కొని మిలిటెంట్ పోరాటాలు నిర్వహించారు. 2023 డిసెంబర్ 26 నుండి 2014 జనవరి 11వ తేదీ వరకు 17 రోజులు చారిత్రాత్మక సమ్మెను నిర్వహించడం జరిగిందని తెలిపారు. నాటి ప్రభుత్వం కార్మికులందరికీ వర్తింపచేసే విధంగారాత




పూర్వకంగా ఇచ్చిన హామీలు ఊసులో లేకుండా పోయాయి. రిటైర్మెంట్ బెనిఫిట్లు (10 సంవత్సరాల సర్వీసు ఉంటే రూ.75 వేలుఆ పైన ఏడాదికి రూ.2 వేలు అదనంగా), ప్రమాద బీమా రూ.5 లక్షల నుండి రూ. 7 లక్షలకు పెంపు, దహన సంస్కారాలకు రూ.15 వేల నుండి రూ.20 వేలకు పెంపు, ఇంజనీరింగ్ కార్మికుల జీతాం. పెంపు, సంక్షేమ పథకాలు, పర్మినెంట్ కార్మికులకు సరండర్ లీవ్ లు, జి.పి. ఎస్ అకౌంట్లు తదితర డిమాండ్ల పరిష్కారానికి 2024 జనవరి 24వ తేదీన నాటి ప్రభుత్వం ఫైనాన్స్ డిపార్ట్మెంట్ కు సిఫార్సు వేసింది. కాగా ఆ తరువాత సాధారణ ఎన్నికలు రావడంతో ఈ ఫైళ్ల వ్యవహారం మూలన పడింది. తెలుగుదేశం కూటమి ప్రభుత్వం రాగానే ఫైనాన్స్ డిపార్ట్మెంట్ లో ఉన్న మున్సిపల్ కార్మికుల ఫైళ్లన్నింటిని తిరిగి వెనక్కి పంపించింది. దీనితో తెలుగుదేశం కూటమి ప్రభుత్వంపై మున్సిపల్ కార్మికులు పెట్టుకున్న ఆశలు అడియాసలుగా అయ్యాయని మున్సిపల్ కార్మికులు ఆందోళన చెప్పడం జరుగుతుంది. కార్మికులకు సకాలంలో జీతాలు చెల్లించే అప్కాస్ రద్దుచేసి ప్రవేట్ వ్యక్తుల ఏజెన్సీలకు ఇవ్వడానికి ప్రభుత్వం ఆలోచిస్తుందని తక్షణమే ఆలోచన విధానాన్ని ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ నాయకులు నాగప్ప, విక్రమ్ సల్మాన్, లక్ష్మన్న, భీమడు, సోమన్న, ఈరన్న, హనుమప్ప, ఆనంద్, చిన్న రాముడు, రాజు, నిమరోద్, ఖలీల్, శ్రీనివాసులు, ఖాజు, హనుమంత్, తదితరులు పాల్గొన్నారు.

### విద్యార్థుల బంగారు భవితకు

## 10వ తరగతి తొలిమెట్టు

**కోనసీమ జిల్లా జాయింట్ కలెక్టర్ టీ నిషాంతి**

**కోనసీమ బ్యూరో ఫిబ్రవరి 24 సూర్య న్యూస్:** ఉన్నత విద్యకు 10వ తరగతి తొలిమెట్టని, విద్యార్థుల బంగారు భవితకు ప్రాథమిక విద్యే పునాదని అంబేద్కర్ కోనసీమ జిల్లా జాయింట్ కలెక్టర్ టీ నిషా%శీ%తి సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్తు నిర్ణయించే పదో తరగతి పరీక్షలను ధైర్యంగా ఎదుర్కొనేలా విద్యార్థులను సన్నద్ధం చేయడంతో పాటు వివిధ సబ్జెక్టుల్లో వెనుకబడిన వారిపై ప్రత్యేక శ్రద్ధపెట్టి నూరు శాతం ఫలితాలు సాధించేందుకు కృషిచేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. ప్రస్తుతం నేర్చుకున్న విషయాలు ఇప్పటి పరీక్షలకే కాకుండా జీవితాంతం ఉపయోగ పడతాయని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే ఎందరో తమ మేధస్సుతో నిత్యం నేర్చుకోవాలనే తపనతో ప్రశ్నిస్తూ, నేర్చుకుంటూ ఉన్నత స్థానాలకు ఎదిగారని, అలాంటి వారిని స్ఫూర్తిగా తీసుకొని కష్టపడి, ఇష్టపడి చదవాలన్నారు. విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యేందుకు సుమారు 15 రోజులు వ్యవధి మాత్రమే ఉందని ఈ సమయం ఎంతో కీలక మైనదన్నారు. ఉపాధ్యాయులు ఆత్మపరిశీలన నిబద్ధతతో విద్యార్థులపై దృష్టిపెట్టి పరీక్షలకు సన్నద్ధం చేస్తే ఉత్తమ ఫలితాలు వస్తాయన్నారు.తద్వారా ఉత్తమ ఉపాధ్యాయులుగా విద్యార్థుల తల్లిదండ్రులలో గౌరవం పొంది పాఠశాలకు మంచిపేరు తీసుకువచ్చిన వారవుతారన్నారు. విద్యార్థి సమాజంలో ఉత్తమ పౌరుడిగా ఎదగాలంటే తల్లిదండ్రుల కంటే అధిక బాధ్యత ఉపాధ్యాయులపై ఉంటుందన్నారు. విద్యార్థి జీవితాన్ని మలుపు తిప్పేది పదవ తరగతి పరీక్షలేనన్నారు. పదవ తరగతి పరీక్ష పాస్ అయితే ఉన్నత చదువులు చదివేందుకు మార్గం సుగమం అవు తుందని లేదంటే విద్యార్థి జీవితమే చదువులేని వాడిగా మిగిలిపోతుందని విషయాన్ని గుర్తించి ఉపాధ్యాయులు ప్రతి విద్యార్థి పదో తరగతి పరీక్షల్లో మొదటి గ్రేడ్ లో ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలన్నారు. సబ్జెక్టు ఉపాధ్యాయులు ఆయా సబ్జెక్టులలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టిపెట్టి వారికి అర్థమయ్యే రీతిలో బోధించి పరీక్షలను ఎదుర్కొనేందుకు సన్నద్ధం చేయాలన్నారు. పరీక్షలకు హాజరయ్యే పద్ధతి, ప్రశ్నలకు సంబంధించి జవాబు వ్రాసే విధానం వంటి విషయాలను విద్యార్థులకు సూచించేలా ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలన్నారు. ఒత్తిడిని తట్టుకుని పరీక్షలను ప్రశాంతంగా వ్రాసేవిధంగా అన్నివిధాల విద్యార్థులను ప్రోత్సహించి నూరుశాతం ఫలితాలను సాధించేందుకు ప్రణాళిక తో ముందుకు వెళ్లాలన్నారు. పాఠశాలలో విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలన్నారు. విద్యార్థులు ఆత్మన్యూనతా భావాన్నివీడి ఆత్మస్థైర్యంతో విజయపథం వైపు సాగేలా విద్యార్థుల్లో స్ఫూర్తిని నింపేందుకు ప్రేరణ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి విద్యార్థి పట్టుదలతో కృషిచేసి, ఆత్మస్థైర్యంతో ముందడుగు వేస్తే విజయాలు సొంతమవుతాయన్నారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని ప్రతి ప్రశ్నకు సమాధానం రాయగలిగే విధంగా ప్రత్యేక శిక్షణ అందించడమే ప్రేరణ ప్రధాన లక్ష్యమన్నారు. విద్యార్థులు పరీక్షలలో మెరుగైన ప్రతిభను కనబరిచేలా చైతన్య పరచాలన్నారు అన్ని సబ్జెక్టులపై అధిక మార్కులు సాధించేలా మెలకువలను ఉపాధ్యాయులు నేర్పించాలన్నారు. తల్లిదండ్రుల యొక్క పాత్ర. తల్లిదండ్రులు పిల్లలను అనవసర ఆందోళనలకు గురి చేయవద్దన్నారు.. పిల్లలపై శక్తికి మించిన భారాన్ని మోపవద్దన్నారు. మార్కులు అతిగా రావాలని ఇబ్బంది పెట్టవద్దన్నారు. చదివే వాతావరణం, కుటుంబ ప్రశాంతత, ఏకాగ్రత పెంచే సౌకర్యాల కల్పన చేయడం మరువ రాదన్నారు. పిల్లల శక్తి సామర్థ్యాలను తెలుసుకొని వారికి మార్గనిర్దేశనం చేయాలన్నారు పరీక్షలు అంటే బ్రహ్మవిద్య కాదని, నీ జ్ఞాపక శక్తికి ఒక పరీక్షని, దాంతోనే జీవితం ముడిపడి ఉందనే భావనలను చెరిపేస్తూ, జీవితాంతం ఒకదాని తర్వాత మరొక పరీక్ష ఉంటుందని తెలుసు కోవాలన్నారు పరీక్షలే జీవితం కాదని, జీవితం లో పరీక్షలు ఒక చిన్న భాగమని పిల్లలకు ధైర్యం నూరి పోయాలన్నారు. వారి ఎదుగుదలకు మన అవసర చేయూతను అందించాలన్నారు.



### మంగళవారం విద్యుత్ అంతరాయం ఉంటుంది

## ప్రజల సహకరించాలి

**: విద్యుత్ శాఖ ఏఈ .నరసన్న**

**కౌతాళం ఫిబ్రవరి 24 సూర్య న్యూస్:** కౌతాళం గ్రామ ప్రజలకు మండలం విద్యుత్ వినియోగదారులకు తెలియజేయడమేమనగా కౌతాళం సబ్స్టేషన్ నందు పవర్ ట్రాన్స్ఫార్మర్ మరమ్మతులు జరుగుతున్నాయి. కౌతాళంలో నిరంతర విద్యుత్ అంతరాయం లేకుండా ఉండటానికి కొత్త ట్రాన్స్ఫార్మర్ అమర్చడం జరుగుతుంది. కావున మంగళవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1. గంట వరకు మరియు మధ్యాహ్నం 3 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు మరమ్మతులు ముగించే అంతవరకు విద్యుత్ అంతరాయం ఉంటుంది అని విద్యుత్ శాఖ ఏఈ . నరసన్న తెలిపారు. ఇందుకు మండల మరియు గ్రామ ప్రజలు సహకరించాలని పత్రికా విలేకరుల ముఖంగా తెలియజేశారు. ఆయనతోపాటు లైన్మెన్ కరీం బాషా ,అలాగే టౌన్ లైన్మెన్ చెన్న బసవ స్వామి మరియు విద్యుత్ సబ్స్టేషన్ ఆపరేటర్, ఎల్లప్ప ఉన్నారు.



### లేపాక్షి ఆలయాన్ని సందర్శించిన

## ఆర్టీసీ ఎండి సజ్జనార్

**హిందూపురం ఫిబ్రవరి 24 సూర్య న్యూస్** ప్రపంచ ప్రసిద్ధిగాంచిన శ్రీ దుర్గా పాపనాశేశ్వర రఘునాథ ఆలయాన్ని సోమవారం తెలంగాణ రాష్ట్ర ఆర్టిసి ఎండి సజ్జనర్ దంపతులు సందర్శించారు. ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు వేద పండితుల వేదమంత్రాల నడుమ స్వామివారికి ప్రత్యేక అలంకరణ గావించి విశేష పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ విశిష్టతను గూర్చి ఆలయ గైడ్ ఆయనకు వివరించారు.



### అభాగ్యలకు అల్పాహారం :రజిని ట్రస్టు & రక్త బంధం

**ధర్మవరం ఫిబ్రవరి 24 సూర్య న్యూస్** పట్టణం లోని రజిని ట్రస్టు రక్త బంధం ట్రస్ట్ ఆధ్వర్యంలో ధర్మవరం రైల్వే స్టేషన్ చుట్టుపక్కల నిరాశ యాత్రీకులకు అన్నదానము చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కన్నా వెంకటేష్ మాట్లాడుతూ అభాగ్యులకు అన్నదానం చేయడం గొప్పదానం ఇలాంటి కార్యక్రమాలు చేయడం చాలా సంతోషంగా ఉంది భవిష్యత్తులో ఇలాంటివి మరిన్ని కార్యక్రమాలు చేస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు ఉదయ్ కుమారు.మాట్లాడుతూ మన ఇంట్లో లో జరిగే ఫంక్షన్లకు కానీ వర్ధంతి కానీ మనకు ఉన్నదాంట్లో కొంతైనా పేదవారికి పంచడం చాలా సంతోషకరమని తెలియజేశారు. అన్నదానము రక్తదానం చేయాలను కున్నవాళ్లు 9391553146, 9731135903 ఫోన్ నెంబర్ సంప్రదించాలని నాగరాజు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు కన్నా వెంకటేష్. జయ ప్రకాష్, ఉదయ్ కుమార్,కుమార్ తదితరులు పాల్గొన్నారు.







## ఇసుక అక్రమ రవాణా చేసే వారి మీద కఠిన చర్యలు తీసుకుంటాం

**:జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాష**

**కర్నూలు ఫిబ్రవరి 24 సూర్య న్యూస్** ఇసుక అక్రమ రవాణా చేసే వారి మీద కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాష తెలిపారు.సోమవారం సాయంకాలం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో డిస్ట్రిక్ట్ లెవెల్ శాండ్ కమిటీ సమావేశాన్ని కలెక్టర్ నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యుల ఆదేశాల ప్రకారం ఉచిత ఇసుక ను సాధారణ ప్రజల గృహ నిర్మాణాల అవసరాలకు అనుమతి ఇవ్వాలని వారిని ఎటువంటి ఇబ్బందులకు గురి చేయకూడదని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. అక్రమంగా ఇసుక వ్యాపారం చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలో ఎవరైనా అక్రమంగా ఇసుకను సేకరించుకొని వ్యాపారం చేస్తున్న , సరిహద్దులు దాటిస్తున్న వారి వాహనాలను వెంటనే సీజ్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. మండల , గ్రామ సెక్రెటేరియట్ అధికారుల తో ఏర్పాటు చేయబడిన టీంల సహాయంతో మెరుపు దాడులు నిర్వహించి అక్రమ రవాణాను అరికట్టాలన్నారు. డివిజన్ స్థాయి సమావేశాలను నిర్వహించుకొని ఎక్కడైనా ఇసుక అక్రమ రవాణా జరుగుతూ ఉంటే కఠిన చర్యలు తీసుకోవాల్సిందిగా కలెక్టర్ ఆదోని సబ్ కలెక్టర్, కర్నూలు




ఆర్డీవో లను ఆదేశించారు.నదులు, వాగులు దగ్గర ఉన్న త్రాగునీటి సరఫరా కేంద్ర ప్రాంతాల లో ఇసుక త్రవ్వకాలకు ఎటువంటి పరిస్థితుల్లో అనుమతించరాదని కలెక్టర్ ఆదేశించారు. అటువంటి ప్రదేశాల్లో ఇసుక త్రవ్వకాలు జరుగుతూ ఉంటే వాహనాలను సీజ్ చేయాలన్నారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి. నవ్య , అడిషనల్ ఎస్పీ హుస్సేన్ పీరా , డి.ఎస్.పి రవీంద్రబాబు , డిఎస్పి ఉష శ్రీ , డిడి మైన్స్ రవిచంద్ర , ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ




నాగేశ్వరరావు , డిటిసి శాంత కుమారి , డిపిఓ భాస్కర్ , ఇరిగేషన్ ఈఈ శైలేశ్వర్, గ్రౌండ్ వాటర్ డిడి శ్రీనివాసరావు, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కిషోర్ రెడ్డి , కర్నూలు తాలూకా సిఐ , కోడుమూరు సిఐ, తదితరులు మరియు సబ్ కలెక్టర్ ఆదోని , ఆర్డిఓ లు పత్తికొండ మరియు కర్నూలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు.

## పత్రికా ప్రమాణాలు పెరిగేందుకు
# సంఘాలు దోహదం చేయాలి

**అవనిగడ్డ ఎమ్మెల్యే, ఆంధ్రప్రదేశ్ జర్నలిస్ట్ యూనియన్ అధ్యక్షులు డాక్టర్ మండలి బుద్ధప్రసాద్**

**మచిలీపట్నం ఫిబ్రవరి 24సూర్య న్యూస్ :** పత్రికా ప్రమాణాలు పెరిగేందుకు సంఘాలు దోహదం చేయాలని అవనిగడ్డ ఎమ్మెల్యే, ఆంధ్రప్రదేశ్ జర్నలిస్ట్ యూనియన్ అధ్యక్షులు డాక్టర్ మండలి బుద్ధప్రసాద్ పిలుపు నిచ్చారు. ఆదివారం కూచిపూడిలోని ఎస్ఎస్ఎల్ కన్వెన్షన్ సెంటర్లో అఖిల భారత వార్తాపత్రిక ఉద్యోగుల సమాఖ్య కేంద్ర కార్యవర్గ సమావేశాలను ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ జెండా ఊపి ప్రారంభించారు. ఆంధ్రప్రదేశ్ జర్నలిస్ట్ యూనియన్ ఫర్ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్స్ ప్రధాన కార్యదర్శి చలాది పూర్ణచంద్రరావు అధ్యక్షతన జరిగిన ఈ సభలో బుద్ధప్రసాద్ మాట్లాడుతూ పత్రికారంగంలోని ఉద్యోగ, పాత్రికేయ సంఘాలు ఉద్యోగుల సమస్యల పరిష్కారంతోపాటు భద్రతకు, పత్రికా ప్రమాణాలు పెరిగేందుకు కృషి చేయాలని కోరారు.



# కుల వ్యవస్థ చూపిస్తున్న ఆర్డీఓ


**: రాష్ట్ర మాల మహానాడు రామాజీవర్గం**

**జమ్మలమడుగు ఫిబ్రవరి 24 సూర్య న్యూస్:** స్థానిక పట్టణం సోమవారం పాత బస్టాండ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన రాష్ట్ర మాల మహానాడు రామోజీ వర్గం, అంబేద్కర్ విగ్రహం దగ్గర నుంచి ఆర్డీవో కార్యాలయం వరకు కుల వివక్షత మరియు దళితుల ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యం చూపిస్తున్న జమ్మలమడుగు ఆర్ డి ఓ కార్యాలయం నిరసన చేపట్టారు. రాష్ట్ర మాల మహానాడు రామోజీ వర్గం జాతీయ అధ్యక్షులు రామోజీ ఇమ్మానియేలు మాట్లాడుతూ దళితుల ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యం చూపిస్తూ కుల వివక్షత చూపిస్తూ దళితులను అంటురానివారిగా చూస్తున్నారని అంతేకాకుండా అవినీతికి పాల్పడుతుందని ఆర్డిఓ అని పేర్కొన్నారు . ఎన్నిసార్లు ఫిర్యాదులు ఇచ్చిన వాటిని పట్టించుకోకుండా చెత్తబుట్టలో పారివేస్తూ ఒక జాతీయ నాయకుడు వచ్చి ఫిర్యాదు చేసిన కూడా నిర్లక్ష్యాన్ని చూపిస్తూ ఆర్డిఓ ఆఫీస్ నందు ఉన్న డిపార్ట్మెంట్ వారు నాతో మాట్లాడిన ఎందుకు మాట్లాడుతున్నారు అతనితో అని డిపార్ట్మెంట్ ను కూడా బెదిరిస్తున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాల మహానాడు జాతీయ అధ్యక్షులు రామోజీ ఇమ్మానియేల్, రాష్ట్ర అధ్యక్షులు తాళ్లపాక వినోద్ కుమార్, రాష్ట్ర సోషల్ మీడియా అధ్యక్షులు ఆకుమల్ల ప్రణయ్ కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటరమణ,రాష్ట్ర గౌరవ అధ్యక్షులు సుద్ధపల్లి మురళి ప్రసాద్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెండ్లి కట్ల సాగర్ వినయ్ కుమార్, రాష్ట్ర సమన్వయకర్త మేకల ఓబులేసు, రాష్ట్ర జాయింట్ సెక్రటరీ ఉల్లి కిరణ్ కుమార్, రాయలసీమ అధ్యక్షులు చంద్రశేఖర్, రాయలసీమ మహిళా అధ్యక్షురాలు నీతు, రాయలసీమ సోషల్ మీడియా అధ్యక్షులు సి కె కుమార్, రాయలసీమ ప్రధాన కార్యదర్శి సుద్దపల్లి అరుణ్ కుమార్, కడప జిల్లా ఉపాధ్యక్షులు సంగటి పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.




## హాలహర్వి చెరువుకు నీటిని మళ్లించి
# రైతులను రక్షించండి : నారాయణ రెడ్డి

**నందవరం ఫిబ్రవరి 24 సూర్య న్యూస్** మండల పరిధిలో ని హాలహర్వి గ్రామంలో గల దేశాయి చెరువుకి నీటిని వదలి రైతులని రక్షించాలని, మాజీ ఎల్ఎల్సి డైరెక్టర్ గడ్డం నారాయణ రెడ్డి అన్నారు. సోమవారం ఎల్ఎల్సి కార్యలయం నందు అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ. దేశాయ్ చెరువు కింద దాదాపు 100 ఎకరాల వరిమడి సాగు చేసుకున్నారని, అయితే, ప్రస్తుతం చెరువులో నీటి లభ్యత లేదని అన్నారు.ఈ ఏడాది మిరప రైతులు తెగుళ్ల కారణంగా తీవ్ర నష్టాలు ఎదుర్కొన్నారని, ప్రస్తుతం హాలహర్వి గ్రామంలోని రైతులు దేశాయి చెరువు నీటిపై ఆధారపడిన పంటలను సాగు చేస్తున్నారు. కానీ నీటి లభ్యత లేకపోవడం వల్ల పంట ఎండిపోవడం జరుతుందన్నారు.అందువల్ల, మిరప సాగు దాదాపు పూర్తయిన దృష్ట్యా నీటి అవసరం ఎక్కువగా ఉందని. నీటిని వదలకపోతే ఇప్పటికే ఎకరాకు రూ. 30,000 నుండి రూ. 35,000 వరకు ఖర్చు చేసిన రైతులు అప్పుల భారం మోయాల్సి వస్తుందని,రైతులపై కనికరించి హాలహర్వి చెరువు కింద సాగు చేస్తున్న పంటలను రక్షించేందుకు వెంటనే దేశాయ్ చెరువుకు నీటిని మళ్లించాలని కోరారు.



## అహెూబిలంలో ఘనంగా
# సుదర్శన హెూమం

**అహెూబిలం ఫిబ్రవరి 24 సూర్య న్యూస్:** ఎగువ అహెూబిల క్షేత్రంలో కొలువైన శ్రీ మాలోల నరసింహ స్వామి సన్నిధిలో సుదర్శన హెూమం చేశారు. సోమవారం ఆలయ వేదపండితులు వేణుగోపాల్ స్వామి ఆధ్వర్యంలో నరసింహ స్వామి దీక్ష తీసుకున్న భక్తులు దీక్ష కాలం నుండి శ్రీ మాలల సన్నిధిలో సుదర్శన హెూమం అనంతరం నరసింహస్వామి దీక్ష విరమించారు. గోవింద నామస్మరణతో మాలోల నరసింహ స్వామి సన్నిధి మారుమ్రోగింది. అనంతరం విశేష పూజలు జరిగాయి. భక్తులు సుదర్శన హెూమంలో పాల్గొని తీర్థప్రసాదాలు అందుకున్నారు. ఇతర రాష్ట్రాల నుంచీ భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి దర్శనం చేసుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రసాద్, ఆలయ అధికారులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.





## పుష్ప 2 డైలాగ్ తలపిస్తు తగ్గేదేలే పుష్ప అంటూన్న...
# చందర్లపాడు మండలం పడవల యాజమాన్యం..!

**ప్రాణాలతో మాకు పనిలేదు అంటూ మామూళ్ల మత్తులో అధికారులు**

**నిద్రమత్తులో పోలీస్ రెవిన్యూ మండల పరిషత్ అధికార యంత్రాంగం అధికారుల చర్యలు శూన్యం**

**ఎన్టీఆర్బ్యూరో ఫిబ్రవరి24 సూర్యన్యూస్** జిల్లాలోని చందర్లపాడు లో పడవల యాజమాన్యం ప్రభుత్వ నిబంధనలు నీటికి వదిలేసిన పడవల యాజమాన్యం, ప్రభుత్వ నిబంధనలు వీళ్లకు వర్తించవా ప్రజల ప్రాణలతో నీటి పై విన్యాసాలు ఆడుతున్న పడవల యాజమాన్యం,పడవల యాజమాన్యం తన స్వార్థం కోసం భద్రత లేకుండా పడవలు నడుపుతు యాజమాన్యం అధికారులు నిర్లక్ష్యం వల్ల గతంలో ఎంతోమంది పడవలకు బోట్లకు పర్మిషన్ లేకుండా తిప్పటం వల్ల ఎన్నో ప్రాణాలు నీటిలో కలిసిపోయిన సందర్భాలు ఉన్నాయి,గతంలో ఎంతోమంది ప్రాణాలు కోల్పోయారు కుటుంబాలు రోడ్లు పాలయ్యారు అలాంటి ప్రాణం నష్టం జరక్కుండా ముందుగానే అధికారులు చర్యలు తీసుకుంటే మంచిదని ప్రజలు వేడుకుంటున్నారు పడవకు కావాల్సిన ఇన్సూరెన్స్ ఫిట్నెస్ లైసెన్స్ ఎటువంటి పత్రాలు లేకుండా లాభమే ధ్యేయంగా పడవలు తిప్పుతున్న పడవల యాజమాన్యం పడవ కావాల్సిన పత్రాలు ఉంటే ప్యాసింజర్ కనపడే విధంగా పడవలో పెట్టాలి,అధికారులు వస్తూ ఉంటారు పోతూ ఉంటారు మేము ఆపేది లేదంటూ సవాళ్లు





విసురుతున్న పడవల యాజమాన్యం.దీనిపై జిల్లా మండల అధికారులు తక్షణమే స్పందించి ఎటువంటి పత్రాలు లేకుండా పడవకు మించి ప్రజలను మరియు బైకులు రవాణా చేస్తున్నారు వీళ్ళను అరికట్టకపోతే అనేక ప్రాణాలు కృష్ణా నదిలో కలిసే ప్రమాదం ఉందని ముందుగానే ఎటువంటి ప్రాణాపాయం జరగకముందే అధికారులు తగిన చర్యలు తీసుకుంటే మంచిదని ప్రజల కోరుకుంటున్నారు. ప్యాసింజర్ దగ్గర అధిక వసూలకు పాల్పడుతున్న యాజమాన్యం చార్జీల పట్టిక ప్యాసింజర్ కనపడే విధంగా ఏర్పాటు చేసి అధికారుల నెంబర్లు పెట్టవలెను అని ప్రజల కోరుకుంటున్నారు.

## వెలంపల్లిని కలిసిన
# పశ్చిమ అనుబంద విభాగాల అధ్యక్షులు

**అనుబంధ విభాగాల అధ్యక్షులను సన్మానించిన మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు**



**విజయవాడ ఫిబ్రవరి 24 సూర్య న్యూస్** స్థానిక బ్రాహ్మణ వీధిలోని పశ్చిమ వైసిపి కార్యాలయం నందు సోమవారం నాడు ఇటీవల నూతనంగా నియమితులైన వైయస్ అర్ కాంగ్రెస్ పార్టీ పశ్చిమ నియోజకవర్గ అనుబంధ విభాగాల అధ్యక్షులు మాజి మంత్రి, పశ్చిమ ఇంచార్జ్ వెలంపల్లి శ్రీనివాసరావుని కలిసి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా వెల్లంపల్లి శ్రీనివాసరావు ఆయా అనుబంధ విభాగాల అధ్యక్షులకు శాలువాతో సన్మానించారు.పార్టీ బలోపేతానికి కృషి చేయాలని వారికి విజ్ఞప్తి చేశారు.

## కొవ్వూరు నియోజవర్గం గౌడ్ సంఘం
# అధ్యక్షులుగా బోర్రా కృష్ణ



**చాగల్లు ఫిబ్రవరి 24 సూర్య న్యూస్ :** కొవ్వూరు నియోజకవర్గగౌడ్ సంఘం అధ్యక్షుడిగా చాగల్లుకు చెందిన బొర్రా కృష్ణారావును రాష్ట్ర అధ్యక్షుడు వాకా రామ్ గోపాల్ని ఆదివారం నాడు రాజమండ్రిలో జరిగిన రాష్ట్ర స్థాయి గౌడ్ సంఘం సమావేశంలో నియమించారు కృష్ణారావు పార్టీలకు అతీతంగా సంఘ అభివృద్ధికి, మరియు యువత అభ్యున్నతికి కృషి చేస్తానని తెలిపారు.ఈ సందర్భంగా ఆయనను నియమించిన రాష్ట్ర నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## అంగన్వాడి టీచర్లకు జ్ఞాన జ్యోతి శిక్షణ కార్యక్రమం

**పెద్దవడుగూరు ఫిబ్రవరి 24 సూర్య న్యూస్** అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయ కులకు జ్ఞానజ్యోతి పేరిట ప్రత్యేక శిక్షణను అధికారులు అందిస్తున్నారు. పెద్దవడుగూరు మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండలంలోని అంగన్వాడి టీచర్లకు జ్ఞాన జ్యోతి శిక్షణ కార్యక్రమం 5వ రోజు నిర్వహించడం జరిగింది.నూతన విద్యా విధానం అమలులో భాగంగా బోధనా తీరుపై అవగాహన కల్పిస్తున్నారు. వచ్చే ఏడాది నుంచి విద్యా విధానంలో పలు మార్పులను రాష్ట్ర ప్రభుత్వం తీసుకురానుంది. ఈ నేపథ్యంలో చేపట్టవలసిన చర్యలను అధికారులు వివరిస్తున్నారు. ఇందులో భాగంగా అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులకు దశలవారీగా 120 రోజుల పాటు వివిధ అంశాలపై తర్ఫీదు ఇచ్చేలా కార్యక్రమాలను రూపొందించారు. మొదటి విడత శిక్షణ ఈ నెల 19న ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో జి రాముడు, హెచ్ గురు ప్రసాద్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ శిక్షణా కార్యక్రమానికి రిసార్స్ పర్సన్ టీకే జగత్ కుమార్, రహంతుల్లా, రామ సుబ్బయ్య, అంగన్వాడి సూపర్వైజర్ వెంకటలక్ష్మి అంగన్వాడీ టీచర్ జీవమ్మ తదితర టీచర్లు హాజరు అయ్యి శిక్షణ కార్యక్రమం లో పాల్గొనడం జరిగింది.



## జాతీయ స్థాయి అథ్లెటిక్స్ క్రీడాకారుడికి
# నేతాజీ వాకర్స్ చేయూత

**మణుగూరు ఫిబ్రవరి 24 సూర్య న్యూస్:** జాతీయ స్థాయి అథ్లెటిక్ క్రీడాకారుడు అపక సతీష్ కు మణుగూరు నేతాజీ వాకర్స్ ఆర్థికంగా రూ.10వేలు చేయూత అందించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, దుమ్ముగూడెం మండలం, మారాయిగూడెం గ్రామానికి చెందిన అపక సతీష్ రాష్ట్ర, జాతీయ స్థాయిలో పాల్గొని ప్రతిభ కనబరిచారు. గత నెల జనవరి కేరళ కున్నాంకులంలో నిర్వహించిన అల్ ఇండియా సీనియర్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ 100, 200 మీటర్ల రన్నింగ్ విభాగాల్లో గోల్డ్, లాంగ్ జంప్ విభాగంలో బ్రాంజ్ పతకాలు సాధించాడు. ప్రస్తుతం బెంగుళూరులో జరిగే ఏసియా జాతీయ అథ్లెటిక్ క్రీడల్లో పాల్గొనేందుకు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం నేతాజీ వాకర్స్ టీమ్ దృష్టికి రావడంతో వారు వెంటనే స్పందించి మణుగూరు లోని శ్రీ భార్గవ ఆటోమొబైల్స్ లోని ఎన్ విజయ భాస్కర్ రెడ్డి, రావులపల్లి రామమూర్తి సారధ్యంలో సోమవారం రూ.10 వేలు ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా నేతాజీ వాకర్స్ మాట్లాడుతూ అథ్లెటిక్స్ జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీలలో ప్రతిభ కనబరిచి భద్రాద్రి జిల్లాకు, ప్రాంతానికి మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకు రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు నేతాజీ వాకర్స్ ఎన్ విజయ భాస్కరరెడ్డి, రావులపల్లి రామమూర్తి, తాళ్లపల్లి యాదగిరి గౌడ్, సామ శ్రీనివాస రెడ్డి, కటకం సతీష్, వడ్డాణం రమేష్, మైత్రి శంకర్ రెడ్డి, జొన్నలగడ్డ వెంకటేశ్వరరావు, వాగబోయిన నాగేశ్వరరావు, కొరిమిల్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## పేదలకు గ్రామాలలో 3 సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో
# 2 సెంట్లు స్థలాలు ఇవ్వాలి

**పెద్దవడుగూరు ఫిబ్రవరి 24 సూర్య న్యూస్:** సిపిఐ మండల సమితి అధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం దగ్గర సిపిఐ సీనియర్ నాయకులు సూర్యనారాయణ రెడ్డి సిపిఐ మండల కార్యదర్శి వెంకటరాముడు యాదవ్, సిపిఐ సీనియర్ నాయకులు నారాయణ ,ధర్నా సందర్భంగా మాట్లాడుతూ గ్రామాలలో చాలా మంది పేదలు స్థలాలు లేక ఒక్కొక్క ఇల్లులో రెండు, మూడు కుటుంబాలు ఇరుకు గదులలో కాపురాలు చేసుకుంటు ఇబ్బందులు పడుచున్నారు. ఇంటి నిర్మాణానికి లబ్ధిదారుల దగ్గర నగదులేక ప్రభుత్వము ఇచ్చే నగదు మెత్తము సరిపోక, అనేక ఇబ్బందులు ఎదుర్కోంటున్నారు. ప్రభుత్వ యంత్రాంగం క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి లబ్ధిదారులకు గ్రామాలలో మూడు సెంట్లు, పట్టణాలలో రెండు సెంట్లు ప్రకారం కాపురాలకు అనుగుణంగా ఉండే స్థలాలను ఎంపిక చేసి ప్రభుత్వ స్థలాలు కానీ ప్రైవేటు స్థలాలు కానీ గుర్తించి వారికి స్థలాలు ఇచ్చి ప్రభుత్వమే గృహ నిర్మాణానికి 5 లక్షలురూపాయలు కంకర ,సిమెంట్ ,ఇనుము వస్తువులను ఉచితంగా అందించాలని క్షేత్రస్థాయిలో ఇంటింటికీ సచివాలయము సిబ్బంది పరిశీలన చేసి నివేశన స్థలాలు,లేని వారిని పక్కా గృహలు రాని వారిని గుర్తించి ఆన్ లైన్ ఆర్జీలను నమోదుచేసి అర్హులకు న్యాయము చేయవలసిందిగా భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ద్వారా డిమాండ్ చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమములో సీపీఐ నాయకులు హుస్సేన్ పీరా, ఆదినారాయణ రంగనాయకులు సుధాకర్ గౌడ్, నాగేంద్ర,తదితరులు పాల్గోనడమైనది.



# విద్యార్థినిలకు విద్యాబుద్ధులు నేర్పించడమే మా కర్తవ్యం

**- పాఠశాలఅధ్యాపకురాలు శ్రావణి**

**రైల్వే కోడూరు ఫిబ్రవరి 24 సూర్య న్యూస్:** ఓబులవారిపల్లి మండల పరిధిలో ఉన్న కస్తూరిబా బాలికల రెసిడెన్షియల్ పాఠశాలలో ఇటీవల ఓ పత్రిక లో వచ్చిన కథనం మేరకు పాఠశాల అధ్యాపకురాలు శ్రావణి స్పందించారు అధ్యాపకురాలు శ్రావణి మాట్లాడుతూ ఇటీవల ఓ పత్రికలో ముఖద్వారం వద్ద ఎప్పుడు గేట్లు తెరిచి ఉన్నాయని కస్తూరిబా పాఠశాలకు రక్షణ లేదా అంటూ ప్రచురించడం జరిగిందని ఈ పత్రికలో ప్రచురించిన కథనాలు మమ్మల్ని ఎంతో దిగ్భ్రాంతికి గురిచేశాయని అన్నారు ఈ కథనంపై జిల్లా ఉన్నతాధికారులు షోకాజ్ నోటీసులు జారీ చేయడం జరిగిందని ఇప్పుడు షోకాజ్ నోటీసులు జారీ చేయడం చర్చలకు దారితీసిందని ఆ నోటీసులకు సమాధానం ఇవ్వాలని అధికారులు మమ్మల్ని ఆదేశించడం జరిగింది కస్తూరిబా రెసిడెన్షియల్ పాఠశాల కు రాత్రి ఉదయం సమయాలలో విద్యార్థినీలకు పాలు నిత్యవసర సరుకులు కూరగాయలు ఇలా వాహనాలు వస్తూ ఉంటాయని





ఇలా సామాన్లు తెచ్చిన వాహనాలు వెళ్లిపోగానే వాచ్ ఉమెన్ ఇట్లు వేయడం జరుగుతుందన్నారు అంతేకాకుండా జాతీయ రహదారి 716కు ఆనుకొని ఉన్న కస్తూరిబా రెసిడెన్షియల్ పాఠశాలలో విద్యార్థినిలకు సరైన పద్ధతిలో క్రమశిక్షణ నేర్పుతూ విద్య బుద్ధులు నేర్పుతూ అధ్యాపకులమైన మేము వారికి అన్ని విధాల అండగా ఉన్నామని పాఠశాలలో ఎప్పుడు కూడా ఉన్నతాధికారుల ఆదేశాలు భేఖతరు చేయకుండా నడుచుకుంటున్నామని కలెక్టర్ ఇచ్చిన సూచనల మేరకు ఎవరిని అనుమతించకుండా చర్యలు చేపట్టామని విద్యార్థినుల తల్లిదండ్రులను సైతం రెండవ శనివారం మరియు ఆదివారం మాత్రమే కలిసేటట్లు ఒకవేళ అత్యవసర పరిస్థితులు లలో మేమే ఫోన్ చేసి వారికి సమాచారం అందజేస్తామని తెలిపారు కావున పాత్రికేయులు మాపై దయవుంచి ఇకమీదట మీకు ఏదైనా సందేహాలు ఉంటే కస్తూరిబా పాఠశాల ప్రిన్సిపల్ ను సంప్రదించి మీ కథనాలు ప్రచురిస్తే సగటు మనుషులుగా ఏదో చిన్నపాటి ఉద్యోగాలు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్న మాపై ప్రభావం చూపుతోందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు పాఠశాలపై ఇలాంటి కథనాలు ప్రచురితం చేయడం వల్ల పాఠశాలకు చెడ్డపేరు వస్తుందని వివరణ కోరి ఉంటే వాస్తవాలను తెలియజేసే వారం అన్నారు.

## శ్రీ కోటి లింగాల క్షేత్రంలో...
# మహాశివరాత్రికి సర్వం సిద్ధం

**జగ్గయ్యపేట ఫిబ్రవరి24 సూర్య న్యూస్ :** మండలంలో ముక్త్యాల గ్రామంలో వేంచేసియున్న శ్రీ కోటి లింగ హరిహర మహాక్షేత్రంలో మహాశివరాత్రి సందర్భంగా



ఆలయాన్ని సిబ్బంది సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు.ప్రధాన అర్చకులు విఖానాసచార్యులు మాట్లాడుతూ కోటి లింగ హరిహర మహాక్షేత్రానికి క్షేత్ర పాలకులుగా కోనేటి రాయుడు స్వామి వారు శ్రీదేవి,భూదేవి సతీ సమేతంగా ప్రతి రోజు భక్తులతో పూజలందుకుంటున్నారన్నారు.ఈ ఆలయానికి అమృత లింగేశ్వర స్వామి,కామాక్షి అమ్మవారు,విజయ గణపతి ప్రధాన స్వామి అమ్మవార్లుగా కొలువుదీరి భక్తులతో పూజలందుకుంటున్నారు.అమృత లింగేశ్వర స్వామి వారు ఈ క్షేత్రంలో ఐదు అవతారాలతో భక్తులకు దర్శనమిస్తూ,ప్రతి రోజు అభిషేకాలతో పూజలందుకుంటున్నారన్నారు. ఈ క్షేత్రంలో అమ్మవారుకామాక్షిమాతగాదర్శనమిస్తూ, ప్రత్యేకంగా భక్తులతో ప్రతి రోజు కుంకుమ పూజలు నిర్వహించడం జరుగుతుంది.భక్తులకు విఘ్నాలు తొలగిపోయి,భక్తులకు విజయాలు చేకూరాలని విజయ గణపతి గా పూజలు అందుకుంటున్నారు.ఈ క్షేత్రంలో గణపతి,సుబ్రహ్మణ్య స్వాముల ఆరు అవతారాలతో భక్తులతో ప్రత్యేక పూజలు అందుకుంటున్నారు.స్వామి వారి ప్రతిష్టలు నిరంతరం జరుగుతూనే ఉన్నాయి.ఈ క్షేత్రంలో నవగ్రహమండపం, నందిమండప ములున్నాయి. ప్రధాన అర్చకులు సంగాపు మణికంఠ శ్రీనివాస శర్మ మాట్లాడుతూ ప్రతి రోజు స్వామి వారికి నిత్య అభిషేకాలు,పూజలు,లింగ ప్రతిష్టలు, శాంతిపూజలు, దోష నివారణపూజలు, యగ్నాలు,హెూమాలు, నవగ్రహ పూజలు జరుగుతాయని తెలియజేశారు.స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన వారికి స్వామి వారి అనుగ్రహం ఎల్లవేళలా అందుతున్నాయని,ఇప్పటికే విదేశీయులు,ఇతర రాష్ట్రాలు, ఆంధ్ర తెలంగాణా నుండి భక్తులు విచ్చేసి సుమారు రెండు లక్షలకి పైన లింగ ప్రతిష్టలు వివిధ ప్రత్యేక పూజలు చేయించుకొని స్వామి వారి అనుగ్రహంతో కీర్తి,ప్రతిష్టలు, అష్టయిశ్వర్యాలు, ఆయురారోగ్యాలను పొందారని ఆయన అన్నారు.శివరాత్రి సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు పూజలు నిర్వహించడం జరుగుతుందని యావన్మంది భక్తులందరు పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలన్నారు.ఈ క్షేత్రానికి చేరుకోవాలంటే ఆంధ్ర,తెలంగాణ నుండి బస్సు,ఆటోల సౌకర్యాలు కలవు.

## సైన్స్ డే సందర్భంగా జిల్లా పరిషత్
# ఉన్నత పాఠశాలలో సైన్స్ ఎగ్జిబిషన్

**పెద్దవడుగూరు ఫిబ్రవరి 24సూర్య న్యూస్** మండల కేంద్రంలోని విద్యాశాఖ అధికారి కార్యాలయం నందు ఫిబ్రవరి 28 సైన్స్ డే సందర్భంగా వైజ్ఞానిక సదస్సు నిర్వహించడం



పై సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ప్రభుత్వ మరియు ప్రైవేటు హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు , ప్రిన్సిపల్ లో మరియు కరస్పాండెంట్లతో మండల విద్యాశాఖ అధికారి సమావేశం నిర్వహించారు. 28వ తేదీ సైన్స్ డే సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహించడానికి నిర్ణయం తీసుకున్నామని తెలియజేశారు. ఈ ఎగ్జిబిషన్లో బయాలజీ, ఫిజికల్, సైన్స్, మాథ్స్ మరియు ఇతర సబ్జెక్టు టీచర్లు విద్యార్థులతో ప్రాజెక్టుల తయారు చేయించి మండలంలో సైన్స్ ఫెయిర్ ను జయప్రదం చేయవలసిందిగా కోరడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి ఎంఈఓ (1) రాముడు, ఎంఈవో (2) గురు ప్రసాద్, హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపల్ మరియు టీచర్లు పాల్గొనడం జరిగింది.

## అఖిలభారత పద్మశాలి మహాసభను
# జయప్రదం చేయండి

:మాచర్ల రామచంద్రరావు

**మణుగూరు ఫిబ్రవరి 24 సూర్య న్యూస్:** హైదరాబాదులో మార్చి 9న జరిగే 17వ అఖిలభారత పద్మశాలి మహాసభ ను జయప్రదం చేయాలని తెలంగాణ ప్రాంత పద్మశాలి



సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాచర్ల రామచంద్రరావు పిలుపునిచ్చారు. సోమవారం పట్టణంలోని పద్మశాలి సంఘ భవనంలో దుస్సా సమ్మయ్య ఆధ్వర్యంలో ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పద్మశాలి కుల బంధువులందరూ ఐక్యతతో ఉంటూ.. మన హక్కులను కాపాడుకోవాలన్నారు. చట్ట సభలలో కూడా మనం ఉండాలని, రాజకీయంగా ఎదగాలని సూచించారు. కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలకు అనుగుణంగా యువ తరం బాపూజీ అడుగుజాడల్లో నడవాలని తెలిపారు. మార్చి నెల 9న జరిగే మహాసభకు సంబంధించి భారీగా కుల బాంధవులు తరలిరావాలని పిలుపునిచ్చారు. అనంతరం పద్మశాలీలకు అందుతున్న ప్రభుత్వ పథకాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మండల ప్రధాన కార్యదర్శి కోటా శ్రీనివాస్, ఉపాధ్యక్షులు మహేశ్వర రమేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ రుద్ర నాగరాజు, చీఫ్ అడ్వైజర్ గుండ్ల వెంకటేశ్వరరావు (జి వి), సందా సత్యనారాయణ, చిలకా వెంకట్రామయ్య, కొరివి బసవయ్య, ఎనగాల వెంకన్న, సిరిపురం కోటేశ్వరరావు, తాటి సత్యనారాయణ, జాగరపు కనకయ్య, ఎర్రం రత్నాకర్, కానూరి రామకృష్ణారావు, కొంగర ఏడుకొండలు, దాసరి అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# జగన్ అసెంబ్లీకి కేవలం సంతకం కోసమే వెళ్ళాడు

:తెదేపా ఇంచార్జ్ బీటెక్ రవి

**పులివెందుల ఫిబ్రవరి24సూర్య న్యూస్:** పులివెందుల లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారం పులివెందుల ఇంచార్జ్ బీటెక్ రవి మీడియా సమావేశం



నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి కేవలం అసెంబ్లీలో సంతకం పెట్టడం కోసమే వెళ్లాడని బీటెక్ రవి విమర్శించారు.అసెంబ్లీ నిబంధనల ప్రకారం ఒక సభ్యుడు 60 రోజులు అసెంబ్లీకి రాకపోతే అనర్హత వేటు వేయవచ్చని నిబంధనలో ఉంది కాబట్టి ఈరోజు తన స్వార్థం కోసం వచ్చాడే తప్ప ప్రజల సమస్యలు వెలుగెత్తుదామని వారికి అండగా ఉందామని ఏ కోశానా మచ్చుకైనా జగన్ లో కనపడటం లేదని ఎద్దేవాచేశారు,పులివెందులలో ఉన్న సమస్యలు చక్కబెట్టాడు అనుకుంటే కేవలం సంతకం కోసమే వెళ్లాడ0 సిగ్గుచేటు అని అన్నారు, అసెంబ్లీ ప్రారంభమైన ఏడు నిమిషాలకి వైసిపి వాకౌట్ చేయడం ప్రజాస్వామ్యాన్ని అపహాసం చేయడమే అని బీటెక్ రవి అన్నారు.

# పేదలకు గ్రామాలలో మూడు సెంట్లు స్థలం కేంటాయించాలి

## సిపిఐ రాయదుర్గం తాలూక సమితి గుమ్మగట్ట

**రాయదుర్గం ఫిబ్రవరి 24 సూర్య న్యూస్** గుమ్మగట్ట మండలం వ్యాప్తంగా గ్రామాలోను ఇల్లు లేని నిరుపేదలతో అర్జీలు స్వీకరించి గుమ్మగట తహసీల్దార్ కీ సీపీఐ పార్టీ వినతిపత్రం లబ్ధిదారులతో కలిసి అర్జీలు అందజేశారు గత వైసిపి ప్రభుత్వం హయాంలో పేదలకు గ్రామాల్లో ఒకటిన్నర సెంట్లు పట్టణాల్లో ఒక సెంటు చొప్పున ఇళ్ల స్థలాలు పట్టాలు ఇవ్వడం జరిగింది అందులో చాలామంది పేదలకు ఇప్పటివరకు ఇళ్ల స్థలాలు చూపలేదు. గతంలో ఇచ్చే ఒక సెంటు స్థలం పేదల నివాసానికి ఏమాత్రం సరిపోదని భారత కమ్యూనిస్టు పార్టీ ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం బికేఎంయులు ప్రభుత్వానికి చెప్పినప్పటికీ ఖాతరు చేయకుండా నాటి ప్రభుత్వం మొండిగా ముందుకెళ్ళింది కాకి లెక్కలతో 32 లక్షల మందికి ఇళ్ల పట్టాలు ఇచ్చినప్పటికీ పేదలు ఆ స్థలాల పట్ల సుముఖత చూపలేదు. పైగా ఇంటి నిర్మాణానికి ఇచ్చే ఆర్థిక సహాయం కూడా కేవలం 1,80,000 మాత్రమే ప్రకటించారు ఆ ఆర్థిక సహాయంతో పునాదులు కూడా పూర్తి చేయలేదని పేదలు చెప్తున్నా వైసీపీ ప్రభుత్వం మొండిగా



ముందుకు వెళ్ళింది. వైసిపి ప్రభుత్వం పేదలకు ఇచ్చిన ఇళ్లస్థలాలు పట్టాలు నిరుపయోగకంగా మారాయి ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికలకు ముందు పేదలకు గ్రామాల్లో మూడు సెంట్లు పట్టణాల్లో రెండు సెంట్లు చొప్పున ఇళ్ల స్థలాలు ఇస్తామని ఎన్నికల హామీ అనంతరం ఇచ్చిన హామీని త్వరితగతిన ప్రారంభించాలి ప్రతి పేద ఇంటికి 4 లక్షల చొప్పున ఇస్తామని చెప్పడం కూడా జరిగింది ఇంటి స్థలాల కేటాయింపు పట్ల చంద్రబాబు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సానుకూలమే కానీ సిమెంట్ ఇసుక ఇటుక ఇనుము వాటి పరికరాలు విపరీతంగా ధరలు పెరిగిన సందర్భం అందుకు ఇనుము ఇటుక ఇసుక తదితర పరికరాలు ఉచితంగా ఇవ్వాలి 5 లక్షలకు పెంచి గృహ నిర్మాణాలు చెప్పటాలనీ సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో సచివాలయం అధికారులకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్ని సిపిఐ అనంతపురం జిల్లా కార్యవర్గ సభ్యులు నాగార్జున ఏఐవైఎఫ్ అనంతపురం జిల్లా అధ్యక్షులు కోట్రెష్ సీపీఐ గుమ్మగట్ట మండలం కార్యదర్శి తిప్పేస్వామి ఏపీ రైతు సంఘం తాలూక అధ్యక్షులు నర్సింహులు స్థానిక సిపిఐ నాయకులు రామాంజి %ూా౯ఖీ% తాలూక ఉపా అధ్యక్షులు తేజ, కలుగోడు వెంకటంపల్లి రంగచేడు తదితరగ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# 41 వ డివిజన్ లో అక్రమ నిర్మాణం

### అనుమతులు లేకుండా దర్గా ఫ్లాట్లలో పెంట్ హౌస్ లు

### కోర్టు పరిధిలో ఉన్న దర్గా వెంచర్ లో నిర్మాణాలు

**విజయవాడ ఫిబ్రవరి 24 సూర్యన్యూస్** భవానిపురం 41వ డివిజన్ దర్గా ప్లాట్లు ఎప్పటినుంచో కోర్టు వివాదంలో ఉన్నాయి. ఈ వివాదాల్లో ఉండగానే విజయవాడ



మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు ప్లాన్లు అప్రూవల్ చేయకుండా ఫీజులు మాత్రమే కట్టించుకుంటున్నారు. ఫీజులు మాత్రమే కట్టించుకొని నిర్మాణాలు సాగిపోతున్నాయి. ఇదిలా ఉండగా దర్గా ఫ్లాట్లలో ఓ నిర్మాణాదారుడు అక్రమ నిర్మాణం చేపట్టారు, ప్రశ్నించిన ప్లానింగ్ సెక్రటరీ పై విరుచుకుపడ్డాడు, నా ఇష్టం నేను కట్టుకుంటా నువ్వు ఎవరు అడగడానికి అంటూ ప్లానింగ్ సెక్రటరీ పై చిందులు తొక్కినట్లు తెలుస్తోంది, ఈ అక్రమ నిర్మాణాన్ని అడ్డుకోవాలని టౌన్ ప్లానింగ్ అధికారులు వెళ్లిన సందర్భంలో నిర్మాణా దారుడు ఆవేశంతో ఊగిపోవడానికి గల కారణాలు, రాజకీయ పలుకుబడి స్థానికంగా ఉన్న కూటమి కార్యాలయం నాకు అండగా ఉందని, ఒక్క ఫోను కొట్టానంటే సస్పెండ్ అయిపోతావ్ అంటూ బెదిరింపులకు దిగుతున్న అక్రమ నిర్మాణదారుడు, ఈ అక్రమ నిర్మాణం పై టౌన్ ప్లానింగ్ అధికారులు ఏ విధంగా స్పందిస్తారో వేచి చూడాలి.

## నూతన పెన్షన్ను...
# మంజూరు చెయ్యండి

### బోగోలు తహసిల్దార్ కు వైఎస్ఆర్సిపి నాయకులు వినతి పత్రం

**కావలి ఫిబ్రవరి 24 సూర్య న్యూస్** నూతన పెన్షన్ను మంజూరు చేయాలంటే బాగోలు మండల వైఎస్ఆర్సిపి నాయకులు ఎంపీపీ మేకల సుజాత అధ్యక్షతన ప్రజా విజ్ఞప్తి వేదిక



సందర్భంగా స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో నూతన పెన్షన్ల మంజూరు కొరకై వినతి పత్రం అందజేశారు. అలాగే వితం తువులు వికలాంగులు పడుతున్న బాధలను తహసిల్దార్ కు వివరిం చారు. అనంతరం బోగోలు వైఎస్ఆర్సిపి నాయకులు మీడియాతో మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో గత 15 నెలలుగా అనేకమంది వితంతువులు వికలాంగులు వృద్ధులు కొత్త పెన్షన్లు మంజూరు లేక ఇబ్బందులు పడుతున్నారు కావున ప్రభుత్వం వెంటనే కొత్త పెన్షన్లను మంజూరు చేసి వారిని ఆదుకునే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక మండల పరిషత్ అధ్యక్షురాలు మేకల సుజాత, జడ్పిటిసి సభ్యురాలు మద్దిబోయిన కీర్తన, ఉపాధ్యక్షురాలు మద్దిబోయిన పద్మ సీనియర్ నాయకులు మద్రి అంకుల్ అయ్యా, జిల్లా అధికార ప్రతినిధి మేకల శ్రీనివాసులు కావలి నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు ఏ కళ్యాణ్ కుమార్ ఎంపీటీసీ సభ్యులు ఏకే సుందర్ రావ్ ఎస్కే నాయబ్ రసూల్, సూరపు నేను శ్రీనివాసులు తోటపల్లి సాగర్ పోతల ప్రసాద్, గంగ పట్ల పాపయ్య రా రాజశేఖర్ ఏ కిరణ్ కుమార్, దాసరి సురేష్, అమ్మిరి శెట్టి వెంకయ్య, పద్రి రాఘవ కుమార్, పాపన్న మల్లారెడ్డి, చిన్నప్ప విజయ్ కుమార్, బర్నాడ్ మరియు వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిలిచిన వేదవతి ప్రాజెక్టు...
# నిర్మాణ పనులు చేపట్టండి

- భారత కమ్యూనిస్టు పార్టీ డిమాండ్

### అసెంబ్లీ బడ్జెట్ సమావేశంలో వేదవతి ప్రాజెక్టుకు వెయ్యికోట్ల నిధులను కేటాయించాలి

**హెూళగుంద ఫిబ్రవరి 24 సూర్య న్యూస్:** ఆలూరు నియోజకవర్గంను సస్యశ్యామలం చేసేందుకు వేదవతి ప్రాజెక్టు నిర్మించాల్సిన అవసరం ఎంతైనా ఉందని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సోమవారం మండల కేంద్రంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద గల అంబేద్కర్ విగ్రహం నుండి స్థానిక మండల తాసిల్దారు నిజాముద్దీన్ కు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందించారు.



అనంతరం సిపిఐ మండల కార్యదర్శి మారెప్ప మాట్లాడుతూ రాష్ట్రంలోనే అత్యంత వెనుకబడిన నియోజకవర్గం ఆలూరు నియోజకవర్గం అని ఆలూరు నియోజకవర్గంలో తాగునీటికి సైతం ప్రజలు ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని తుంగభద్ర దిగువ కాలువ ఇక్కడ ప్రవహిస్తున్న కూడా కరువు కాటకాలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇలాంటి వెనుకబడిన నియోజకవర్గానికి అసెంబ్లీ బడ్జెట్ సమావేశంలో 1000 కోట్ల నిధులు కేటాయించి మధ్యలో నిర్మాణం ఆపివేసిన వేదవతి ప్రాజెక్టు పనులను తిరిగి ప్రారంభించి, 8.5 టిఎంసిల సామర్థ్యంతో నిర్మించి నియోజకవర్గ ప్రజలకు తాగు సాగు నీటిని అందించేలా చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు ఎస్ కృష్ణయ్య, ఏఐటీయూసీ తాలూకా ఉపాధ్యక్షులు రంగన్న, గ్రామ కార్యదర్శులు వెంకన్న ,అబ్దుల్ సలాం సాబ్, మస్తాన్వలి, మహిళా సంఘం నాయకులు భూలక్ష్మి, బసమ్మ, కౌసర్ భాను, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి 120 రోజుల శిక్షణ కార్యక్రమంలో భాగంగా
# నాలుగో రోజు శిక్షణ కార్యక్రమం

**దేవరపల్లి ఫిబ్రవరి24సూర్య న్యూస్** దేవరపల్లి హైస్కూల్ లో ఎంఈఓ తిరుమల దాస్ ఆధ్వర్యంలో, హెచ్ఎం శ్రీలక్ష్మి అధ్యక్షతన జరుగుతున్న అంగన్వాడి 120 రోజుల శిక్షణ




కార్యక్రమంలో నాలుగో రోజున శిక్షణ కార్యక్రమానికి %ూామీా% గౌరీ శంకర్ %ూా.ా. జ% ఎస్ సుభాషిని మేడం విజిట్ చేయడం జరిగింది కార్యక్రమంలో వారు మాట్లాడుతూ అంగన్వాడీ సెంటర్ ను ఫౌండేషనల్ స్కూల్స్ గాను, అంగన్వాడీ టీచర్లను ఈసీసీఈ టీచర్లు గాను సంబోధించాలని సూచించడం జరిగింది మరియు సెంటర్లను ఏ విధంగా బలోపేతం చేయాలి అనే అంశాలపై తగు సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిడిపిఓ నాగలక్ష్మి అంగన్వాడి సెంటర్లో జరుగుతున్న కార్యక్రమాలను వివరించడం జరిగింది. ఈనాటి కార్యక్రమంలో సృజనాత్మకతకు సంబంధించిన అంశాలను చాలా అద్భుతంగా ప్రదర్శించారు మరియు ఈసీసీ డే ని ఆహ్లాదకరమైన వాతావరణంలో నాటకీకరణ రూపంలో చేయడం జరిగింది. జిల్లా రిసోర్స్ పర్సన్ మహాలక్ష్మి విజయశాంతి శ్రీదేవి నీరజ విజయలక్ష్మి శశికళ శిక్షణ ఇవ్వడం జరుగుతుంది.

# ఏప్రిల్ 14 జరుగు ఎస్సీ వర్గీకరణ జయప్రదం చేయండి

### ఎస్టీ వర్గీకరణ చేసి యానాదులకు న్యాయం చేయండి...ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటుకు నిధులు మంజూరు చేయాలి

**నెల్లూరు ఫిబ్రవరి 24 సూర్య న్యూస్** సమన్వయం సామాజిక న్యాయ దిశగా ముందుకు వెళుతూ పేదల సర్వంలో ముఖావి చర్యలు తీసుకుంటూన్నా కూటమి ప్రభుత్వానికి అభినందనలు తెలియజేస్తున్నామని గిరిజన సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కల్లూరు చిన్న పెంచలయ్య అన్నారు.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో దాదాపు పది లక్షల మంది యానాదులు ఉన్నారని రాష్ట్రంలో గిరిజనులు తెగలతో అత్యధిక జనాభా యానాదులు ఉన్నారన్నారు. గిరిజన జాతుల్లో జనాభా పరంగా మొదటి స్థానంలో ఉన్న యానాదులను గుర్తించాలని తెలిపారు. సామాజికంగా ఆర్థికంగా రాజకీయంగా వెనుకబడి ఉన్నారని వారిని ఎస్సీ వర్గీకరణ లాగా ఎస్టీ వర్గీకరణ కూడా చేసి యానాదులకు ఉద్యోగ మరియ రిజర్వేషన్ పరంగా న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.పేదరికంలో ఉన్న యానాదులు విద్యా మరియు ఉద్యోగ పోటీలలో గిరిజన తెగల వారుకు పోటీ పడడం, అన్ని విధాలుగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే టిడిపి ప్రభుత్వం యానాదులు కోసం నెల్లూరులో ప్రత్యేకంగా ఐటీడీఏ కార్యాలయం ఏర్పాటు చేసినతని అయితే ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ మరియు వైసీపీ ప్రభుత్వాలు ఐటిడిఏను నిర్వీర్యం



చేశారన్నారు ఈ నేపథ్యంలో రాష్ట్రంలో అన్ని జిల్లాల్లో ఉన్న యానాదులకు న్యాయం జరిగేందుకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరుతూ నెల్లూరు జిల్లాలోని కోవూరులో జరిగిన ఎన్నికల బహిరంగ సభలో తమరు టిడిపి అధికారంలో రాగానే యానాదులకు ప్రత్యేక కార్పొరేషన్ ఇస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు.అలాగే యువనేత నారా లోకేష్ యువ గళం పాదయాత్ర సందర్భంగా ఉమ్మడి నెల్లూరు జిల్లా వెంకటగిరి మరియు కోవూరు లో జరిగిన యానాదంలో ముఖ ముఖి కార్యక్రమంలో కూడా యానాదలకు అన్ని విధంగా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారని చెప్పారు. అయితే కూటమి ప్రభుత్వం ఏర్పడి 9 నెలలు గడుస్తున్న యానాదుల సంక్షేమం గురించి కనీసం మాట కూడా లేదని మండిపడ్డారు.. అన్ని జిల్లాల నుంచి ఏప్రిల్ 14 వ తారీఖున జరగనున్న ఎస్సీ వర్గీకరణను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

# కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలి

**ఏఐటీయూసీ ధర్నా**

**జగ్గయ్యపేట ఫిబ్రవరి24 సూర్యన్యూస్** భవన మరియు ఇతర నిర్మాణరంగ కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని సిపిఐ మరియు ఏఐటియుసి నాయకులు డిమాండ్ చేశారు.ఈ మేరకు సోమవారం బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో స్థానిక తహసిల్దార్ కార్యాలయం ముందు కార్మికులు ధర్నా చేశారు.అనంతరం తహసిల్దార్ మనోహర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పలువురు నాయకులు మాట్లాడుతూ కేంద్ర కార్మిక సంఘాలు చేపట్టిన ఎన్నో దశాబ్దాల పోరాటాల ఫలితంగా ఏర్పాటుచేసిన భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డును గత ప్రభుత్వం చేపట్టిన తప్పుడు విధానాల వల్ల నిర్వీర్యం అయిందని దుయ్యబట్టారు. పేద మధ్యతరగతి వర్గాలకు చెందిన కార్మికులు ఎన్నో ఇబ్బందులు పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి కార్మిక సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని, దారి మళ్లించిన నిధులను వెంటనే సంక్షేమ బోర్డు కు జమచేసి, పెండింగ్ లో ఉన్న 46 వేలకు పైగా క్లెయిమములను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి అంబోజి శివాజీ, పట్టణ కార్యదర్శి జూనెబోయిన శ్రీనివాసరావు, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు నీలకంఠం శివప్రసాద్, వేముల శ్రీను,బత్తుల వెంకటేశ్వర్లు, చిక్కం నాగేశ్వరరావు, నీలకంఠం నరసింహారావు కార్మికులు పాల్గొన్నారు.




**వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి తరిమెల వంశీ గోకుల్ రెడ్డిని కలిసిన**

# మండల వైకాపా నాయకులు


**శింగనమల ఫిబ్రవరి 24 సూర్య న్యూస్** వైయస్సార్సీపి రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శిగా నియమితులైన తరిమెల వంశీ గోకుల్ రెడ్డి వారిని అనంతపురం నగరంలోని వారి నివాసం నందు కలిసిన వైఎస్ఆర్సిపి శి%శీ%గనమల గ్రామ పంచాయతీ వైఎస్ఆర్సిపి నాయకులు తరిమెల వంశీ గోకుల్ రెడ్డి వారిని కలిసి అభినందించారు.ఈ సందర్భంగా వారిని సన్మానించి, పుష్పగుచ్ఛాలు అందజేశారు. వైఎస్ఆర్సిపి రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి తరిమెల వంశీ గోకుల్ రెడ్డి వారు మాట్లాడుతూ రైతులకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. రైతులకు తమ పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు.రైతుల సమస్యలపై ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తామని, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి జిల్లా ఉపాధ్యక్షులు నూర్ మహమ్మద్, మాజీ జిల్లా స్టీరింగ్ కమిటీ నెంబర్, నల్లప్ప, మాజీ నియోజకవర్గ వైసిపి విద్యార్థి విభాగం అధ్యక్షులు జెల్లీ గోపి యాదవ్, బెస్త చంద్రశేఖర్, భాస్కర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# రక్తదాన శిబిరమును జయప్రదం చేయండి

**సమాజ సేవకులు కేత లోకేష్**

**ధర్మవరం ఫిబ్రవరి 24 సూర్య న్యూస్** ధర్మవరం పట్టణము పెనుజూరు కాలనీ నూతన ప్రభుత్వ హాస్పిటల్ పక్కనగల మెహర్ బాబా సెంటర్ యందు ఈనెల 25వ తేదీ రక్త దాన శిబిరమును ఏర్పాటు చేస్తున్నట్లు కేత లోకేష్ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ శిబిరం డాక్టర్ మారు జ్ఞాపకార్థం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కీర్తిశేషులు డాక్టర్ మారు 6 దశాబ్దాల సేవ చరిత్రలో వేలమంది పోలియో బాధితులకు ఉచిత శాస్త్ర చికిత్సలను అందించడం జరిగిందని, మహిళల అభ్యున్నతిని కోరుకుంటూ 100 మంది నిరుపేద బాలికలకు నర్సు శిక్షణ అందించడం జరిగిందని తెలిపారు. డాక్టర్ మారు సేవలు ఒక్క ప్రాంతానికో పరిమితం కాకుండా విస్తృతంగా గిరిజన ప్రాంతాలలో మూఢనమ్మకాల నిర్మూలనకు కూడా కృషి చేయడం జరిగిందని తెలిపారు. డాక్టర్ మారు తండ్రి ఘోర సాంస్కృతిక వారసురాలిగా తన సేవా కార్యక్రమాలలో గొప్ప విజయమును సాధించడం జరిగిందని తెలిపారు. అందుకే వీరి సేవలను ధర్మవరం స్వచ్ఛంద సంస్థలు కొనియాడుతూ రెడ్ క్రాస్, ఎన్జీవోల సహాయముతో ఈ రక్తదాన శిబిరమును నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శిబిరా నిర్వాహకులుగా 11 స్వచ్ఛంద సంస్థలు పాల్గొంటున్నాయని తెలిపారు. కావున రక్తదానం చేయువారు అధిక సంఖ్యలో పాల్గొని, శిబిరాన్ని విజయవంతం చేయాలని వారు తెలిపారు.



# ప్రజా సమస్యలను పరిష్కరించండి

**పి4, ఎంఎస్ఎంఈ, మిస్సింగ్ హౌస్ హెూల్డ్ డేటా సర్వేలను వేగవంతంగా పూర్తిచేయండి**

**పిజిఆర్ఎస్ కార్యక్రమంలో 168 దరఖాస్తులు : జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

**శ్రీశైలం ప్రాజెక్ట్ ఫిబ్రవరి 24 సూర్య న్యూస్ :** ప్రజా సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించి నాణ్యతతో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం సున్నిపెంటలోని తాసిల్దార్ కార్యాలయం నుండి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి సారించి నాణ్యతతో పరిష్కరించాలన్నారు. స్వీకరించిన ప్రతి అర్జీని అధికారులు చదివి అధికారి లాగిన్ లో తప్పనిసరిగా ఆమోదించడంతో పాటు వితిన్ ఎస్ఎల్ఎలోగా నాణ్యతతో పరిష్కరించాలని తెలిపారు. రీ ఓపెన్ అయిన దరఖాస్తులను అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలించి పూర్తి చేయాలని సూచించారు. సీఎమ్ఓ కార్యాలయము, ఉప ముఖ్యమంత్రి, ఇతర ప్రముఖుల నుంచి వచ్చిన అర్జీలకు అధికారులు ప్రాధాన్యత ఇస్తూ ఎప్పటికప్పుడు పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. కింది స్థాయి అధికారులు పరిష్కరించిన అర్జీలకు సంబంధించిన ఎండార్స్మెంట్లను జిల్లా స్థాయి అధికారులు చదివి సమస్యలను ఏవిధంగా పరిష్కరిస్తున్నారో తెలుసుకొని ఆడిట్ ఎప్పటికప్పుడు పూర్తి చేయాలన్నారు. గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా పి4 సర్వే, మిస్సింగ్ హౌస్ హెూల్డ్ డేటా, ఎంఎస్ ఎంఈ సర్వే, చిల్డ్రన్ ఆధార్ అప్డేట్ లను మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. అన్ని పారామీటర్లలో బనగానపల్లి, బేతంచెర్ల, సిరివెళ్ల మండలాలు వెనుకబడి ఉన్నాయని ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పెండింగ్లో ఉన్న సర్వే ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. జిల్లా వ్యాప్తంగా పిజిఆర్ఎస్ కార్యక్రమంలో 168 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి దరఖాస్తు సమర్పించారు. ఈ సమస్యలన్నీ నిర్ణీత కాల పరిమితులోగా పరిష్కరించాలని ఎండార్స్ చేస్తూ కలెక్టర్ అధికారులను ఆదేశించారు.



# మానవ హక్కులకై కలిసి పోరాడుదాం స్వేచ్ఛను సాధిద్దాం

**ఉదయగిరి ఫిబ్రవరి 24: సూర్య న్యూస్** జిల్లాలోని ఉదయగిరి మరియు ఆత్మకూరు నియోజకవర్గంలో నూతనంగా ఎన్నిక చేయబడినటువంటి హ్యూమన్ రైట్స్ ఆఫ్ గరుడవేగ సంస్థ తరపున ఆదివారం నెల్లూరుపాలెం టిడ్కో అపార్ట్మెంట్ లో హ్యూమన్ రైట్స్ సభ్యులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా నేషనల్ ప్రెసిడెంట్ యు. రాంబాబు మాట్లాడుతూ, ఎక్కడ అన్యాయం జరిగినా మా వంతు కృషి మేము చేస్తామని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుత కాలంలో జరుగుతున్నటువంటి అన్యాయ అక్రమాలకు సామాన్య ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని అదేవిధంగా చిన్న పిల్లలపై మహిళలపై జరుగుతున్న అరాచకాల విషయంలో మా వంతు కృషి మరియు న్యాయపోరాటం చేసి బాధితులకు సరైన న్యాయం జరిగేలా చూస్తామని అన్నారు. మరి ముఖ్యంగా ఈ మధ్యకాలంలో మహిళలపై జరుగుతున్న అత్యాచారాల విషయంలో చట్టపరమైన శిక్షలు అమలు పరచాలని తెలిపారు. అలాగే పేద ప్రజలకు సంబంధించి నీటి వనరులు వారి జీవన శైలి ఉపాధి అభివృద్ధికి మరియు మా వంతు సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. తదుపరి నేషనల్ జనరల్ సెక్రెటరీ ఎస్ ఆంజనేయులు మాట్లాడుతూ ఆత్మకూరు మరియు ఉదయగిరి నియోజకవర్గం అభివృద్ధికి నోచుకోని ప్రాంతాలుగా ఉండటం వలన ఈ ప్రాంత ప్రజలకు మా ఎన్జీవో గరుడువేగ స్వచ్ఛంద సంస్థ ద్వారా స్త్రీలకు,





నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తామని అలాగే ఈ ప్రాంతంలోని పేద ప్రజలకు వారి జీవన విధానానికి మార్పు తీసుకొస్తామని ఆయన అభిప్రాయపడ్డారు. ఇందులో భాగంగానే టిడిపి మహిళా కార్యదర్శి పులిమి శైలజా రెడ్డి మాట్లాడుతూ, ఈరోజు మహిళలకు రక్షణ కరువైందని,ఈ విషయం పై రాష్ట్ర ప్రభుత్వం మహిళలల పై జరుగుతున్న అఘాయిత్యాలకు తగిన విధంగా చర్యలు చేపడుతుందని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వంలో ఏ ఒక్క మహిళకు అన్యాయం జరగకుండా రక్షణ ఉంటుందని అన్నారు. అదేవిధంగా నా వద్దకు వచ్చిన ఎన్నో సమస్యని పరిష్కరించానని అన్నారు . అలాగే ఈరోజు ఏర్పాటు చేసినటువంటి హ్యూమన్ రైట్స్ సభ్యులకు అన్నివేళలా అందుబాటులో ఉంటానని, అందరం కలిసికట్టుగా పని చేద్దామని అన్నారు. అనంతరం ఆత్మకూరు ఎస్సై జిలాని మాట్లాడుతూ, హ్యూమన్ రైట్స్ సభ్యులకు ఎప్పుడూ కూడా మా సహాయ సహకారాలు ఉంటాయని, అందరం కలిసి పని చేద్దామని, మా వంతు కృషి మేము మీకు అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ హ్యూమన్ రైట్స్ గరుడవేగ ఆర్గనైజేషన్ ప్రెసిడెంట్ స్టీఫెన్ , రాష్ట్ర సెక్రటరీ మహిళా వింగ్ నాగ కీర్తి, నేషనల్ వైస్ ప్రెసిడెంట్ మహిళా వింగ్ శారదాదేవి , నేషనల్ జనరల్ సెక్రెటరీ ఎస్ ఆంజనేయకుమార్, టిడిపి మహిళా కార్యదర్శి పులి మీ శైలజ రెడ్డి, నెల్లూరు జిల్లా ప్రెసిడెంట్ డి పౌల్, నెల్లూరు జిల్లా జనరల్ సెక్రెటరీ అజయ్ కుమార్, ఆత్మకూరు మరియు ఉదయగిరి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అభాగ్యలకు అన్న వితరణ కార్యక్రమం

**: రజిని ట్రస్టు & రక్త బంధం**

**ధర్మవరం ఫిబ్రవరి 24 సూర్య న్యూస్** పట్టణం లో రజిని ట్రస్టు రక్త బంధం ట్రస్ట్ ఆధ్వర్యంలో వరలక్ష్మి.నాగేంద్ర కుటుంబ సభ్యులు సహకారం తో ధర్మవరం రైల్వే స్టేషన్ చుట్టుపక్కల నిరాశ యాత్రీకులకు అన్నదానము చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సంతోష్ మాట్లాడుతూ అభాగ్యులకు అన్నదానంచేయడం గొప్పదానం ఇలాంటి కార్యక్రమాలు చేయడం చాలా సంతోషంగా ఉంది ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు జయ ప్రకాష్. పాల్గొనడ మైనది మన ఇంట్లో లో జరిగే ఫంక్షన్లకు కానీ .వర్ధంతి కానీ మనకు ఉన్నదాంట్లో కొంతైనా పేదవారికి పంచడం చాలా సంతోషకరమని తెలియజేశారు. అన్నదానము రక్తదానం చేయాలనుకున్నవాళ్లు 9391553146. 9731135903 ఫోన్ నెంబర్ సంప్రదించాలని నాగరాజు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు జయ ప్రకాష్ కుమారు. నాగరాజ్ సంతోష్.తదితరులు పాల్గొని దాతలకు కృతజ్ఞతలు తెలియజేశారు.





# అన్నదాన సత్రంలో కాంస్య విగ్రహం ఆవిష్కరణ

**హిందూపురం ఫిబ్రవరి 24 సూర్య న్యూస్** నియోజకవర్గం పరిధిలోని లేపాక్షి మండల కేంద్రంలో వెలసిన వీరభద్ర స్వామి అన్నదాన సత్రంలో సోమవారం అన్నపూర్ణేశ్వరి కాన్సర్ విగ్రహాన్ని తెలంగాణ ఆర్టిసి ఎండి సజ్జనార్ ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్టీసీ ఎండీ సజ్జనార్ మాట్లాడుతూ ఆలయానికి విచ్చేసే భక్తులకు అన్నదానం చేసి ఎంతో పుణ్యం కట్టుకోవడం మీ వంతైందని కమిటీ సభ్యుల గూర్చి తెలియజేశారు. అనంతరం ఎండి సజ్జనార్ అన్నదాన సత్రానికి పదివేల రూపాయలు విరాళం అందజేసినట్లు ఆలయ కమిటీ సభ్యులు రాంప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా లేపాక్షి ఎస్సైను ఎండి సజ్జనార్ దుశాలవతో సన్మానం గావించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు హిందూపురం రూరల్ సీఐ ఆంజనేయులు తదితరులు ఉన్నారు.



**కాలినడకన వచ్చి శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్లను**

# దర్శించుకున్న ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి

**శ్రీశైలం(దేవస్థానం) ఫిబ్రవరి 24 సూర్య న్యూస్ :** నల్లమల అరణ్యంలో సుమారు 40 కిలోమీటర్ల దూరం కాలినడకన సోమవారం ఉదయం శ్రీశైలం చేరుకున్న నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్లను దర్శించుకున్నారు. ఆత్మకూరు మండలం వెంకటాపురం మీదుగా అభయారణ్యంలో పాదయాత్రతో బైర్లూటి, నాగలూటి, నెక్కంటి పెచ్చెరువు భీముని కొలను కైలాస ద్వారం మీదుగా రెండు రోజుల పాదయాత్రతో మహా శివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీశైలం చేరుకొని ముందుగా సాక్షి గణపతి స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం సోమవారం శ్రీశైలం భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్లను నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి దర్శించుకున్నారు. దర్శనార్థం వచ్చిన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరికి ఆలయ గోపురం వద్ద ఆలయ మర్యాదలతో శ్రీశైల దేవస్థానం కార్యనిర్వహణాధికారి శ్రీనివాసరావు సాదర స్వాగతం పలికారు. వేద పండితులు, అర్చకులు ఆశీర్వచనం పలికి శేష వస్త్రంతో సన్మానం చేసి, తీర్థ ప్రసాదం అందించారు. ఎంపీ వెంట దేవస్థానం పిఆర్ఓ శ్రీనివాసరావు, ఎంపీ బైరెడ్డి శబరి చెల్లెలు బైరెడ్డి శర్వాణి, తదితర కుటుంబ సభ్యులు, టీడీపీ నాయకులు ఉన్నారు.



# కామ్రేడ్ బడా సుబ్బిరెడ్డి కు ఘనంగా నివాళులు

**ధర్మవరం ఫిబ్రవరి సూర్య న్యూస్24 :** పట్టణం లో కామ్రేడ్ బడా సుబ్బిరెడ్డి మరణం పట్ల బాధను వ్యక్తం చేస్తూ కామ్రేడ్ ఇంటి వద్దకు సిపిఎం, సిఐటియు నాయకులు వెళ్లి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు జంగాలపల్లి పెద్దన్న సిపిఎం పార్టీ నాయకులు ఎస్ హెచ్ భాష, ఏ మారుతి, సిఐటియు నాయకులు జెవి రమణ టి అయూబ్ ఖాన్ ఎల్ ఆదినారాయణ, ఎస్ రఫీ మాట్లాడుతూ కామ్రేడ్ బడాసుబ్ రెడ్డి ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి , రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా దాదాపు 40 సంవత్సరాలుగా పనిచేస్తూ నిరంతరం రైతుల కోసం ప్రజల కోసం అనేక రకాల పోరాటాలు నిర్వహించి చివరి శ్వాస వరకు సిపిఎం పార్టీ అభివృద్ధి కోసం పనిచేసిన వ్యక్తి బడా సుబ్బిరెడ్డి అని తెలిపారు.అనేక గ్రామీణ ప్రాంతాలలోని రైతుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తూ రైతుల కోసం అనేక రకమైన పోరాటాలు నిర్వహించి నారని,పేదలకు ఇళ్ల స్థలాలు సాధించడంలో అనేక రకాల పోరాటాల నిర్వహించినాడని,, అనేక రకాల పోరాటాలు నిర్వహించిన కామ్రేడ్ బడా సుబ్బిరెడ్డి అనారోగ్య కారణాల వలన మరణించడంతో ఏపీ రైతు సంఘానికి పేదలకు తీరని లోటని వారు ఆవేదన వ్యక్తం చేశారు.



**ఎంఎల్ఏ బాల నాగిరెడ్డి చొరవతో మండలంలో**

# 108 అంబులెన్స్ వాహనం

**కౌతాళం ఫిబ్రవరి 24 సూర్య న్యూస్:** కౌతాళం గ్రామంలోని గత సర్వ సభ సమావేశం లో 108 అంబులెన్స్ కౌతాళం గ్రామం లోనే ఉండాలని సభ ద్వారా కౌతాళం సర్పంచ్ పాల్ దినకర్ అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగింది.వెంటనే అధ్యక్షులు యస్.కే అమ్రేష్ ఎంపీపీ వైస్ ఎంపీపీ బుజ్జీ స్వామి, కో- ఆప్షన్ నెంబర్ మాబు సాబ్ వారు స్పందించి తక్షణమే ఎమ్మెల్యే బాల నాగిరెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఎంఎల్ఏ బాలనాగిరెడ్డి తక్షణమే స్పందించి గతంలో ఉరుకుంద గ్రామంలో ఉన్న 108 అంబులెన్స్ ను కౌతాళం గ్రామంలోనే ఉండే విధంగా ఎంఎల్ఏ బాల నాగిరెడ్డి చొరవతో కౌతాళం శ్రీ శక్తి భవనము దగ్గర ఉండేటట్టు అధికారులు తీసుకోని రావటం జరిగింది. ఈ సమస్యకు సహకరించిన ప్రతి నాయకులకు గ్రామ ప్రజలు ధన్యవాదాలు తెలియజేశారు.



# ఎంపిజె రాయలసీమ ప్రాంతీయ కార్యాలయం ప్రారంభం

**ప్రొద్దుటూరు ఫిబ్రవరి 24 సూర్య న్యూస్ :** స్థానిక పట్టణం సైదా గారి వీధి లో మూమెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ రాయలసీమ ప్రాంతీయ కార్యాలయం ప్రారంభకులు ఎంపీజీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ అబ్దుల్ ఖదీర్ మరియు ఎంపీజే రాష్ట్ర అధ్యక్షులు అబ్దుల్ రజాక్ చేతుల మీదుగా ఎంపీజే రాయలసీమ ప్రాంతీయ కార్యాలయం ప్రారంభించారు అబ్దుల్ ఖదీర్ మాట్లాడుతూ ఎంపీజే రాష్ట్ర వ్యాప్తంగా బాధితులకు అండగా ప్రభుత్వ పథకాలను ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ సలీం. ఎంపీజే రాయలసీమ ఇంచార్జ్ ఎండి అయూబ్ ఖాన్. జిల్లా అధ్యక్షులు జాకీర్. పట్టణ అధ్యక్షులు హుస్సేన్ భాష కార్యదర్శి రఫిక్. సభ్యులు రవి. అల్లా బకాష్ సభ్యులు పాల్గొన్నారు.



# అధికారుల నిర్లక్ష్యం తో బాధితుల ఆవేదన

**తారుమారైన తారికులు... రెవెన్యూ కోర్ట్ నోటీసులలో అవకతవకలు..!**

**నెల్లూరు ఫిబ్రవరి 24 సూర్య న్యూస్** ఇందుకూరుపేట మండలం కొత్తూరు పంచాయతీ పాముల వారి గ్రామం కు చెందిన రైతులు సోమవారం జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. నెల్లూరు ఆర్డిఓ కార్యాలయం లో సిబ్బంది తమకు అన్యాయం చేశారని గ్రామ ప్రజలు జెసి కి విన్నపించుకున్నారు. వివరాలో వెళితే తమ్మారెడ్డి మాధవయ్య, మల్లికార్జున, ఆదిశేషయ్య, రమేష్, రమణయ్య, అనే రైతులకు సంబంధించిన కులావ బల్ల బాట కలిగి ఉండగా రి సర్వే లో అక్రమంలో గురి అయిన ఆక్రమించిన వీరయ్య తన పొలాలకు బాట లేకుండా కంచనాటి వేశారని ఈ విషయమై మండల తాసిల్దారు ఆర్డీవోలకు ఫిర్యాదు చేయగా అధికారులు పరిశీలించే రెవెన్యూ కోర్టుకు నోటీసులు పంపించడం జరిగింది. దానికి సంబంధించి మొదటిసారి విచారణ చేయుటకు ఆర్టీవో కార్యాలయంకు పిలవగా ఆక్రమించిన న మీరయ్య మొదటి విచారణకు హాజరు కాలేదు రెండోసారి విచారణకు నోటీసులు పంపించటగా నెల్లూరు ఆర్డీవో సిబ్బంది సీనియర్ అసిస్టెంట్ తమకు ఇచ్చే నోటీసుల్లో ఫోర్జరీ చేసి విచారణకు హాజరయ్యే తేదీ, నెల మార్చివేసి తమకు ఇచ్చారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు ఇచ్చిన నోటీసుల్లో ఒకరికి 11 -2-25 ఇవ్వగా మాకు మాత్రం 11- 3 -2025 ఇచ్చారని విచారణకు హాజరుకాకుండా చేశారని సదరు రైతు తమకు అన్యాయం చేసిన నెల్లూరు ఆర్డిఓ ఆఫీస్ సిబ్బంది సీనియర్ అసిస్టెంట్ పై విచారణ జరిపి అతని పై చర్యలు తీసోని తమకు న్యాయం చెయ్యాలి అంటూ జాయింట్ కలెక్టర్ కు విన్నపించుకున్నారు. ఈ కార్యక్రమంలో మల్లికార్జున ఆదిశేషయ్య రమేష్ రమణయ్య సుబ్బరామయ్య తదితరులు పాల్గొన్నారు.



సూర్య
మంగళవారం 25 ఫిబ్రవరి, 2025

### ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియాల్లో ఒకరిని అక్కున చేర్చికోవడం..

# మరొకరిని పక్కకు నెట్టడం సమంజసం కాదు!

**రాజకీయ పార్టీలు మధ్య విబేధాలు, మీడియా పై రుద్దోద్దు**

**ఇది గౌరవ సభేనని పక్షపాత ధోరణి విడనాడి చాటి చెప్పండి**

**ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్స్ అసోసియేషన్ డిమాండ్**

**విజయవాడ ఫిబ్రవరి 24 సూర్య న్యూస్ :** అసెంబ్లీ కవరేజికి అన్ని మీడియా లకు అవకాశం ఇవ్వాలని ఒకరిని అక్కున చేర్చుకొని మరొకరిని పక్కకి నెట్టడం మీడియా ని అవమానించడమే అవుతుందని ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్స్ అసోసియేషన్ నాయకులు తెదేపా ప్రభుత్వ తీరును తీవ్రంగా ఖండించారు. ఇది యావత్తు విలేకరుల సమాజాన్ని అవమానించడమే అవుతుందని ఏ పి ఎమ్ పి ఏ రాష్ట్ర అధ్యక్షులు వీర్ల శ్రీరామ్ యాదవ్, ఉపాధ్యక్షులు యేమినేని వెంకట రమణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాఖమూరి మల్లిఖార్జునరావు,విజయవాడ నగర అధ్యక్షులు తాళ్ళూరి అనీల్ కుమార్, కార్యదర్శి గుర్రం శ్రీనివాసరావు ఓ సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు.రాష్ట్ర శాసనసభ సమావేశాల కవరేజికి కొన్ని పత్రికల, చానళ్ల,రిపోర్టర్లను అనుమతించకపోవడం పట్ల వారు విచారం వ్యక్తం చేశారు. ఏ రాజకీయ పార్టీల నాయకులు సభలు సమావేశాలు ఏ సమయంలో పెట్టినా సామాజిక బాధ్యతగా పరుగులు తీసి ప్రజలకు వార్తలు అందించే విలేకరులను విభజించి దూరం చేయడం సరైనది కాదని వారా ప్రకటనలో ఆవేదన వ్యక్తంచేశారు. రాజ్యాంగంలో చట్టసభలకు అత్యున్నత గౌరవం ఉందని, అదే విధంగా పత్రికా రంగానికి కూడా నాలుగో స్థంభంగా కీలకస్థానం ఉందని, శాసనసభ కవరేజికి అన్ని పత్రికల చానళ్ల విలేఖరులకు అవకాశం ఇవ్వాల్సి ఉండగా కొందరికి అనుమతి ఇచ్చి మరికొందరికి ఇవ్వకపోవడం విచారకరమని వారు ప్రభుత్వంని సలహా ఇచ్చారు. మీడియా పట్ల అలాంటి పక్షపాత ధోరణులు కొనసాగడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదని యూనియన్ నాయకులు ఆ ప్రకటనలో అభిప్రాయ పడ్డారు. ఈ విషయంలో రాష్ట్ర శాసనసభ స్పీకర్ అలాంటి నిర్ణయం తీసుకుంటారని తాము ఊహించలేదని, అపారమైన రాజకీయ అనుభవం, ప్రజాస్వామ్య పరిణతి కలిగిన సభాపతి తమ నిర్ణయాన్ని పునరాలోచించాలని రాష్ట్ర చరిత్ర కి కళంకిత చర్యలు తగదని ఏ పి ఎమ్ పి ఏ నాయకులు హితవు పలికారు. గతంలో వైఎస్ ఆర్సీపీ ప్రభుత్వ హయాంలో కొన్ని పత్రికలు , ఛానెళ్ల ప్రతినిధులకు శాసనసభ కవరేజికి అవకాశం నిరాకరించడం జరిగిందని , అవే తప్పులను కూటమి ప్రభుత్వం కొనసాగించడం 2024 ఎన్నికల తీర్పులోని ప్రజాస్వామ్యస్ఫూర్తికి విరుద్ధమని వారు పేర్కొన్నారు.అలాగే ముఖ్యమంత్రి అధికారిక సమావేశాలకు కూడా కొన్ని పత్రికలు చానల్స్ ను పిలవకపోవడం తగదన్నారు. గౌరవ శాసనసభ స్పీకర్, ప్రభుత్వం తమ నిర్ణయాన్ని పునః పరిశీలించి , మీడియా ప్రతినిధులు అందరికీ అవకాశం ఇవ్వాలని , రాష్ట్రంలో పత్రికా స్వేచ్ఛకు భంగం కలగకుండా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ కార్యక్రమాలకు, అసెంబ్లీ సమావేశాలకు టీవీ 9, ఎన్టీవీ, టెన్ టీవీ, సాక్షి టీవీ, సాక్షి పేపర్ తో పాటు మిగిలిన అన్ని చానల్స్, పేపర్స్ కు అనుమతి ఇవ్వాలని ఇలాంటి పరిస్థితి ముందు ముందు రాకుండా ఇది ముమ్మాటికీ గౌరవ సభే నని ప్రభుత్వం చాటి చెప్పే విధంగా తమ పక్షపాత ధోరణి విడనాడాలని సోమవారం ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

### విద్యార్థులు ఉన్నత శిఖరాన్ని అధిరోహించాలంటే

# తొలిమెట్టు పదవ తరగతి

**- ప్రధానోపాధ్యాయులు నజీర్ అహ్మద్**

**హొళగుంద ఫిబ్రవరి 24 సూర్య న్యూస్:** విద్యార్థులు తమ విద్యా జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలంటే ముందు పదవ తరగతి వారికి తొలిమెట్టని మండల





కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నజీర్ అహ్మద్ అన్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని స్థానిక పాఠశాలలో పదవ తరగతి విద్యార్థుల సరస్వతి పూజ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థుల పట్ల మాట్లాడారు. విద్యార్థులకు తొలిమెట్టు పదవ తరగతి ఈమెట్టులో ఎవరు ఏది కావాలన్నా ముందు తొలిమెట్టు ఏకాగ్రతతో ఉత్తీర్ణత సాధిస్తే ఆ తర్వాత ఉన్నత శిఖరాలు అవే అధిరోహించవచ్చని సూచించారు. ముందుగా శాస్త్రవేత్తంగా విద్యార్థిని విద్యార్థుల సమక్షంలో సరస్వతీ పూజ నిర్వహించి, ఆ తరువాత విద్యార్థుల మెళకువలు, పరీక్షలు అంటే ఏ విధంగా తయారు కావాలో వారికి అవగాహన కల్పించారు. అనంతరం పాఠశాలలోనే విద్యార్థులతో కలిసి మధ్యాహ్నం భోజనాన్ని గావించి, విద్యార్థుల వీడ్కోలు సభలో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సాంస్కృతిక కార్యక్రమాలలో విద్యార్థిని విద్యార్థులు డాన్సులు చిన్ని చిన్ని నాటకాలు డ్రామాలు వేసి అలరించారు. అనంతరం చివరకు ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు వారంతా కలిసి వేసిన సినిమా పాటల స్టెప్పుల్లో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు వారంతా కలిసి డ్యాన్సులతో విద్యార్థిని విద్యార్థులను ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో 10వ తరగతి విద్యార్థినే విద్యార్థులు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# మహానందిలో బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ

**వైభవంగా ధ్వజారోహణం...మయూర వాహనంపై మహానందిశ్వరుడు**









**మహానంది ఫిబ్రవరి 24 సూర్య న్యూస్ :** ఉమ్మడి కర్నూలు జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన మహానంది క్షేత్రంలో సోమవారం మహాశివరాత్రి బ్రహ్మోత్స వాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. ఆలయ ఈవో నల్లగాలో శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో వేద పండితులు రవిశంకర్ అవధాని, ప్రధాన అర్చకులు మావిళ్ళపల్లి అర్జున శర్మ, రిత్వికులు ఆధ్వర్యంల ఉదయం నుంచి రాత్రి వరకు విశేష పూజలు నిర్వహించారు. వేద పండితుల రవిశంకర్ అవధాని పండిత బృందం ఆధ్వర్యంలో ఉదయం గణపతి పూజ ఉత్సవమూర్తులకు కంకణ ధారణ పూజలతో బ్రహ్మోత్స వాలు ప్రారంభమయ్యాయి అనంతరం సాయంత్రం ధ్వజారోహణ పూజలు శాస్త్రక్తంగా చేపట్టారు. రాత్రి మహానంది సుర దంపతులు మయూర వాహనంపై కొలువై ఆలయ ప్రాంగణంలో విహరించారు. ఉత్సవాలు ప్రారంభం కావడంతో వివిధ ప్రాంతాల నుంచి వేలాది సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. మహానందిస్తులను గ్రామోత్సవం తిలకించి మహానంది ఈశ్వరాయ నమః అంటూ ప్రాణమిల్లారు, బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించారు.

# తలకోన సిద్దేశ్వర బ్రహ్మోత్సవాలకు నూతన బస్సు ప్రారంభం

**చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తనాన్ని ఆదేశాలతో భాకరాపేట తలకోన నూతన సర్వీస్ : ట్రస్ట్ చైర్మన్ సోమనాథ్ రెడ్డి**

**చిన్నగొట్టిగల్లు ఫిబ్రవరి 24 సూర్యన్యూస్** తలకోన సిద్దేశ్వర బ్రహ్మోత్సవాలకు భాకరాపేట తలకోన నూతన బస్సును చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తన నాని ఆదేశాలతో భాకరాపేట నుంచి తలకోనకు ఆర్టీసీ అధికారులతో బస్సు సర్వీసును చైర్మన్ సోమనాథ్ రెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా టెస్ట్ చైర్మన్ సోమనాథ్ రెడ్డి మాట్లాడుతూ తలకోన బ్రహ్మోత్సవాలకు సమీక్ష సమావేశానికి హాజరైన ఎమ్మెల్యే పులివర్త నాని నెరవేలు గ్రామస్తులు మరియు తలకోన చైర్మన్ ట్రస్టు సోమనాథ్ రెడ్డి తలకోనకు వచ్చే భక్తుల సౌకర్యానికి అధిక సంఖ్యలో హాజరవుతారని గ్రహించిన చైర్మన్ సోమనాథ్ రెడ్డికమిటీ సభ్యులు పులివర్తి నాని దృష్టికి తెలియజేయడంతో మన చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని




వెంటనే స్పందించి ఆర్టీసీ అధికారుల తో సంప్రదించి భాకరాపేట ఉదయం నుంచి సాయంత్రం వరకు తలకోన బస్సు తిరిగే విధంగా బస్సు సర్వీసును చైర్మన్ సోమనాథ్ రెడ్డి మరియు కమిటీ సభ్యులు ప్రారంభించారు. భాకరాపేట తలకోన బస్ సర్వీసు ను భక్తులకు సౌకర్యం కల్పించినందుకు ఎర్రవారిపాలెం మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు కూటమి కార్యకర్తలు భాకరాపేట గ్రామ ప్రజలు చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తనానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు దేశిరెడ్డి రఘునాథ్ రాయపాటి బాలకృష్ణ ప్రసాద్ మనోహర మల్లూరు దేవి రఘునాథరెడ్డి శివరామిరెడ్డి శివకుమార్ మరియు కూటమి పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

### మధురపూడి విమానాశ్రయం సమీపంలో

# యువకుడుకి రోడ్డు ప్రమాదం

**అంబులెన్స్ గా మారిన సీఐ వాహనం**

**తూర్పుగోదావరి /కోరుకొండ ఫిబ్రవరి 24 సూర్య న్యూస్:** మధురపూడి విమానాశ్రయం సమీపంలో యువకుడు రోడ్డు ప్రమాదానికి గురైందని యువకుడు తలకు తీవ్ర



గాయాలయ్యాయి. అదే సమయంలో అటుగా వస్తున్న కోరుకొండ నార్త్ జోన్ సిఐ సత్య కిషోర్ తన వాహనాన్ని ఆపి , అంబులెన్స్ కి సమాచారం అందించారు. అప్పటికే యువకుడు తలకు బలమైన గాయం కావడంతో సీఐ తన వాహనంలోనే ఆసుపత్రికి తరలించాలని సిబ్బందికి సూచించారు. అనంతరం సిఐ సత్య కిషోర్ మాట్లాడుతూ, వాహనాలపై ప్రయాణించేవారు తప్పనిసరిగా తలకి హెల్మెట్ ధరించాలని, దానివల్ల ప్రయాణ సమయంలో సంభవించే ప్రమాద నష్ట తీవ్రతను తగ్గించడానికి వీలుంటుంది అన్నారు. అదేవిధంగా తల్లిదండ్రులు తమ చిన్నారులు కదలికలపై తప్పనిసరిగా పర్యవేక్షణ ఉండాలని, ద్విచక్ర వాహనాలపై వేగంతో ప్రయాణించకుండా ఎప్పటికప్పుడు హెచ్చరిస్తూ ఉండాలని సూచించారు. భావితరాల భవిష్యత్తు ఉన్న విద్యార్థులు, మితిమీరిన వేగాలతో ప్రయాణిస్తూ, జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు.

### ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన కింద

# రైతు భరోసా నిధులు విడుదల

**యాడికి ఫిబ్రవరి 24 సూర్య న్యూస్:** మండలంలోని అన్ని రైతు భరోసా కేంద్రాలలో ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన పథకం (పీఎం కిసాన్) 19 వ విడత నిధులు



విడుదల కార్యక్రమాన్ని ప్రత్యక్షంగా వీక్షించేలా ఏర్పాటులు చేయడం జరిగింది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేతుల మీదుగా సోమవారం భగల్పూర్ బీహార్ రాష్ట్రంలో విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని అన్ని రైతు సేవ కేంద్రాలలో ప్రదర్శించడం జరిగింది. ఈ కార్యక్రమానికి రైతులు హాజరై ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సందేశాన్ని వినడం జరిగింది. యాడికి మండలంలో ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధికి సంబంధించిన పథకంలో 7811 మంది రైతులు అర్హులుగా ఉన్నారు. వీరికి 19వ విడతలో ప్రతి రైతుకు 2000 రూపాయల చొప్పున 7811 మంది రైతులకు ఒక కోటి 56 లక్షల 22 వేల రూపాయలు మంజూరు అవ్వడం జరిగినది. ఈ డబ్బులు రెండు మూడు రోజులలో అర్హులైన రైతుల ఖాతాలలో జమ కావడం జరుగుతుంది. అర్హులై ఉండి ఎవరికైనా రైతులకు నిధులు జమ కాకపోతే సంబంధిత రైతు సేవ కేంద్రంలో కానీ వ్యవసాయ అధికారిని కానీ సంప్రదించవలసినదిగా కోరడమైనదని మండల వ్యవసాయ అధికారి మహబూబ్ బాషా తెలియజేశారు.

### ఒలింపిక్స్ క్రీడలను ఆలోచించే విధంగా

# శ్రీ చైతన్య స్కూల్ దేవరపల్లి

**దేవరపల్లి ఫిబ్రవరి 24 సూర్య న్యూస్** స్థానిక శ్రీచైతన్య పాఠశాలనందు స్పోర్ట్స్ మీట్ ఒలింపిక్ క్రీడలను అలరించే విధంగా జరిగాయి ఈకార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ప్రీ



ప్రైమరీ జోనల్ ఇన్ ఛార్జ్ "షమ్మీ" మేడమ్ ప్రైమరీ జోనల్ ఇన్ ఛార్జ్ "కవిత" మేడమ్ లు పాల్గొన్నారు. మరియు ఆటలు పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు సర్టిఫికెట్లు, మెడల్స్ ఇచ్చి అభినందించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ "కిషోర్" మాట్లాడుతూ ప్రతీ విద్యార్థి తమ ప్రతిభను విద్యారంగంలో మాత్రమే కాకుండా క్రీడారంగంలో కూడాచాటి చూపించాలంటూ విద్యార్థులకు అభినందనలు తెలిపారు.మరియు ఏ.జి.యం "పార్థసారథి" ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

### ప్రకృతి అందాలకు నిలయమైన గుడిసె పర్యాటక కేంద్రంపై

# కొన్ని ఆంక్షలు విధింపు


**గుడిసె పర్యాటకం ప్రైవేటు వాహనాలకు నిషేధం**

**కొండపైకి వెళ్లడానికి ద్విచక్ర వాహనాలకి అనుమతి లేదు**

**రంపచోడవరం సబ్ డిఎఫ్ఓ అనూష**

**రంపచోడవరం/మారేడుమిల్లి ఫిబ్రవరి 24 సూర్య న్యూస్:** గుడిసె పర్యాటక కేంద్రంపై కొన్ని ఆంక్షలు విధించారు. ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో ప్రైవేటు వాహనాలకు అనుమతి







ఇవ్వడం లేదు.పర్యాటకుల రక్షణ కోసం కొన్ని నిబంధనలు విధించారు. గుడిసె పర్యాటక ప్రాంతానికి సంబంధించి ముఖ్య విషయాలను రంపచోడవరం సబ్ డిఎఫ్ఓ అనూష తెలిపారు. మారేడుమిల్లి మండలంలో అత్యంత ప్రఖ్యాత గాంచిన గుడిసె పర్యాటక ప్రాంతానికి సంబంధించి ప్రైవేటు వాహనాలకు అనుమతి ఇవ్వడం లేదని అటవీ శాఖ అధికారులు తెలిపారు. కొండపైకి వెళ్లే ఘాట్ రోడ్డు ప్రమాద భరితంగా ఉన్న నేపథ్యంలో ఇతర ప్రాంతాల నుంచి వచ్చే వాహనాలకు అనుమతి ఇవ్వడం లేదని చెప్పారు. ఇటీవల బయటి ప్రాంతాన్నించి వచ్చిన రెండు ద్విచక్ర వాహనాలు కొండ దిగుతున్న సమయంలో ప్రమాదవశాత్తు బోల్తా పడిన సంఘటనలు జరిగాయని చెప్పారు. పర్యాటకులు స్వల్ప గాయాలతో బయటపడ్డారని చెప్పారు. ఇటువంటి సంఘటన దృష్టిలో పెట్టుకుని బయట వాహనాలకు కొండపైకి వెళ్లడానికి అనుమతి ఇవ్వడం లేదని తెలిపారు. అక్కడ గిరిజనులు ఏర్పాటు చేసుకున్న వాహనాలలో కొండపైకి పర్యాటకులు వెళ్లవచ్చని, క్షేమంగా కిందకు చేరుకోవచ్చని తెలిపారు. అంతేకాకుండా రాత్రి సమయాల్లో కొండపై భాగంలో ఉండడానికి పర్యాటకులకు అనుమతి లేదని తెలిపారు. ఇక్కడ మంటలు వేయడం వల్ల గుడిసె కొండపై భాగంలో ఉన్న గ్రాస్ పూర్తిగా దెబ్బతినే అవకాశం ఉందని, ఇటువంటి సుందరమైన ప్రదేశాన్ని ప్రతి ఒక్కరూ రక్షించుకోవాలని, ఆ కారణంగా రాత్రి సమయంలో ఎవరికి అనుమతి ఇవ్వడం లేదని చెప్పారు. పర్యాటకులు ఉదయం నాలుగు గంటలకు వెళ్లి సాయంత్రం 6 గంటల లోపు తిరిగి వచ్చేయాలని చెప్పారు. ఈ విషయంలో పర్యాటకులు అందరూ సహకరించాలని అటవీశాఖ అధికారులు కోరారు.

# జిల్లా న్యాయ సేవాధికార సంస్థ,న్యాయవాదులతో స్థానిక

**డి ఎల్ ఎస్ ఏ కార్యాలయంలో సమావేశం**

**మార్చ్ 8వ తేదీన జాతీయ లోక్ అదాలత్**

**రాజమహేంద్రవరం (సిటీ) ఫిబ్రవరి 24 సూర్య న్యూస్:** గౌరవ జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఛైర్మన్ గంధం సునీత మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎన్.శ్రీ లక్ష్మి వివిధ చిట్ ఫండ్ సంస్థల ప్రతినిధులు, ఏ.పి.ఈ.డి.సి.ఎల్ సంస్థ ప్రతినిధులు, వివిధ బ్యాంకింగ్ సంస్థల ప్రతినిధులు మరియు ఆ సంస్థల న్యాయవాదులతో సోమవారం స్థానిక డి ఎల్ ఎస్ ఏ కార్యాలయంలో సమావేశ



మయ్యారు. మార్చ్ 8వ తేదీన జరగనున్న జాతీయ లోక్ అదాలత్ నందు అధిక మొత్తంలో, బాధితులకు తగు పరిహారం అందించేందుకు తీసుకోవాల్సిన చర్యల గురించి చర్చించారు. ఈ మేరకు పెండింగ్ లో ఉన్న ఆయా సంస్థల సివిల్ మరియు కాంపౌండబుల్ క్రిమినల్ కేసులను గుర్తించి ఆ జాబితాను జిల్లా న్యాయ సేవాధికార సంస్థకు అంద జేయాలన్నారు. రాజీ పడదగిన అన్ని ఇతర కేసులను గుర్తించి వాటిని పరిష్కరించే దిశగా చర్యల తీసుకోవాలని సూచించారు.

# ముమ్మరంగా సాగుతున్న సి సి రోడ్డు నిర్మాణ పనులు

**సి సి రోడ్డు నిర్మాణ పనులు పర్యవేక్షించిన బొమ్మసాని,రూరల్ ఏ ఈ నందమూరి**

**అస్త్ర అపార్ట్మెంట్,సాయి అమరావతి హైట్స్, విఘ్నేష్ హైట్స్ అపార్టుమెంట్లకు ఇక రాజమార్గమే**

**విజయవాడ ఫిబ్రవరి 24 సూర్య న్యూస్** మిల్క్ ఫ్యాక్టరీ సమీపంలో ఉన్న సి వి ఆర్ ప్లై ఓవర్ బ్రిడ్జి కి పడమరవైపు అపార్ట్మెంట్స్ వాసులకు ఇకనుండి రాజమార్గమే.. ఇటీవలే రూ 44 లక్షల 35 వేల వ్యయంతో పక్కా సి సి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన జరిగిన విషయం తెల్సిందే. ప్రస్తుతం డ్రైనేజీ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. మార్చి నెల కల్లా సి సి రోడ్డు పూర్తి స్థాయిలో రూపుదిద్దుకొంటోంది. ఈ క్రమంలో ఇక్కడ అభివృద్ధి పనులను భుజాన వేసుకున్న రాష్ట్ర తెదేపా కార్యనిర్వాహక కార్యదర్శి బొమ్మసాని సుబ్బారావు, విజయవాడ రూరల్ ఏ ఈ నందమూరి శివరామకృష్ణ శుక్రవారం ఉదయం అభివృద్ధి పనులు తీరును స్వయంగా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా బొమ్మసాని సుబ్బారావు స్థానిక విలేకరులు అడిగిన ఓ ప్రశ్నకు సమాధానం చెబుతూ.. అపార్ట్మెంట్ వసూలకు మరో శుభవార్త చెప్పారు.ఇప్పటి వరకు ప్రధాన మార్గంలో మాత్రమే సి సి రోడ్డు వేస్తున్నట్లు



చెప్పుకొంటూ వచ్చిన ఆయన అస్త్ర అపార్ట్మెంట్, విఘ్నేష్ హైట్స్ అపార్ట్మెంట్స్ కి తూర్పు ముఖంగా ఉన్న రోడ్డు కూడా పక్కా సి సి రోడ్డు నిర్మాణం చేపడుతున్నట్టు బొమ్మసాని సుబ్బారావు ప్రకటించారు. అంతే గాకుండా ఈ ప్రాంతంలో ఉన్న అన్ని అపార్ట్మెంట్ వాసులకు తాగునీటి సమస్య పరిష్కారంలో భాగంగా కృష్ణా నది నుండి తాగునీరు అందించే ప్రక్రియ త్వరలోనే మొదలౌతుందని సుబ్బారావు తెలిపారు. ఎన్డీయే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే తొలుత వీధి దీపాలు, తదుపరి సి సి రోడ్లు, ఇంకొన్నాళ్ల లో తాగునీటి సౌకర్యం కల్పించడం తమ అదృష్టమని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.